తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha


PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

7-12-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 307, పేజీలు : 10+4 వెల : 6.50


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



## వారసత్వ రాజకీయ చతురత అలవడని రాహుల్!

డైరీలో ప్రణబ్ ముఖర్జీ రాసిన విషయం తన పుస్తకంలో ప్రస్తావించిన కుమార్తె శర్మిష్ఠ

5లో

### ఇసుక, ఐఆర్ఆర్ కేసులు:

## చంద్రబాబు బెయిలుపై విచారణ 12కు వాయిదా

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక రవాణా వ్యవస్థలో అక్రమాలకు పాల్పడ్డారన్న అభియోగాలతో సిఐడి నమోదు చేసిన కేసులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది.చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో అమలు చేసిన ఇసుక విధానం నేపధ్యంలో అవినీతికి పాల్పడ్డారని సిఐడి ఆరోపిస్తుంది. ఆయనను ఈ కేసులో నిందితుడిని చేస్తూ కేసు నమోదు చేసింది.దీనిపై ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో గత నెలల్లో హైకోర్టు విచారణ నిర్వహించింది. చంద్రబాబును ఉద్దేశపూర్వకంగానే సిఐడి ఈ కేసులో ఇరికించిందని చంద్రబాబు తరపు న్యాయ వాదులు హైకోర్టులో వాదించారు.ఈ క్రమంలో చంద్రబాబుపై ఎటువంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు సిఐడీని ఆదేశించింది.ఆ సందర్భంలోనే సిఐడి తరపున వాదనలు విన్పిం చేందుకు కొంత సమయం కావాలని అడ్వోకేట్ జనరల్(ఏజీ) శ్రీరామ్ కోరారు.దాంతో హై కోర్టు విచారణను నేటికివాయిదా వేసింది. ≫2



కృష్ణా జిల్లాలో నీటమునిగిన వరిపంట



శ్రీకాకుళం జిల్లాలో పంట నష్టాన్ని చూపుతున్న రైతు

# చేతికొచ్చిన పంట నీటిపాలు

- మిచౌంగ్ తుపానుతో రైతులకు భారీ నష్టం
- వాయుగుండంగా బలహీనపడినా తప్పని వర్షాలు
- వేల ఎకరాల్లో మునిగిన పంటచేలు
- చురుకుగా సాగుతున్న సహాయ కార్యక్రమాలు

**విజయవాడ,డిసెంబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** రైతాంగం పాలిటి శాపంగా మిచౌంగ్ తుఫాను విలయతాండవం చేసింది. వరి, పత్తి, పొగాకు, శనగ, మిర్చి, పసుపు, మొక్క జొన్న,అరటి తదితర పంటలకు తీరని నష్టం వాటిల్లింది. పంట నష్టం భారీగా ఉంది.ప్రాథమిక అంచనాలను అనుసరించి దాదాపు రూ.రెండువేల కోట్లకుపైగా పంటనష్టం జరిగి ఉంటుందని అధికారులు,రైతులు అంచనా వేస్తున్నారు. రోడ్లు,విద్యుత్తు స్తంభాలు ఒరగడంతో రవాణా వ్యవస్థకు తీవ్ర ఇబ్బందులతో పాటు,కరెంటు కోత పరిస్థితులు ఏర్పడ్డాయి. పలు గ్రామాల్లో గాఢ అంధకార పరిస్థితులు ఏర్పడాయి.తుఫాను నిన్న బాపట్ల- ఒంగోలుకు సమీపంలో తీరందాటి వాయుగుండంగా బలహీనపడింది. తుఫాను బుధవారం మధ్యాహ్నానికి అల్పపీడనంగా మారి అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది.ఈ ప్రభావంతో మరో 24 గంటల పాటు కోస్తాంధ్ర, రాయలసీమతో పాటు మన పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడులో పలు ప్రాంతాల్లో ≫2

## గిట్టుబాటు ధరకు ధాన్యం కొంటాం

### - మంత్రి కారుమూరు

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** తుపాను కారణంగా కురిసన వర్షాలకు దెబ్బతిన్న ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు స్పష్టం చేసారు. ప్రభుత్వం ప్రకటిం చిన గిట్టుబాటు ధరకు తేమతో సంబంధం లేకుండా ధాన్య కొనుగోలు చేస్తామన్నారు.ఈ విషయంలో సిఎం జగన్ కచ్చితమైన స్పష్టత నిచ్చారన్నారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు బుధవారం రాత్రి పెడన, పామర్రు. గూడూరు, మచిలీపట్టణం, బంటుమిల్లి గ్రామాల్లో మిచౌంగ్ తుఫానుతో దెబ్బతిన్న ప్రాంతాల్లో పర్యటించారు. ఎవ్వరు జరిగిన నష్టం చూసి కంగారు పడవద్దు ధాన్యం ఏ స్థితిలో ఉన్నా కొనుగోలు చేస్తామని స్పష్టం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించా మన్నారు.

అన్‌లైన్ ద్వారా 1,37లక్షల మెట్రిక్ టన్నులు ఆఫ్ లైన్‌లో 1.10లక్షల మెట్రిక్ టన్నులుధాన్యం కొను గోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ.1070 కోట్లు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. రైతులకు కొనుగోలు చేసిన రెండు మూడు రోజుల్లో చెల్లింపులు చేసామన్నారు. ≫2

# పంట నష్టానికి తగిన పరిహారం

### తుఫాన్‌తాకిడికి దెబ్బతిన్న రైతులకు సిఎం జగన్ హామీ

### పరిస్థితిని సమీక్షించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** తుపాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు ధైర్యంగా ఉండాలి.ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని సిఎం జగన్ పునరుద్ఘాటించారు.జరిగిన నష్టం తలుచుకుంటేనే ఆవేదన కలిగిస్తుందన్నారు.అయితే నష్టం వచ్చిందని ఎవ్వరు కంగారు పడవద్దు,మీకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.ఈ విషయంలో క్షేత్రస్థాయి నుంచి ఉన్నత అధికారుల వరకు బాధితులకు భరోసా ఇవ్వాలన్నారు.వారికి పూర్తి సహాయాన్ని అందించాలన్నారు.విద్యుత్తును పునరుద్దరించాలన్నారు. తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లుతో సిఎం జగన్ బుధవారం తన మజిలీ కార్యాలయం నుంచి వర్చువల్ మాట్లాడారు.ఈ సందర్భంగా తుఫాను ప్రభావిత ప్రాంతాలు,పునరావాస చర్యలు, నష్టం అంచనాలు తదితరంశాలపై అధికారులతో సిఎం జగన్ సమీక్షను నిర్వహించారు.
పంట నష్టపోయిన ప్రతిరైతుకు పరిహారం అందాలన్నారు. నిర్వాశితులకు, ఆస్తినష్ట ≫2



## నేడే రేవంత్ ప్రమాణం



**హైదరాబాద్, డిసెంబర్ 6,ప్రభాతవార్త :** తెలంగాణలో గురువారం కొత్తసర్కార్ కొలువుదీరనున్నది. మధ్యాహ్నం ఒంటి గంట నాలుగు నిమిషాలకు మూడవ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు. గురువారం ఉదయం 10:28కి ప్రమాణస్వీకారం చేయాల్సివుండగా అది మధ్యాహ్నం 1:04కు వాయిదా పడింది. ఎల్‌బి స్టేడియంలో ఆయన ప్రమాణస్వీకార కార్యక్రమం జరుగబోతున్నది. రేవంత్‌తో పాటు పదకొండు మంది మంత్రులు ప్రమాణస్వీకారం చేయబోతున్నారు. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని తెలపడానికి తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం గవర్నరర్ తమిళసైని బుధవారం మధ్యాహ్నం కలిసింది. సిఎల్‌పి నేతగా రేవంత్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు ఉన్న లేఖను అందజేశారు. నూతన ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్‌ను కాంగ్రెస్ నేతలు కోరారు. తెలంగాణ నూతన సిఎం ప్రమాణస్వీకారానికి ఏర్పాట్లు చకచక కొనసాగుతున్నాయి. తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, డిజిపి రవిగుప్తా ఇతర శాఖల ఉన్నతాధికారులు స్టేడియంకు చేరుకొని ఏర్పాటు పరిశీలించారు.






అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు

**విజయవాడ, డిసెంబరు6, ప్రభాతవార్త ప్రతినిధి:** సర్వజనహితమైన రాజ్యాంగరచన ద్వారా భారత ప్రజాస్వామిక వ్యవస్థకు గుర్తింపు తెచ్చిన అంబేద్కర్ చిరస్మరణీయులని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి శ్లాఘించంచారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో అన్ని వర్గాలు శోభిల్లాలనే లక్ష్యం ఆయనదన్నారు. రాజ్యాంగం ద్వారా భారత దేశాన్ని విశ్వవ్యాప్తంగా అత్యంత శక్తివంతంగా ఎదిగేందుకు భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చర్యలు తీసుకున్నారని అన్నారు.చదువు ప్రయోజనాన్ని తన స్వయం వ్యక్తిత్వ నిర్మాణం, ఎదుగుదల ద్వారా నిరూపించారన్నారు.రాజ్యాంగ రచనల్లో ఆయన ఆయా ప్రాధాన్యతారంగాల అభివృద్ధికి సూచించిన మార్గదర్శకాలు దేశం అభివృద్ధి చెందటానికి దోహదం చేసాయన్నారు.కులరహిత సమాజాన్ని తన రాజ్యాంగరచన ద్వారా దేశంలో నెలకోల్పేందుకు బాబా సాహెబ్ స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదరికం అంతిమ లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారతరత్న బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బుధవారం తన కార్యాలయంలోని బాబా సాహేబ్ అంబేద్కర్ చిత్రపటానికి సీఎం జగన్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మంత్రులు తానేటి వనిత, మెరుగ నాగార్జున. ఎంపీ నందిగం సురేష్,ప్రభుత్వ సలహాదారుడు జూపూడి ప్రభాకర్ పాల్గొన్నారు.ఇక అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా "వై"(ట్వీటరు) సామాజిక మాధ్యమంలో ఆయన ట్వీట్ చేస్తూ అంబేద్కర్ మహోన్నత వ్యక్తిత్వం అందరికి ఆదర్శమన్నారు.భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలన్ని ఆదర్శనీయంగా తీసుకున్నాయన్నారు.

రాష్ట్రం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. విద్యావ్యవస్థను పేదలకు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని,స్మృతి వనాన్ని, అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. జనవరి 26 నాటికి ఇవి జాతికి అంకితమిస్తామన్నారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయంగా ఈ విగ్రహం రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు. అంబేద్కర్ ఆశించినట్లుగానే మహిళాభ్యున్నతికి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.పేద విద్యార్థులకు అక్షర సాయుధంగా ఉండే విధంగా విద్యను అందిస్తున్నామన్నారు.

పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఉన్నత విద్యవరకు అత్యున్నత విద్యను పేదలకు అందుబాటులోకి తెచ్చారు.అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాముసాయిదాను తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఆరు కేటగిరిలుగా అమలు చేస్తున్న నూతన విద్యావిధానంలో పూర్వ ప్రాథమిక విద్యా స్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకుని వచ్చామన్నారు.ఎస్సీ,ఎస్సీ,బీసీ,మైనార్టీలకు,మహిళలకు ప్రభుత్వంలోను, స్థానిక సంస్థల్లోను అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు.

# పంట నష్టానికి తగిన పరిహారం

≫ పోయిన వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. ప్రతి కుటుంబానికి నిర్దేశిత రేషన్‌ను తప్పని సరిగా అందించాలన్నారు. రేషన్ నాణ్యంగా ఉండాలి, మళ్లీ పంటసాగుకు రాయితీపై విత్తనాలు అందించాలన్నారు.పంట నష్టంపై పరిహారం చెల్లింపుకు వెంటనే ఎన్యూమరేట్ చేయాలన్నారు,బాధితుల పట్ల మానవత్వంతో సానుభూతితో వ్యవహరించాలన్నారు. కోసిన ధాన్యాన్ని వెంటనే సేకరించడంపై అధికారులు దృష్టిపెట్టాలి. యుద్ధప్రాతిపదికన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయడంపై అధికారులు శ్రద్దపెట్టాలన్నారు. తేమ, రంగులాంటి అంశాలను పట్టించుకోకుండా రైతులకు అండగా నిలవాలన్నారు. తుఫాను దృష్ట్యా రైతులకు తోడుగా నిలవాల్సి ఉందన్నారు.అన్ని రకాలుగా రైతులకు తోడుగా నిలవడం అన్నది అత్యంత ప్రాధాన్యతతో కూడిన అంశంగా భావించాలన్నారు.అవసరమైన ప్రతి చోట పునారావాస శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే 5 ఎన్డీ ఆర్ఎఫ్ టీమ్స్,5ఎస్టీఆర్ఎఫ్‌టీమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ఇతర రాష్ట్రాలకు లేని,మనకు మాత్రమేఉన్న మరో బలం ఏంటంటే గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ అన్నారు. విలేజీ క్లినిక్స్ అర్బీకేలు కూడా మనకు ఉన్నాయన్నారు.ఇది మనకు ఉన్న పటిష్టమైన బలమన్నారు.ఇతర రాష్ట్రాలకు ఇటువంటి వ్యవస్థలేదన్నారు. అందువలన ఈ యంత్రాంగాన్ని బాగా వినియోగించుకోవాలన్నారు. ప్రజల ప్రాణాలను రక్షించడంలో,తుఫాను వల్ల భారీ వర్షాల వల్ల దెబ్బతినే అవకాశాలున్న ప్రాంతాల్లో వీరి సేవలను వినియోగించుకోవాలన్నారు.సహాయక శిబిరాల్లో వచ్చే ప్రజలకు మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. మనం ఉంటే ఎలాంటి సదుపాయాలు కోరుకుంటామో, అలాంటి సదుపాయాలుఉండాలన్నారు. మందులు, మంచినీరు, మంచి ఆహారం అందించాల న్నారు. కాస్త డబ్బు ఖర్చైనా పర్వాలేదు,సదుపాయాల విషయంలో ఎలాంటి లోటూ రాకూడదన్నారు. క్యాంపు నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు చిరునవ్వుతో వారు ఇంటికి వెళ్లాలన్నారు. ప్రతి కుటుంబానికి గతంలో మాదిరిగా కాకుండా రూ.2500లు ఇవ్వాలన్నారు. క్యాంపులకు రాకుండా ఇళ్లలోకి నీళ్లు చేరిన కుటుంబాల వారి 25 కేజీల బియ్యం,కిలో కందిపప్పు, లీటరు నూనె,కిలో ఉల్లిపాయలు,కిలో బంగాళాదుంపలు ఇవ్వాలన్నారు.ఈ రేషన్ వారికి సక్రమంగా అందించాలన్నారు.గాలులు,వర్షాలు వల్ల గుడిసెలు వంటివి దెబ్బతింటే తక్షణం రూ.10వేలు ఇవ్వాలన్నారు. తుఫాను తగ్గుముఖం పట్టిన 24 గంటల్లో వీటిని అందించాలన్నారు. గ్రామ సచివాలయాలు,వాలంటీర్ల వ్యవస్థను వినియోగించుకుని బాధితులను గుర్తించి వెంటనే వారికి ఇవ్వాలన్నారు.ఎమర్జెన్సీ సర్వీసులు నిర్వహణపై దృష్టి పెట్టాలన్నారు.జనరేటర్లును అందుబాటులో ఉంచుకోవాలన్నారు. గర్భిణీలను ఆస్పత్రులకు తరలించాలన్నారు.తుఫాను వల్ల వచ్చే వర్షాలు తగ్గుముఖం పట్టిన తరువాత వ్యాధులు ప్రబల కుండా ఆరోగ్యశిబిరాలు నిర్వహించాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాలు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలన్నారు.తుఫాను,వర్షాలు తగ్గాక పంటలకు జరిగిన నష్టంపై వెంటనే ఎన్యుమరేషన్ పూర్తి చేయాలన్నారు. విద్యుత్తు రవాణాసౌకర్యాలకు అంతరాయం ఏర్పడితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన వాటిని సరిచేయాలన్నారు,సాధారణపరిస్థితులను తీసుకురావడంపై ప్రత్యేకాధికారులు దృష్టి పెట్టాలన్నారు. తాను కుడా ప్రజల దగ్గరకు వెళ్లి, కలెక్టర్లు బాగా చేసారా? లేదా; అని అడుగుతానన్నారు. బాగానే చేసారని ప్రజలు సంతోషంగా తనకు చెప్పాలన్నారు. తుఫాను బాధిత ప్రాంతాలో తిరుగుతాను, ప్రభుత్వ యంత్రాంగం పనితీరు అడిగి తెలుసుకుంటాను, సహాయం అందలేదు,బాగా చూసుకోలేదన్నా మాట బాధితుల నుంచి వినిపించకూడదన్నారు. సంతృప్తకరస్థాయిలో తుఫాను బాధితులందరికి సహాయం అందాలన్నారు.హోంమంత్రి తానేటి వనిత,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి కెవి రాజేంద్రనాద్‌రెడ్డి, పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి,విపత్తుల నిర్వాహణ సంస్థ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి,సాయిప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, ఎస్ఎస్ రావత్, బి.రాజశేఖర్, వి.విజయానంద్, ముద్దా తిరుమల కృష్ణబాబు, గోపాలకృష్ణ ద్వివేది,ప్రదుమ్న, అరుణ్ కుమార్, జి,వీరపాండియన్, ఎస్.సురేష్‌కుమార్, ఎండీ బీఎండీ.దివాన్.సూర్యకుమారి, పూనం మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# విచారణ 12కు వాయిదా

≫ నేడు మరల ఈ కేసు విచారణను 12వ తేదికి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు వాయిదా వేసారు.ఇక ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో నేడు విచారణ జకిగింది.తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 12కు వాయిదా వేసింది.

**అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయంటూ దాఖలైన పిటిషన్‌ను డిస్పోజ్ చేసిన హైకోర్టు**

ఎపిలో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయంటూ దాఖలైన పిటిషన్ హైకోర్టు డిస్పోజ్ చేసింది. దండ నాగేంద్ర అనేవ్యక్తి ఈ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు.న్యాయవాది లక్ష్మీనారాయణ హైకోర్టులో వాదనలను విన్పించారు. నాగేంద్ర పిటిషన్‌ను అనుమతించాలని కోరారు. ఈ కేసులో ప్రభుత్వం తరపున కోర్టుకు హాజరైన అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ అక్రమ తవ్వకాలకు అనుమతి ఇవ్వబోమని స్పష్టం చేసారు. పిటిషన్ అనుమతించవద్దని హైకోర్టును కోరారు. అనుమతుల ఉల్లంఘనపై ఇప్పటికే ఎన్జీటీలో విచారణ జరుగుతోందని హైకోర్టుకు తెలిపారు. దీంతో నాగేంద్ర పిటిషన్‌ను హైకోర్టు డిస్పోజ్ చేసింది

**విశాఖకు ప్రభుత్వ కార్యాలయాల తరలింపు అంశంపై హైకోర్టులో విచారణ**

విశాఖపట్టణానికి ప్రత్యేక జీవో ద్వారా ప్రభుత్వ కార్యాలయాలను తరలించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందంటూ దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది.విశాఖలో ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందంటూ అమరావతి రైతులు ఏపీ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలుచేసారు.పిటిషన్‌పై బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ప్రభుత్వం క్యాంపు కార్యాలయాల ముసుగులో వాటిని పూర్తిగా విశాఖకు తరలించేందుకు ప్రయత్నిస్తోందని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. సంబందిత ఉత్తర్వులు కొట్టివేయాలని కోరారు. ప్రజా ప్రయోజన వ్యాజ్యం కింద వేయాల్సిన పిటిషన్‌ను రిట్ పిటిషన్‌గా ఏ విధంగా వేస్తారని విచారణ సందర్భంలో అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ తన వాదనలో ప్రశ్నించారు. ఫోరమ్ షాపింగ్ కిందకు ఇది వస్తుందన్నారు.వాద.ప్రతివాదనలు విన్న తరువాత హైకోర్టు తదుపరి విచారణను ఈ నెల 8వ తేదికి వాయిదా వేసింది.



వర్షాలకు దెబ్బతిన్న ధాన్యం పరిశీలిస్తున్న మంత్రి కారుమూరు నాగేశ్వరరావు

# గిట్టుబాటు ధరకు ధాన్యం కొంటాం

≫ రవాణా, హమాలీ చార్జీలు మాత్రం సత్వరమే చెల్లిసామన్నారు. కౌలుదారి రైతులు సోసైటీల ద్వారా ధాన్యం విక్రయించాలని మంత్రి సూచించారు. అట్టివారి సోసైటీద్వారా చెల్లింపులు చేయడం జరుగుతుందన్నారు.ఎవ్వరు ఈ విషయంలో భయపడవద్దు,రైతుకు సబ్సీడీపై విత్తనాలు,ఇతర సహాయక చర్యలు అందిస్తామన్నారు.గూడురు ఎంపిపి సంఘం మధుసూదన్‌రావు,జెడ్పీటీసీ వేముల సురేష్,రంగబాబులు మంత్రికి రైతుల సమస్యలను వివరించారు.

ఉయ్యూరి ఆర్టీఓ, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఇంచార్జ్‌రాజు, డిఎస్ఓ పార్వతి ఆయా మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది మంత్రిని అనుసరించి ఉన్నారు.

# చేతికొచ్చిన పంట నీటిపాలు

≫ మోస్తరు వర్షాలు కురుస్తాయని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఇంకా తుఫాను ప్రభావిత జిల్లాలు అయిదింటిలో ఆరెంజ్ అలెర్ట్ ఉందన్నారు. తుఫాను కారణంగా కురిసిన వర్షాలు, ఈదురు గాలులతో పలు జిల్లాలో పంట పొలాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.తుఫాను కారణంగా రైతుకు కొలుకోలేని దెబ్బ తగిలించింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో మాగాణికి భారీనష్టం జరిగింది.రైతుల అంచనాలను అనుసరించి 55వేల టన్నుల ధాన్యం తడిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో మొలకలు వస్తున్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న లక్షన్నర ఎకరాల వరి చేలు నీట మునిగాయి. 20వేలకుపైగా పత్తిపంట వాన నీటికి తడిసి, నల్లబడింది.పత్తి దిగుబడిపై తుఫాను తీవ్ర ప్రభావం చూపించింది.ప్రకాశం జిల్లాలో పొగాకు, మిర్చి, వరి, శనగపంటలు నీట మునిగాయి. అన్ని పంటలను పరిగణనలోకి తీసుకుంటే ఈ జిల్లా రూ.100కోట్లు వరకు జరిగిందంటున్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ.కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల్లో ప్రాథమిక అంచనాలను అనుసరించి సుమారు 27వేల ఎకరాల్లో పంటకు నష్టం జరిగింది. అనకాపల్లి జిల్లాలో ఎస్.రాయవరం, కోటవరపు మండలాల్లో భారీ వర్షం కురిసింది. వాగులు,గెడ్డలు,వంకలు పొంగిపొర్లాయి. మాగాణి చేలలో మొక్కలు వాన నీట మునిగాయి.కోసిన పనలు నీటిలో కొట్టుకుని పోయాయి. అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి 4వేల ఎకరాల్లో వరిపైరు దెబ్బతింది. అన్నమయ్య జిల్లా రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో అరటి బొప్పాయి తోటలన్ని నేలవాలాయి. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు, కమలాపురం మండలాల్లో వరిపంట నేలవాలడంతో గింజలు మొలకెత్తాయి. అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాలో వరి 30వేల ఎకరాలు, అరటి 12వేల ఎకరాల్లో నష్టం జరిగింది. కృష్ణా. పశ్చిమ డెల్టాలో గుంటూరు.బాపట్ల జిల్లాల పరిధిలో సుమారు 3లక్షల ఎకరాల్లో వరి పంట వర్షానికి బాగా నష్టపోయింది.ఈ రెండు జిల్లాల్లోనే ఒక్క వరి పంటకు ధాన్యానికి ప్రస్తుతం ఉన్న మార్కెట్ ధరను అనుసరించి,రూ.1732కోట్ల మేర నష్టం వాటిల్లింది. గుంటూరు జిల్లా మూడు వేల ఎకరాల్లో మినుము, 10వేల ఎకరాల్లో శనగపంట, 30,295 ఎకరాల్లో మిర్చి, బాపట్ల జిల్లాలో 8820 ఎకరాల్లో మిర్చి,8000 ఎకరాల్లో శనగ,5000 ఎకరాల్లో పొగాకు,2000 ఎకరాల్లో అపరాలు, 1515 ఎకరాల్లో అరటి తోటలు,3000 ఎకరాల్లో వేరుశనగా దెబ్బతిన్నాయి.అన్నమయ్య జిల్లా రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో అరటి,బొప్పాయి తోటలన్ని నేలవాలాయి. కడప, ప్రొద్దుటూరు, పులివెందుల, బద్వేలు,కమలాపురం మండలాల్లో వరపంట నేల వాలడంతో గింజలు మొలకెత్తాయి.తుఫాను ప్రభావం సామాన్య జీవనం మీద,రవాణా వ్యవస్థ పైన తీవ్రంగా ఉంది. ఆస్తినష్టం తీవ్ర స్థాయిలో జరిగింది. వాగులు, వంకలు,కాల్వలు పొంగి పొర్లుతున్నాయి.పలు ప్రాంతాల్లో రవాణా వ్యవస్థ దెబ్బతింది.వానలు కారణంగా రోజువారి వేతన జీవుల పరిస్థితి క్లిష్టంగా మారింది. విజయవాడ, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు.మచిలీపట్టణం, గుంటూరు తదితర నగరాల్లో వాన ప్రభావం తీవ్రంగానే ఉంది. లోతట్టు ప్రాంతాలన్ని పొంగి ప్రవహిస్తున్నాయి.విజయవాడ నగరంలో కుంభవృష్టి కురవడంతో జనం ఇబ్బందులు పడ్డారు.లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి.ప్రధాన రహదారులు సైతం కాల్వలు మాదిరిగా మారి,ఇటు వాహన చోదకులకు,అటు బాటసారులకు ఇబ్బంది కలిగించాయి.కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తున్నాయి. జాతీయ రహదారులపైన వాన నీరు చేరాయి, వాహనాలు రెండున్నర,మూడు అడుగుల లోతుకు చేరాయి.

రాష్ట్ర మంతటా తుఫాను ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో వరద సహాయక శిబిరా లను ఏర్పాటు చేసారు.దగ్గర,దగ్గర 240వరకు సహాయక శిబిరాల్లో రమారమీ 20వేల మందికి పైగా బాధితులకు ఆశ్రయం కల్పించి, ఆహారం, పాలు, పండ్లు ఇతరసదుపాయాలు ఏర్పాటు చేసారు. ఇంతటి తుఫానులో వర్షం తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు బాధితులకు సహాయక చర్యలు అందించారు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు,వైద్యులు సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.వరద సహాయక చర్యలను క్షేత్రస్థాయినుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారు.

## వారం - వర్జ్యం

తేది : 07-12-2023, గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
దశమి తె.5.08, హస్త పూర్తి,
వ.మ.3.43-5.29, దు.ఉ.10.07-10.51,
2) మ.2.34-3.19
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** ఋణాలకు సంబంధించిన విషయాలు పరిష్కార దశకు చేరుకుంటాయి.

**వృషభం :** మనసుకు తోచిందే చేయడం తప్ప ఇతరుల మాటను లెక్క పెట్టరు. దైవ సందర్శనం.

**మిథునం :** చిన్నచిన్న అవసరాలకు గాను అధికంగా శ్రమించవలసి రావడం వలన వత్తిడి అధికంగా ఉంటుంది.

**కర్కాటకం :** మీ పరపతిని ఉపయోగించి అతిముఖ్యమైన వ్యవహారాలను సానుకూల పరచుకోగలుగుతారు.

**సింహం :** రచనా వ్యాసంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు. అదృష్టానికి దగ్గరగా రోజులు నడుస్తున్నట్లు భావిస్తారు.

**కన్య :** హోదాలను పెంచే ఒకానొక సంస్థలో సభ్యత్వాన్ని తీసుకుంటారు. ఉమ్మడి కొనుగోళ్ళను సాగిస్తారు.

**తుల :** ట్రాఫిక్ రూల్స్ పాటించడంలో మెలకువలు పాటించండి. లిఖిత పూర్వక వ్యవహారాలను సాగిస్తారు.

**వృశ్చికం :** మొహమాటాలకుపపోయి కొన్ని కార్యక్రమాలను నిర్వహించవలసి వస్తుంది.

**ధనుస్సు :** కుటుంబంలో ఇతరుల జోక్యం అప్రశాంత వాతావరణానికి కారణమవుతుంది. ధనలాభం.

**మకరం :** కాంట్రాక్టుదారులకు శ్రమ మీద ఫలితాలు సానుకూల పడతాయి. దైవదర్శనం చేసుకుంటారు.


**కుంభం :** ఉన్నత విద్యాభ్యాసానికి గాను బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి. ధన లాభం.

**మీనం :** రహస్యమైన ఆలోచనలు ప్రణాళికలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తిరుమలలో ముగ్గురు విద్యార్థులు అదృశ్యం

## పాఠశాల నుండి మధ్యాహ్నమే బయటకు



**తిరుమల, డిసెంబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు చెందిన స్థానిక ముగ్గురు విద్యార్థులు పాఠశాలకు వెళ్లి అదృశ్యమయ్యారు. పాఠశాల నుండి సాయంత్రం ఇంటికి చేరుకోకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనతో తిరుమల 2టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వెలుగుచూసింది. ముగ్గురు విద్యార్థులు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో పాఠశాల నుండి వెలుపలకు వచ్చి మధ్యాహ్నం 12.50-1.30గంటల ప్రాంతంలో తిరుమల బస్టాండ్‌లో తిరుగాడినట్లు సిసి కెమెరా పుటేజీల్లో నమోదైంది. విద్యార్థులు ముగ్గురూ కలసి పథకం ప్రకారం తిరుపతిలోగానీ, బయటిప్రాంతాలకు వెళ్లారనేది పోలీసులు అనుమానం. తిరుమలలో ఆర్‌బిసెంటర్‌లో నివాసముంటున్న ఎస్.కృష్ణ, ఎస్.లక్ష్మిల కుమారుడు ఎస్,చంద్రశేఖర్(13), పోలీసు విశ్రాంతి భవనం వెనుకవైపు ఉంటున్న యోగేశ్ కుమారుడు వైభవ్(13),శ్రీవర్ధన్(13)లు ముగ్గురూ బుధవారం ఉదయం ఇళ్లనుండి తిరుమలలోనేఉన్న ఎస్వీహైస్కూల్‌కు వెళ్లారు. ముగ్గురు విద్యార్థులు టిటిడి ఎస్వీ ఉన్నత పాఠశాలలో 7వతరగతి చదువుతున్నారు. చదువు ఇష్టంలేకపోవడంతో కొంత భయపడి ముగ్గురూ పథకం ప్రకారం మధ్యాహ్నం నుండి కనిపించ కుండా పోయారు. మధ్యాహ్నం 1.30గంటల ప్రాంతంలో తిరుమల రాంభగీచా అతిధిగృహాల బస్టాండు నుండి ఆర్టీసి బస్సులో తిరుపతికి దిగినట్లు సిసి కెమెరాల పుటేజీ కనుగొన్నారు. ముగ్గురు విద్యార్థులు అదృశ్యంతో తిరుమలలో ఒకింత సంచలనంగా మారింది.

బాధిత తల్లిదండ్రులు చిరు వ్యాపారాలు చేసుకుని జీవనం సాగించేవారు. పిల్లలు కనిపించకపోవడంతో కన్నీటిపర్యంత మవుతున్నారు. బాధితుల ఫిర్యాదుతో తిరుమల 2టౌన్ సిఐ కె.చంద్రశేఖర్, ఎస్ఐ సాయినాధచౌదరి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. విద్యార్థుల ఆచూకీకోసం ప్రత్యేక బృందాలు తిరుపతి, పరిసరాల్లో గాలింపు చేపడుతున్నారు. విద్యార్థుల ఆచూకీ తెలిసినవారు 9440796772, 9393530352, పోలీసు కంట్రోల్‌రూమ్ 100 నంబర్లకు సమాచారం అందించాలని సిఐ చంద్రశేఖర్ కోరారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 952838
2nd Prize Rs.7000/- 87726
3rd Prize Rs.3500/-
04191 48692 49180 51062 53183
56397 60838 71982 82160 91364
4th Prize Rs.200/-
1963 2746 3480 3490 4015 4207 4376
5815 6502 9955
5th Prize Rs.100/-
1396 1513 2692 5378 5885 7409 7793
7951 8679 9179
6th Prize Rs.50/-
0048 1664 2407 3533 4630 6279 9198
0079 1675 2410 3634 4943 6446 9209
0215 1686 2496 3638 5035 6487 9237
0287 1695 2501 3784 5064 6812 9355
0327 1726 2539 3949 5087 7064 9366
0556 1734 2574 4065 5238 7316 9503
0604 1738 2629 4081 5331 7452 9642
0751 1809 2750 4166 5468 7459 9669
0932 1818 3004 4197 5493 7498 9944
0936 1860 3178 4210 5527 7705 9962
0943 1867 3283 4284 5590 8102
0961 1875 3290 4414 5796 8261
0978 2165 3356 4435 5928 8443
1115 2298 3415 4465 6129 8752
1517 2375 3475 4545 6264 8789

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 221337
2nd Prize Rs.7000/- 30082
3rd Prize Rs.3500/-
07036 15622 17528 21257 30197
38379 52197 57136 64313 81853
4th Prize Rs.200/-
1691 2111 2661 4129 4745 5291 6614
8419 8918 9664
5th Prize Rs.100/-
1055 1073 2676 4476 4592 7097 7983
8659 8921 9045
6th Prize Rs.50/-
0121 2167 3603 4833 6368 7751 9120
0253 2299 3650 4847 6463 7753 9121
0718 2379 3659 5050 6510 7905 9195
0763 2507 3726 5060 6514 7937 9383
0838 2512 3835 5119 6643 7967 9387
0936 2863 3865 5242 6657 8035 9456
1297 3197 3966 5329 6834 8096 9516
1449 3200 4106 5505 6916 8150 9569
1501 3201 4251 5730 6947 8523 9606
1723 3222 4334 5804 7288 8585 9815
1873 3281 4372 5829 7428 8602
1971 3367 4505 6144 7459 8757
1994 3533 4615 6146 7498 8882
2018 3557 4659 6342 7672 9001
2077 3565 4715 6345 7705 9095

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 675340
2nd Prize Rs.7000/- 02812
3rd Prize Rs.3500/-
12353 28971 39436 40547 48476
81849 87322 93312 96954 98134
4th Prize Rs.200/-
1968 2005 4180 4628 5453 5949 6945
8453 9247 9299
5th Prize Rs.100/-
1493 2152 3184 4692 4870 5869 6066
8061 8075 8808
6th Prize Rs.50/-
0008 2096 3456 5163 6411 8196 8856
0032 2228 3511 5337 6423 8201 8893
0242 2286 3780 5588 6442 8215 9022
0318 2478 3843 5682 6551 8217 9027
0388 2497 4063 5745 6669 8224 9133
0429 2666 4112 5891 6760 8250 9347
0494 2773 4113 5902 6832 8292 9500
0685 3044 4336 5908 7441 8428 9599
0759 3128 4400 5920 7483 8471 9711
0951 3135 4489 5968 7520 8552 9814
1171 3171 4514 6028 7640 8562
1176 3201 4709 6087 7833 8672
1512 3300 4753 6121 7989 8759
1519 3372 4959 6367 8006 8801
2093 3394 5055 6396 8164 8802

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 122877
2nd Prize Rs.7000/- 73413
3rd Prize Rs.3500/-
04406 06479 21221 24517 27321
44931 47513 51035 70829 97938
4th Prize Rs.200/-
1209 1670 2043 3001 3156 4580 5292
5981 8278 8355
5th Prize Rs.100/-
0299 1313 2759 3328 3479 3572 4391
5308 7192 7591
6th Prize Rs.50/-
0002 0844 2062 3857 5620 7800 8953
0030 0856 2197 3901 5714 7814 8981
0374 1038 2331 4036 5957 7820 9088
0422 1111 2468 4095 5958 7845 9314
0424 1276 2501 4157 5983 7870 9364
0478 1339 2826 4161 6020 7915 9440
0557 1375 2845 4564 6035 8081 9501
0656 1431 2998 4569 6312 8331 9650
0681 1640 3105 4582 6606 8344 9663
0697 1673 3230 4627 6629 8425 9827
0702 1728 3262 4702 7057 8430
0745 1756 3320 4876 7401 8443
0765 1815 3437 5007 7583 8499
0802 1840 3444 5060 7592 8725
0824 1897 3523 5242 7649 8764

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 318144
2nd Prize Rs.7000/- 06507
3rd Prize Rs.3500/-
11589 17323 22547 24088 36039
37208 73064 75424 89855 96476
4th Prize Rs.200/-
0232 0983 1317 3362 4107 4396 5041
5652 6047 8058
5th Prize Rs.100/-
1007 1600 3067 3436 4807 6983 7270
8826 8955 9665
6th Prize Rs.50/-
0025 0855 2418 3824 5287 6622 9033
0051 0889 2639 3868 5355 6674 9063
0054 0909 2737 3971 5531 6860 9154
0122 1057 2818 4037 5666 6906 9329
0173 1058 2975 4122 5799 7203 9384
0212 1379 3062 4318 5843 7343 9620
0244 1469 3214 4381 5951 7730 9810
0316 1472 3227 4485 6005 7737 9816
0559 1493 3251 4704 6036 8024 9955
0570 1729 3415 4922 6071 8397 9993
0605 1861 3486 4982 6150 8654
0624 1968 3603 4996 6172 8800
0643 2059 3709 5029 6361 8848
0720 2106 3719 5035 6385 8951
0723 2177 3793 5057 6394 8986

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 824967
2nd Prize Rs.7000/- 28547
3rd Prize Rs.3500/-
04721 22737 27205 29109 34449
38598 40171 51733 52078 95098
4th Prize Rs.200/-
2459 3201 3431 5124 6398 7073 7644
7840 8069 8495
5th Prize Rs.100/-
1011 1373 1847 4528 7191 7793 7809
7909 8585 9231
6th Prize Rs.50/-
0050 2055 3777 5336 6636 8123 9639
0373 2072 3795 5342 6652 8205 9674
0462 2123 3902 5345 6882 8208 9782
0490 2470 3948 5361 6987 8227 9805
0698 2538 3967 5423 7160 8358 9862
0743 2660 4143 5426 7314 8365 9868
0759 2690 4155 5552 7403 8614 9871
0785 2994 4384 5577 7441 8778 9873
0796 3011 4787 5613 7554 9178 9917
0916 3051 4865 5649 7583 9266 9950
0991 3081 4986 5841 7669 9319
1085 3236 5021 5865 7745 9343
1413 3310 5186 6024 7817 9357
1530 3541 5226 6405 7869 9477
1957 3767 5257 6597 8092 9604

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 435196
2nd Prize Rs.7000/- 20106
3rd Prize Rs.3500/-
26104 37656 38392 42481 60653
71255 72672 78881 79157 98318
4th Prize Rs.200/-
1722 2368 3682 4818 4935 5214 5968
6968 7616 8588
5th Prize Rs.100/-
0148 2561 2859 3099 4357 5005 5143
5585 6548 7128
6th Prize Rs.50/-
0028 1466 2655 4664 6291 7523 9080
0049 1481 2759 4770 6356 7554 9205
0155 1659 2866 4822 6447 7919 9347
0157 1834 3151 4986 6486 7957 9521
0269 1943 3230 5092 6606 7997 9581
0311 1960 3245 5306 6696 8088 9595
0420 2015 3472 5314 6762 8114 9790
0518 2218 3721 5487 6898 8305 9825
0616 2229 3751 5651 7184 8315 9858
0751 2251 3988 5775 7257 8494 9916
0954 2386 4018 5885 7262 8579
1090 2427 4040 5890 7298 8629
1117 2435 4175 6137 7322 8644
1228 2579 4188 6145 7389 8667
1231 2581 4632 6210 7482 8873

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 532894
2nd Prize Rs.7000/- 14055
3rd Prize Rs.3500/-
02141 03608 11183 11917 13103
23153 24827 63311 71300 88051
4th Prize Rs.200/-
0227 0379 1718 2251 2459 5437 5701
7849 9050 9420
5th Prize Rs.100/-
3091 3656 5478 5654 6960 6977 8359
8744 8863 9554
6th Prize Rs.50/-
0258 1283 2762 4337 5920 7445 8830
0265 1324 2936 4418 6179 7489 8921
0550 1550 3141 4630 6230 7537 9035
0612 1750 3249 4745 6352 7662 9236
0678 1751 3320 4758 6369 7749 9260
0690 1927 3466 4824 6450 8073 9383
0696 1950 3530 4895 6475 8076 9399
0941 1955 3732 5220 6576 8145 9704
0946 2118 3737 5262 6705 8307 9843
1012 2219 3869 5328 6796 8380 9942
1046 2365 3880 5379 6910 8489
1121 2446 3925 5457 6950 8529
1213 2465 4035 5555 7043 8567
1262 2568 4092 5744 7373 8590
1280 2587 4174 5844 7438 8614

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:06/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 732628
2nd Prize Rs.7000/- 66780
3rd Prize Rs.3500/-
09215 09919 13292 22425 28757
29645 31094 58174 62403 86607
4th Prize Rs.200/-
2504 2621 2693 3900 4747 4952 6895
7183 8255 9386
5th Prize Rs.100/-
0176 0974 3080 4002 4336 4520 5348
5924 7679 9320
6th Prize Rs.50/-
0184 1432 2971 4404 6474 8286 9349
0314 1460 3062 4911 6644 8329 9357
0399 1546 3163 5200 6650 8385 9362
0444 1738 3210 5367 6676 8436 9363
0470 1932 3260 5421 6710 8458 9686
0540 2270 3302 5545 6941 8570 9744
0567 2516 3321 5546 7001 8713 9768
0586 2545 3497 5609 7061 8745 9808
0794 2657 3559 5857 7472 8877 9817
0855 2668 3609 6044 7526 8889 9832
0981 2681 3645 6157 7611 8897
1089 2696 3825 6257 7824 8972
1131 2927 3931 6297 7868 8989
1240 2958 4097 6350 8166 9233
1328 2967 4362 6386 8277 9282

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 836441
2nd Prize Rs.7000/- 56451
3rd Prize Rs.3500/-
07200 44640 44914 59192 59969
72507 73868 74152 94657 96411
4th Prize Rs.200/-
1192 2619 3407 4270 5160 5242 6843
7219 7627 8984
5th Prize Rs.100/-
0966 1729 2632 3905 4984 6096 6437
7305 7957 9130
6th Prize Rs.50/-
0011 1781 3481 4843 5997 6846 8626
0092 1830 3559 4924 6058 7000 8747
0164 1889 3568 4967 6137 7142 8844
0370 1893 3632 4978 6240 7154 8961
0441 1926 3789 4987 6266 7511 9184
0519 2006 3962 5095 6384 7557 9185
0676 2038 3978 5122 6393 7586 9198
0739 2241 4058 5134 6409 7661 9223
0755 2479 4147 5182 6426 7759 9411
0913 2494 4253 5446 6500 7870 9699
0930 2552 4418 5450 6526 7915
1215 2814 4435 5787 6599 7917
1239 2842 4496 5827 6694 7991
1273 3055 4580 5859 6725 8210
1680 3074 4767 5949 6839 8605

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:06/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 971385
2nd Prize Rs.7000/- 93587
3rd Prize Rs.3500/-
14173 25103 36406 47199 47890
58577 58889 69718 71898 82658
4th Prize Rs.200/-
0709 4214 4689 5467 5944 6209 7080
7718 7840 7900
5th Prize Rs.100/-
0327 0347 1582 1805 2042 4950 5204
5665 7105 7198
6th Prize Rs.50/-
0076 1437 3133 4570 5841 7242 9075
0329 1658 3195 4623 5854 7307 9107
0393 1699 3238 4630 5915 7378 9132
0558 1837 3312 4669 5991 7398 9287
0609 1949 3342 4912 6103 7610 9358
0689 2243 3439 4919 6419 7618 9392
0753 2268 3473 5035 6563 7639 9731
0829 2330 3758 5151 6568 7739 9810
0891 2430 3866 5158 6662 7771 9847
0902 2723 3908 5227 6879 7791 9949
1008 2830 4183 5323 6893 7879
1106 2909 4265 5477 6905 7935
1167 2977 4348 5522 7053 8314
1200 3021 4420 5785 7067 8738
1240 3044 4510 5802 7228 9029

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 824761
2nd Prize Rs.7000/- 68755
3rd Prize Rs.3500/-
13382 24530 35542 46105 46909
57814 68349 79489 81910 92145
4th Prize Rs.200/-
0128 0266 0723 1966 3658 5126 6111
6184 8253 8536
5th Prize Rs.100/-
0157 0391 1635 4018 4495 5712 6260
7482 8458 9682
6th Prize Rs.50/-
0003 2309 4073 5067 6080 7724 8873
0027 2356 4108 5149 6282 7740 9193
0079 2485 4117 5272 6334 7769 9309
0086 2569 4253 5324 6583 7802 9367
0102 2711 4255 5344 6684 7944 9386
0377 2747 4324 5393 6766 8065 9597
1144 2838 4393 5439 6900 8116 9625
1189 2876 4664 5480 6902 8198 9702
1298 2892 4747 5587 6967 8206 9856
1665 2917 4754 5754 7012 8279 9868
1707 2953 4789 5826 7083 8315
1760 3017 4893 5864 7117 8322
1777 3470 4966 5898 7328 8483
2005 3565 5021 6027 7622 8528
2255 3789 5028 6048 7703 8769

# రైతన్నకు కన్నీరు మిగిల్చిన తుఫాన్

## ఆంక్షలు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయండి

## పరిహారం కోసం రైతుల వేడుకోలు



నీటిలో మునిగిన వరిని కట్టలు కడుతున్న రైతులు

**పొన్నూరు (బాపట్ల జిల్లా), డిసెంబరు 6,ప్రభాతవార్త:** మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురిసిన అతి భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పలువురు రైతులు కోరుతున్నారు. సంవత్సరం పాటు కష్టపడి, కంటికి రెప్పలాగా కాపాడిన వరిపైరు నీటి పాలు కావడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఇదే విధంగా ప్రకృతి ఉండేటట్లయితే వ్యవసాయం చేయడం కూడా కష్టమేనని పలువురు రైతులు చెప్తున్నారు. వ్యవసాయంలో నష్టాలు, కష్టాలు ఉన్నప్పటికీ సాగును వదిలేయకూడదనే ఉద్దేశంతోనే సాగు చేస్తున్నట్లు పలువురు రైతులు వారి భావన వ్యక్తం చేస్తున్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుత పరిస్థితిలో వ్యవసాయం చేయడం చాలా కష్టంగా మారిందన్నారు. సకాలంలో వర్షాలు పడవు, సాగునీరు అందదు, ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చు, కౌలు ఎక్కువగా చెల్లించాల్సి వస్తుండడంతో వ్యవసాయం మానేయాల్సిన పరిస్థితులు వచ్చే అవకాశం ఉందని పలువురు వ్యవసాయ నిపుణులు చెప్తున్నారు. రైతులను పూర్తిస్థాయిలో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని నిపుణులు సూచిస్తున్నారు. రైతులు క్రాప్ హాలిడే ప్రకటిస్తే దేశంలోని ప్రజలకు తినడానికి తిండి దొరకని పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. పొన్నూరు మండలంలో వివిధ గ్రామాల్లో సుమారు 15వేల ఎకరాల్లో పంట నీటిపాలైందని అధికారిక లెక్కలు చెప్తున్నాయి. అదే విధంగా 244ఎకరాల్లో తమలపాకుల తోటలకు నష్టం వాటిల్లింది. 26ఎకరాల్లో వేసిన అరటి నీటి పాలైంది. 15ఎకరాల్లో వివిధ రకాల కూరగాయల తోటలకు నష్టం వాటిల్లినట్లు ఉద్యానశాఖాధికారులు చెప్తున్నారు. ఆరు ఎకరాల్లో బొప్పాయి పంటలకు నష్టం వాటిల్లినట్లు అధికారులు చెప్తున్నారు. వర్షపు నీటిలో తడిసిన వరి పనలను కట్టలు కట్టి కాపాడుకునేందుకు రైతులు చేస్తున్న ప్రయత్నాలు కూడా సత్ఫలితాలు ఇవ్వడం లేదని చెప్తున్నారు. కూలి కూడా అధిక మొత్తంలో చెల్లించాల్సి వస్తుందని చెప్తున్నారు. కొన్ని పొలాల్లో వరిపైరు నీటిలో తేలియాడుతుండడంతో, గింజలు తాలుగా మారడం, మొలకెత్తడం వంటివి జరుగుతుండడంతో ఏ కొంచెం పంట కూడా రైతులకు దక్కే అవకాశం లేదని రైతన్నలు చెప్తున్నారు. ప్రభుత్వాలు ఈ తుఫాన్‌ను ప్రత్యేకంగా పరిగణించి పెద్ద మొత్తంలో రైతులకు నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వం అందించే సాయం రానున్న కాలంలో రైతులు వ్యవసాయం చేసినా నష్టమేమి ఉండదు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరిగినా ప్రభుత్వం ఆదుకొంటుందనే భరోసా ఇవ్వాలిసన అవసరం ఎంతైనా ఉందని పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, నష్టపరిహారం తక్షణమే అందించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలని రైతులు కోరుతున్నారు.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవలో విద్యేశతీర్థశ్రీపాదురు

**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి బండారకేరిమఠం పీఠాధిపతి విద్యేశతీర్థశ్రీపాదురు శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తోలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్ ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో 17నుండి సుప్రభాతం రద్దు

## తిరుప్పావైతో గోవిందుని మేల్కొలుపు



తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి,భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.

**తిరుమల,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా నిద్రనుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు ,జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ వరకు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ నిర్వహిస్తారు. 17వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేయ నున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. 2024 జనవరి 14వరకు

## యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

### - గృహ,తాగునీటి విద్యుత్ సర్వీసులకు ప్రాధాన్యత



**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్‌తో అతలాకుతలమై గాలులకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన తిరుపతిజిల్లాతోబాటు నెల్లూరు జిల్లాలో విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, అధికారులు, సిబ్బంది నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు స్వయంగా సిఎండి సంతోషరావు గత రెండురోజులుగా నెల్లూరు జిల్లాలోనే ఉండి విద్యుత్ అధికారులు, సిబ్బందితో మమేకమై నీటి ప్రవాహాన్ని లెక్కచేయకుండా పలు వరద ప్రాంతాల్లో కలియతిరుగుతూ అధికారులు, సిబ్బందికి సూచనలిస్తున్నారు. వీలైనంత తక్కువ సమయంలో సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు. వరదలు కొనసాగుతున్న ప్రాంతాల్లో కూడా స్థానిక అధికారులు, సిబ్బందితో కలసి కర్నూలు, కడప సర్కిళ్ళ నుండి విచ్చేసిన అధికారులు, సిబ్బంది రాత్రింబవళ్ళు కష్టపడిపని చేస్తున్నారని పేర్కొన్నారు. మిచౌంగ్‌తో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన ప్రాంతాల్లో సరఫరా పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులకోసం అవసరమైన పరికరాలు, వస్తువులు అందుబాటులో ఉంచామన్నారు. పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బందులు లేకుండా, గృహావసరాలకు విద్యుత్ సర్వీసులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించే చర్యలు చేపట్టామన్నారు. భారీ వర్షాలకు సబ్‌స్టేషన్లు నీటమునగడం, విద్యుత్ స్తంభాలు, లైన్లు నేలకూలడం, పలుచోట్ల వంతెనలు కూలిపోవడంతో శాశ్వత ప్రాతిపకదిన మరమ్మతులు చేపడుతున్నామన్నారు. లైన్లు లాగలేని ప్రాంతాల్లో కేబుళ్ళను ఏర్పాటుచేసి తాత్కాలికంగా విద్యుత్‌ను సరఫరా చేసేందుకు చూస్తున్నామన్నారు. బుధవారం సాయంత్రానికి 11.27లక్షల విద్యుత్ సర్వీసులు, 42వేల విద్యుత్ సర్వీసులకు సరఫరాను పునరుద్ధరించడం జరిగిందని సిఎండి తెలిపారు. విద్యుత్ అంతరాయం ఏర్పడిన చిత్తూరుజిల్లాలోని ,నెల్లూరుజిల్లాలోని 7 పట్టణాలకు, 1,132 గ్రామాలకు బుధవారం సాయంత్రానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామన్నారు.

వినియోగదారులు ఎక్కడైనా తుఫాన్ ప్రాంతాల్లో సమస్యలు ఉంటే 1912కుగానీ ,1800425155333 నంబర్‌కు కాల్‌చేసి సమాచారం అందించాలని ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు కోరారు.

## ఎపిలో పంటనష్టం అపారం

### - రూ.5వేల కోట్లు తక్షణమే విడుదల చేయాలి

### - పార్లమెంట్‌లో గుంటూరు ఎంపి 'గల్లా' గళం



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్‌లోనష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌కు రూ.5వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని గుంటూరు ఎంపి గల్లా జయదేవ్ కోరారు. ఎపిలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్రబృందాన్ని పంపి మధ్యంతర ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాని కేంద్రానికి ఆయన విజ్ఞప్తి చేశారు.. బుధవారం పార్లమెంట్‌లో ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్రం దృష్టికి ఆయన ఈవిషయాలను తీసుకొచ్చారు.. దక్షిణ ఎపి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా చాలా భారీ వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. దిగువ కోస్తా ఆంధ్రప్రదేవ్‌లోని బాపట్ల, మచిలీపట్నం మధ్య ఎక్కడో మిచౌంగ్ తీరం దాటుతుందని భారత వాతావరణశాఖ ప్రకటించిందని, భారీ వర్షాల కారణంఅ కోస్తా, ఆంధ్రాలో ఇతర జిల్లాల్లో వేలాది హెక్టార్లలో నిలిచిన పంట నాశనమైందన్నారు. ఈ తుఫాన్ రైతులకు కన్నీళ్లు తెప్పించి, కోతకు సిద్ధంగా ఉన్న పంట కళ్లముందే పోతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నష్టాన్ని గుర్తించి అంచనావేసే పనిలోఉందన్నారు. పంట, ప్రాణ, ఆస్తి నష్టం గురించి కొంత నిర్ధారణకు రావటానికి కొంత సమయం పట్టవచ్చన్నారు. భారీ వర్షాల కారణంగా రోడ్లు దెబ్బతిన్నాయని, విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. ప్రజలు ఎందుర్కొంటున్న ఇతర సమస్యలతోపాటు నిత్యావసరాలు తెచ్చుకోలేకపోతున్నారని గల్లా పేర్కొన్నారు. పై విషయాల దృష్ట్యా తాను విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. పంటలు, రోడ్లు, భవనాలు, విద్యుత్ సరఫరా , ఇతర మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాన్ని అంచనా వేయటానికి , కేంద్ర సహాయం విడుదల కోసం ప్రభుత్వానికి నివేదిక సమర్పించటానికి వర్షం తగ్గుముఖం పట్టిన వెంటనే కేంద్ర బృందాన్ని పంపటం కోసం, ప్రధానమంత్రి, హోంమంత్రిని అభ్యర్థిస్తున్నానని అన్నారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా సహాయ, పునరావాస పనులను ఎదుర్కోవటానికి తక్షణయే మధ్యంతర ఉపశమనంలా ఎపికి రూ.5వేల కోట్లు విడుదల చేయాలని పార్లమెంట్‌ద్వారా కోరుతున్నానని ఎంపి జయదేవ్ మాట్లాడారు.



## తిరుపతిలో మిచౌంగ్ తుఫాన్ అతలాకుతలం

## 29మండలాలు, 546 గ్రామాలపై ప్రభావం

**తిరుపతి,డిసెంబర్ 6ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ మూడురోజులు తిరుపతి జిల్లాపై తీవ్ర ప్రభావం చూపి,అతలాకుతలం చేసింది. జనజీవనం అస్తవ్యస్థంగా మారి,వరదనీరు భారీగా పలు గ్రామాలు,పట్టణాల్లో ఇళ్ళలోకి చేరాయి. మిచౌంగ్ తుఫాన్ ప్రభావం తిరుపతి జిల్లావ్యాప్తంగా 29 మండలాల్లో, 546గ్రామాలపై చూపింది. తుఫాన్‌తో భారీ వర్షాలకు తోడు ప్రధానంగా బలమైన గాలులు వీచాయి. గత శనివారం ఉదయం నుండి మొదలైన వర్షాలు సోమవారం రాత్రి వరకు నదులు, చెరువులు, కుంటలు నిండుకున్నాయి.ప్రధాన జాతీయ రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. వాహనాల రాకపోలకు తీవ్ర అంతరాయం కలిగింది. రోడ్లుభవనాలశాఖకు సంబంధించి 97కిలోమీటర్లు, పంచాయతీరాజ్ 87కిలోమీటర్లు వరకు దెబ్బతిన్నాయి.ఇరిగేషన్‌కు సంబంధించి 244 కాలువలు దెబ్బతిన్నాయి. 7,126 హెక్టార్లలో వరిపంట, హార్టికల్చర్‌కు సంబంధించి మిరప,పూలతోటలు సుమారు 246 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది. ఎక్కువసంఖ్యలో పశువులు, దూడలు, గొర్రెలు,మేకలు వరదనీటిలో మృతిచెందాయి. మూడురోజులపాటు తిరుపతి జిల్లావ్యాప్తంగా 6,242మిల్లీమీటర్లు వర్షపాతం రెండురోజుల్లో నమోదైంది. 9మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదవగా 24మండలాల్లో మోస్తరు వర్షం తుఫాన్‌తో కురిసింది. మూడురోజులు కురిసిన మిచౌంగ్ తుఫాన్‌తో సత్యవేడు, తిరుపతి, పుత్తూరు, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, నాయుడుపేట,సూళ్ళూరుపేట మండలాల్లో అతలాకుతలంచేసింది. మంగళవారం ఉదయానికి పూర్తిగా తుఫాన్ ప్రభావం తొలగిపోవడంతో సూర్యుడు కనిపించాడు. మంగళ, బుధ వారాల్లో రెండురోజులు పూర్తిగా వర్షం నమోదు కాలేదు.

**-తుఫాన్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో మూడురోజులు కురిసిన భారీ వర్షాలకు తిరుపతి జిల్లాలో తీవ్రంగా ఇళ్ళు కోల్పోయిన, పంట నష్టం సంభవించిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిల్లా యంత్రాంగంతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. తిరుపతి జిల్లాకలెక్టర్ వెంకటరమణారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి,తుఫాన్ ప్రభావిత ప్రాంతాలకు జిల్లా ప్రత్యేక అధికారిగా నియమితులైన శ్యామలరావు పాల్గొని జిల్లాలో చేపట్టిన సహాయక కార్యక్రమాలు, తుఫాన్ తీవ్రత, బాధితులను ఆదుకున్న విధానం వివరించారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ముందుజాగ్రత్తగా తిరుపతి జిల్లా అధికారయంత్రాంగం అప్రమత్తమై 84 పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి 6,478మందికి ఆశ్రయం కల్పించామన్నారు. వారికి సకాలంలో భోజనం ఏర్పాట్లు చేసి సురక్షితంగా ఉంచామన్నారు. తుఫాన్ పూర్తిగా తగ్గడంతో ఇళ్ళకు వెళ్ళే సమయంలో ఒక్కొక్కరికి వెయ్యిరూపాయలు, కుటుంబానికి 2,500 రూపాయలు లెక్కన అందించేలా ఆర్‌డిఒలకు నిధులు విడుదల చేశామన్నారు. తుఫాన్ ప్రభావిత 22,635మంది కుటుంబాలకు 25కిలోల బియ్యం, ఒకలీటర్ వంటనూనె, కందిపప్పు, ఉల్లి,బంగాళాదుంపలు ఒక్కోకిలో అందిస్తున్నట్లు తెలిపారు. గాలుల నేపధ్యంలో 496గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగితే 291 గ్రామాలకు విద్యుత్ పునరుద్ధరణ చేశామన్నారు.

# ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద నీరు




**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో ఉభయ తెలుగురాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.ఈ ప్రభావంతో ఉభయ రాష్ట్రాల పరిధిలో కృష్ణానదికి వరద నీరు వెల్లువలా వచ్చి చేరుతుంది.ఎగువ ప్రాంతాలనుంచి వచ్చి చేరుతున్న వరద నీటితో విజయవాడ వద్ద ప్రకాశం బ్యారేజీ జలశయం కలకలలాడుతుంది.కృష్ణకు ఉప నదులైన మున్నేరు.పాలేరు,.కట్టలేరు,వైరాలకు భారీ వర్షాలు కారణంగా వరద నీటి ఉధృతి పెరుగుతుంది.వీటికి తోడు వాగులు,వంకలనుంచి వస్తున్న వరద నీరు చేరుతుంది.ఈ నీరంతా దిగువకు తరలి రావడంతో విజయవాడ వద్ద కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది. ప్రకాశం బ్యారేజీ నిల్వ సామర్థ్యం 3.09 టీఎంసీలు మించి వరద నీరు జలశయాని చేరింది.దాంతో అధికారులు బ్యారేజీ గేట్లును నాలుగు గేట్లును అడుగు మేరకు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తునా న్రారు.బుధవారం ఉదయం 10గంటల సమయంలో బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి నిల్వను ఉంచుతూ దిగువకు సుమారు 7వేల క్యూసెక్కుల నీటిపి విడుదల చేసారు.ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ ఇన్‌ఫ్లో 2903 క్యూసెక్కులుండగా.అవుట్ ఫ్లో 7వేల క్యూసెక్కులుగా ఉంది.గత కొద్ది రోజులుగా భారీ వర్షాలు ఆయకట్టు ప్రాంతంలో కురియడంతో కుడి,ఎడమ కాల్వలకు ఆనకట్టు జలశయం నుంచి నీరు విడుదల చేయడం లేదు.ప్రస్తుతం బ్యారేజీకి ఎగువ ప్రాంతాలనుంచి వరద నీరు వచ్చి చేరుతుంది.బ్యారేజీ నుంచి నీటిని కిందకు విడుదల చేసిన నేపథ్యంలో దిగువప్రాంతాల ప్రజలను ఇరిగేషన్ అధికారులు అప్రమత్తం చేసారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల అభివృద్ధి, సంక్షేమానికి మరింత కృషి:చంద్రబాబు



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజ్యాంగ రచయిత, బడుగువర్గాల్లో సాంఘిక, రాజకీయ, విద్యా చైతన్యాలను రగిలించిన బహుముఖ వికాసానికి బాటలు వేసిన నవభారత నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు నివాళులర్పించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఆ మహనీయుని స్మృతికి నివాళి అని పేర్కొన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల అభివృద్ధి, సంక్షేమానికి మన కృషిని మరింత దీక్షతో కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.

## రేవంత్‌రెడ్డికి అచ్చెన్నాయుడు అభినందన



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ సిఎంగా ఎంపికైన రేవంత్‌రెడ్డికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అభినందనలు తెలిపారు.. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ అంచెలంచెలుగాఎదిగి ప్రజల ఆశీర్వాదంతో సిఎం స్థాయికి చేరిన అనుముల రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులు, కష్టాలు, ఎదురుదెబ్బలు, గెలుపోటములు ఎదుర్కొని నేడు సిఎం పీఠాన్ని అధిష్టించనున్న తీరు అనిర్వచనీయమని పేర్కొన్నారు.. ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ఢి సాధించాలని, ప్రజల జీనవ ప్రమాణాలు మెరుగయ్యేలా సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆశిస్తున్నాని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.



## అంతర్జాతీయ తెలుగు మహాసభలకు త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

### కేంద్రమంత్రి పసుపతి కుమార్ పరాస్

### ఒబిసి జాతీయ అధ్యక్షుడు కె.లక్ష్మణ్

### - పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, చైతన్యరాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ, చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్రమేవ జయతే అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా జనవరి 5, 6, 7 తేదీల్లో శ్రీ రాజ రాజనరేంద్రుల పట్టాభిషేక మహోత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహా సభలకు త్రిపుర గవర్నర్ ఎన్. ఇంద్రసేనా రెడ్డి విచ్చేయనున్నారని పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, మహాసభల ముఖ్య సమన్వయ కర్త కేశిరాజు రామ్‌ప్రసాద్, సలహాదారు తాతా సాయిబాబా కలిసి హైదరాబాద్‌లో దిల్ ఖుష్ అతిథి గృహం ప్రత్యేకంగా కలిసి ఆహ్వానించినట్లు తెలిపారు.

## తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

### బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి



**విజయవాడ,డిసెంబర్6,ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఏపీ భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి డిమాండ్ చేసారు.బుధవారం మీడియాతో ఆమె మాట్లాడుతూ ఆహార ధాన్యాలతో పాటు ఉద్యాన, వాణిజ్య పంట లకు తుఫాను ప్రభా వంతో కురిస భారీ వర్షా లకు నష్టం వాటిల్లిం దన్నారు. పంటకు బీమా చేసిన రైతులు ఎంత మంది. లేనివారు ఎంత మంది అనే గణాంకాలను ప్రభుత్వం వెంటనే బహిరంగ పరచాలని కోరారు.వరి పంట చేతికి అందుతున్న దశలో తుఫాను వారి ఆశలను చిదిమేసిందన్నారు. ఎకరానికి సుమారు రూ.40వేల వరకు పెట్టుబడి పెట్టిన తరువాత పంట ఇంటికి కాదని తెలిసి రైతులు పడే బాధను ప్రభుత్వం అర్థం చేసు కోవాలన్నారు. వెంటనే నష్టపరిహారం విడుదల చేయాలన్నారు.

# ముందస్తు చర్యల్లో ప్రభుత్వం విఫలం

### ప్రజలు, రైతుల గోడుపట్టని వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రులు

### 8 జిల్లాలో తుఫాన్ ప్రభావం, భారీగా నష్టపోయిన రైతులు

### శాసన మండలి ప్రతిపక్ష నేత 'యనమల'



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్‌పై ముందస్తు చర్యలు చేపట్టటంలో జగన్‌రెడ్డి విఫలం అయ్యారని, తుఫాన్ ప్రభావంతో లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నా ఆయన తాడేపల్లి ప్యాలెస్‌ను వదలటం లేదని శాసన మండలి ప్రతిపక్ష నేతయనమల రామకృష్ణుడు ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో లక్షలాది ఎకరాల్లో పంట నష్టం సంభవించిందన్నారు.. రైతులు ఆందోళనలో ఉన్నా, జగన్‌రెడ్డి ప్యాలెస్ వీడి బయటకురావటం లేదన్నారు.. తుఫాన్‌పై వారం నుంచే హెచ్చరికలు ఉన్నా అధికార యంత్రాంగాన్ని , ప్రజలను అప్రమత్తం చేయటంలో జగన్‌రెడ్డి విఫలమయ్యారన్నారు.. బాధిత ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన ఆహారం, పునరావాసంతో పాటు చివరకు మంచినీరు కూడ సరఫరా చేయలేక చేతులెత్తేశారన్నారు.. తుఫాన్‌పై తూతూమంత్రంగా సమీక్ష చేసి జగన్‌రెడ్డి చేతులు దులుపుకున్నారన్నారు.. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలం గడపాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యవసాయశాఖ మంత్రిగానీ, సాగునీటి శాఖ మంత్రిగానీ, ప్రజలు, రైతుల గోడు పట్టలేదన్నారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు రూ.7వేల కోట్ల విలువైన పంట ఉత్పత్తులను రైతులు కోల్పోయారన్నారు.. ముఖ్యంగా కోతదశలో ఉన్న వరి కుప్పలపైన, ఆరబోసిన వరి తీవ్రంగా దెబ్బతిందన్నారు. కోత కోసిన చోట వరిపనలు నీటిలో తేలియాడుతూ రైతులనుకన్నీటిలో ముంచాయన్నారు.. పొగాకు, పత్తి, మిర్చి, శనగ, అరటి, బొప్పాయి, మినుము, అపరాల పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. 8 జిల్లాల్లో తుఫాన్ తీవ్ర ప్రభావం చూపిందని తెలిపారు. ముంపు ప్రాంతాల్లో ఇంటికో భోజనం పొట్లం వచ్చి సరిపెట్టుకోవటం జగన్‌రెడ్డి అసమర్థత పాలనకు నిదర్శనమన్నారు. పలుచోట్ల బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించటంలో నిర్లక్ష్యం చూపారన్నారు. విద్యుత్‌ను పునరుద్ధరించటంలోనూ విఫలమయ్యారని అన్నారు. రైతులకు అవసరమైన టార్పాలిన్లు, గోనె సంచులు పంపిణీ చేయలేదనానరు..

రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు ప్రతిఒక్కరూ అలర్ట్‌గా ఉండాల్సిన ఈ విపత్తుపట్ల జగన్‌రెడ్డి మొద్దునిద్ర పోతూ, రైతు కష్టాన్ని వదరపాలు చేశారన్నారు. ఇప్పటికైనా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవటంతోపాటు, బాధితులకు అండగా నిలవాలన్నారు.

వార్త

స్నేహితుల్ని ఎన్నుకోడానికి వెనుకా ముందు ఆలోచించు. ఎన్నుకున్న తర్వాత వారితో స్నేహం దృఢంగా కొనసాగేటట్టు చూడు.

-సోక్రటీస్

# తుఫాన్‌లతో అల్లాడుతున్న అన్నదాతలు

సాంకేతికంగా ఎంత అభివృద్ధిచెందినా మరెన్నో కొత్త విషయాలు కనుగొన్నా, కనుగొంటున్నా ప్రకృతి ముందు మానవుడు తలవంచక తప్పని పరిస్థితుల నుండి బయటపడలేకపోతున్నాడు. వాన రాకడ, ప్రాణం పోకడ తెలియదనేవారు పెద్దలు. ఈ పరిస్థితి నుంచి కొంత ముందుకు వెళ్లినా వర్షాలు, తుఫాన్‌లు వరదలకు సంబంధించిన ఒక నిర్దిష్టమైన, స్పష్టమైన సమాచారం ముందుగా అందివ్వలేకపోతున్నారు. అమెరికా లాంటి పాశ్చాత్య దేశాల్లో కొంతమేరకైనా వాన రాకడా పోకడ గూర్చి ముందస్తుగా సమాచారం అందివ్వగలుగుతున్నా మనదేశ వాతావరణ శాస్త్రజ్ఞులు ఇంకా ఆ స్థాయికి చేరుకోలేదనే విమర్శలున్నాయి. అన్నింటికంటే ముఖ్యంగా సమాచారం అటుంచి జరుగుతున్న నష్టాన్ని కట్టడి చేయలేకపోతున్నారు. తుఫాన్‌లు,వర్షాలు, వరదల కారణంగా ముఖ్యంగా నష్టపోయేది రైతులనేది నిర్వివాదం. మిగిలిన వర్గాలపై తుఫాన్‌లు, వరదల ప్రభావం చూపినా ప్రత్యక్షంగా కోలుకోలేని దెబ్బతగిలేది వ్యవసాయ రంగానికి మాత్రమే.అయితే ఆ రంగంపైపడిన ఆ ప్రకృతి విలయ ప్రభావం వల్ల పరోక్షంగా భారమంతా ప్రజలపై పడక తప్పదు.ప్రస్తుతం అటు తమిళనాడు, ఇటు తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న మిచాంగ్ తుఫాన్ భారీ నష్టాన్నే చేకూర్చిందని చెప్పొచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో నెల్లూరు జిల్లాల్లో దాదాపు జనజీవనమే స్తంభించిపోయింది. రికార్డు స్థాయిలో కురిసిన వర్షాలు 80నుంచి 100కిలోమీటర్ల వేగంతో వీచిన ఈదురు గాలులు పట్టణాలు, పల్లెలు చిగురుటాకుల్లా వణికిపోయాయి. నాలుగురోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ప్రధాన రోడ్లపై వర్షపు నీరు పొంగి పొర్లడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. నెల్లూరు జిల్లాతోపాటు పొరుగు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రకాశం, బాపట్ల, గోదావరి జిల్లాలు కాకినాడ తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.ఇక తమిళనాడు రాజధాని చెన్నై నగరంలో ఈ తుఫాన్ భారీ బీభత్సమే సృష్టించింది. లోతట్టు ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. ట్రాక్టర్లతోపాటు పడవలు, ఇతర రవాణా వాహనాల్లో దాదాపు ఐదువేల మంది సిబ్బంది పలు ప్రాంతాల్లో జరుగుతున్న సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇప్పటివరకు తుఫాన్‌వల్ల ఒక హెడ్‌కానిస్టేబుల్ తోసహా పన్నెండు మంది మృతిచెందినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. మరో డజన్‌మంది వరకు గాయపడ్డారు. తెలంగాణలో కూడా ఈ తుఫాన్‌తో ఏర్పడ్డ వర్షాల వల్ల వ్యవసాయరంగానికి భారీ నష్టమే కలిగింది. వేలాది టన్నుల ధాన్యం తడిసిపోయింది.మరొకపక్క పత్తి, మిర్చి లాంటి పంటలకు భారీగానే నష్టం వాటిల్లింది.మొత్తం మీద ఈ తుఫాన్‌ల వల్ల జరుగుతున్న నష్టాలను కొంత మేరకు నివారించగలుగుతున్నా ప్రణాళికబద్ధంగా నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోతున్నారు. వాతావరణంలో వచ్చే మార్పులతో తుఫాన్‌లు ఏర్పడుతున్నా వాటిని అడ్డుకోలేకపోయినా జరుగుతున్న నష్టాలకు అడ్డుకట్టవేయడంలో పాలకులు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారేమోననిపిస్తున్నది. అయితే ముందుగా సమాచారం ఇచ్చి ప్రాణనష్టాన్ని గతంలో కంటే గణనీయంగా తగ్గించగలిగారు.తుఫాన్‌ల గూర్చి అధ్యయనం యాభైయేళ్ల కింద ఆరంభమైనా రాకడా,పోకడా గూర్చి కొంత సమాచారం అందించగలుగుతున్నా నియంత్రించి నష్టాలకు అడ్డుకట్ట వేయలేని పరిస్థితి నేటికీ కొనసాగుతున్నది. అంతేకాదు తుఫాన్ గూర్చి ముందుగా హెచ్చరిస్తున్నారే తప్ప వాటి ప్రభావం ప్రజాజీవనంపై పడకుండా వాటి దిశను మార్చే శక్తి ఇంకా మన శాస్త్రవేత్తలు కనుగొనలేదు. 1961 నుంచి కృత్రిమ ఉపగ్రహాలు, శాటిలైట్లు అందుబాటులోకి వచ్చినా వాతావరణాన్ని అవగాహన చేసుకొని రాకపోకల రహస్యాలను కొంతమేరకు కనుగొంటున్నారు. తుఫాన్‌లు ఎక్కువగా బంగాళాఖాతంలోనే ఆవిర్భవిస్తున్నట్లు వాతావరణ రికార్డులే వెల్లడిస్తున్నాయి. అరేబియా సముద్రంలో ఒక తుఫాన్ వస్తే బంగాళాఖాతంలో నాలుగుతుఫాన్‌లు వస్తున్నాయి.అయితే ఆ తుఫాన్‌లు తీరం దాటేటప్పుడు వీస్తున్న గాలులతో సృష్టిస్తున్న బీభత్సం అంతాఇంతాకాదు. అంతేకాక కొన్ని తుఫాన్‌ల కాలపరిమితి సగటు ఐదారు రోజులు మించి ఉండదు.కానీ శాస్త్రవేత్తలు ఊహించని విధంగా 31రోజులకు మించిపోయింది. 1994లో వచ్చిన టైఫూన్‌జాన్ తుఫాన్ 31రోజులుండగా 1971లో వచ్చిన తుఫాన్ హరికేన్‌జింజర్ 28రోజులు ఉంది.ఇక తుఫాన్‌లతో వీస్తున్నగాలులు పరిశీలిస్తే ఎంతటిబీభత్సం సృష్టిస్తున్నాయో తెలుస్తుంది.1977నవంబర్ 19న వచ్చినతుఫాన్ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో మరిచిపోలేనిది. అది సృష్టించిన బీభత్సం నుండి దివిసీమ ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. అప్పుడుగంటకు 260కిలోమీటర్ల వేగంలో గాలలు వీయడంతో సముద్రం ఉప్పొంగి ఊర్లకు ఊర్లనే ముంచేసింది. ఒకరకంగా చెప్పాలంటే ఆ తుఫాన్ ఉన్నప్రాంతాల్లో జనజీవనం స్తంభించిపోతుంది.ఇక 200మీటర్లు దాటితే పరిస్థితి ఎలాఉంటుందో చెప్పక్కర్లేదు. తుఫాన్‌లు సృష్టిస్తున్న బీభత్సంతో సిరిసంపదలతో తులతూగే పల్లెసీమలు మరుభూమిగా మారిపోతున్నాయి. మానవజాతిమీద పగతో ప్రకృతి పిచ్చిబట్టిపంతంబూని దెబ్బగొడుతున్నట్టుగా ఉంటుంది.ఈ తుఫాన్‌లను కట్టడిచేయలేకపోయినా వాటివల్ల జరిగే బీభత్సాన్ని అడ్డుకునేందుకు కొన్నిదేశాలు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాయి.తీరప్రాంతాల్లో దట్టమైనచెట్లను పెంచడం,ఇతర కార్యక్రమాలద్వారా ప్రాణ,ఆస్తి నష్టం తగ్గించేందుకు చర్యలుచేపట్టాల్సిన అవసరం ఉంది.

చదరంగంలో వలెనే, జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.



బెంజమిన్ డిజ్రాయిలి

ప్రమాదాన్ని ముందుగా ఊహిస్తే సగం అధిగమించినట్లే.



థామస్ ఫుల్లర్

# ప్రజావాక్కు



### ప్రగతి భవన్ ఇక ప్రజాభవన్

తెలంగాణ రాష్ట్ర ప్రగతిభవన్‌ను ప్రజాభవన్‌గా పేరు మార్చడం సంతోషం. ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా వివిధ సమస్యలపై రాష్ట్రముఖ్యమంత్రి ??గారిని అధికారులను, ప్రజాప్రతినిధులను కలవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణీత సమయంలో వినతి పత్రాలు స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేయాలి. ప్రతి వినతి పత్రానికి తగిన పరిష్కారం సమాధానం సామాన్య మానవులకు కూడా లభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు,వరంగల్‌జిల్లా

### ట్రైబల్ యూనివర్సిటీ

తెలంగాణ రాష్ట్రంలోని మేడారంలో ఉన్నటువంటి సమ్మక్క, సారలమ్మ జాతర రెండుసంవత్సరాలకి ఒకసారి అంగరంగ వైభవంగా జరుగుతుంది. మన రాష్ట్రంలో జరిగే అతి పెద్ద జాతర ఇదే. అయితే ఇక్కడున్న గిరిజనుల ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. సోమవారం పార్లమెంటులో జరిగిన లోక్‌సభ సమావేశాల్లో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఈ బిల్లును ప్రవేశపెట్టడం హర్షణీయం. సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడి ప్రజలకుమంచి ఉన్నతవిద్య అందుబాటులోకి వస్తుంది. అలాగే వారి కళలు,సంస్కృతి, సంప్రదాయాలపై పరిశోధనలుచేయడానికి, ఆధునిక సాంకేతికతను ప్రోత్సహించడానికి బంగారు బాటలు పడనున్నాయి. కేంద్ర విశ్వవిద్యాలయం చేసే ఇతర కార్యకలాపాలు ఈ యూనివర్సిటీ నిర్వహిస్తుంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### రైతులను ఆదుకోవాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు ఎంతో మంది నష్టపోతున్నారు. పండించిన పంటలు చేతికి అందకుండానే నీటిపాలు కావడంతో రైతులు కృంగిపోతున్నారు.ఎన్నో ఇళ్లు కూలిపోవడంతో ప్రజల పరిస్థితి అయోమయంగా ఆందోళనగా ఉంది.ఎవరు ఆదుకుంటారాఅన్నట్లుగా ఉన్నారు. రైతుల పంటలకు నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే అంచనా వేసి అందచేయాలి.

-ఎన్.రామకృష్ణ,ఖమ్మం జిల్లా

### పెరుగుతున్న సైబర్ నేరాలు

ప్రస్తుతం అత్యధిక సంఖ్యలో సైబర్ నేరాలు జరుగుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిస్థానంలో ఉందని జాతీయ నేరాల నమోదు సంస్థ (ఎన్.సి.ఆర్.బి) తమ నివేదికలో సోమవారం వెల్లడించింది. దీంతో పాటు ఆర్థిక నేరాల్లోను మన రాష్ట్రం ముందుంది. మహిళలపై జరుగుతున్న నేరాల విషయంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం కొంత మెరుగ్గానే ఉంది. కావునా ఇటువంటి సైబర్ నేరాలు జరగకుండా సంబంధిత అధికారులుకృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పుడు అందరికీ స్మార్ట్‌ఫోన్లు అందుబాటులో ఉండడం వలన కొంతమంది నకిలీ వార్తలను వ్యాప్తి చేస్తున్నారు. దీనివల్ల చాలామంది నష్టపోతున్నారు.కావునా అందరూసైబర్ నేరాలు బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-గొట్టిముఖ్ఖల ప్రియాంక, ములుగు జిల్లా

### ఎన్నికల గంట మోగింది

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల గంట మోగింది. ఇది రిటైర్డ్ ఉద్యోగులకు ఒక సదవావకాశమని భావిస్తున్నారు. ఎందుకంటే ప్రతి రిటైర్డ్ ఉద్యోగులు స్థిర నివాసం ఏర్పరుచుకొని ఉన్నారు.వీరి సంతానం డిపెండెంట్ ఉద్యోగాలు కూడా చేస్తూ ఉంటారు. కూడా కావున పెన్షన్ పెంపుదల, ఉచిత అపరిమిత వైద్య సౌకర్యాల కోసం ఓట్ల కోసం వచ్చే కార్మిక సంఘాల విజ్ఞప్తిచేసి వారిపై ఒత్తిడి పెంచాలి.అంతేకాక పనిచేస్తున్న ఉద్యో గులు కూడా సమస్యలు అర్థం చేసుకొని సాధించుటకు బాధ్య తగా సహకరించాలి. దాదాపు అన్ని సంఘాల నాయకులు అందరూ రిటైర్డ్ అయిన వారే.

-దండంరాజు రాంచందర్‌రావు, రాంగుండం

### కాంగ్రెస్‌వైపు మళ్లిన ప్రజలు

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగరవేసింది. రాష్ట్ర ప్రజల గాలి ఈసారి కాంగ్రెస్ వైపు మళ్లింది. మార్పు కోరుకుంటున్నాం అని బల్లగుద్ది ఓట్లు వేశారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ పరిపాలనకు దూరం అయిన కాంగ్రెస్ పార్టీ పెద్దలు జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన నాటి నుండి కూడా ఇక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేయలేకపోయింది. కానీ ఇన్నాళ్లకు ఆ అవకాశం తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌కి అందించారు.

-గిరిపట్ల, యాదాద్రి భువనగిరిజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఈ గెలుపు మరో మలుపు కావాలి..

**కాంగ్రెస్ కూడా ఎంతో బాధ్యతతో పాలన సాగించాలి. మేనిఫెస్టో సంపూర్ణంగా చిత్తశుద్ధితో అమలుపరచాలి. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని బడుగు బలహీనవర్గాల్లో వారొక ఆశను రేకెత్తించారు.అదే ఇందిరమ్మ కాలంలో లాగానే నాయకులు ఒకరితో మరొకరు అంతర్గతంగా కుమ్ములాడుకోకూడదు. నిజమైన అవినీతిరహిత తెలంగాణ తెస్తామన్న రేవంత్‌రెడ్డి తనమాటకు కట్టుబడి పాలన సాగించాలి. దక్షిణాదిన దాదాపు కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జాతీయస్థాయిలో ఆపార్టీకి చాలా శుభసూచకం.**

డా.యస్.విజయ కుమార్

హోరాహోరీగా జరిగిన తెలంగాణ ఎన్నికల సమయంలో చివరికి కాంగ్రెస్ పార్టీనే విజయం సాధించింది. వాస్తవానికి ఈ పోటీ ప్రధానంగా కెసిఆర్, రేవంత్‌రెడ్డి మధ్యనే నడిచిందని చెప్పవచ్చు. బిఆర్‌యస్‌లో కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులను ప్రధాన బ్యాట్స్‌మన్‌లుగా చెప్పవచ్చు. పోతే కాంగ్రెస్‌లో బ్యాట్స్‌మెన్ అందరూ 'సూపర్'లే అయినా క్రెడిట్ మాత్రం టీం కెప్టెన్ రేవంత్ రెడ్డికే దక్కుతుంది. ఇప్పటివరకు కెసిఆర్ నోరే ఆ పార్టీకి విజయం చేకూరుస్తూ వచ్చింది. ఈసారి ఆ గొంతుపై రేవంత్ నోరే విజయం సాధించింది. ఎందుకో ఈసారి కెసిఆర్ మాటల తూటాలు అసలు పేలలేదు. ఆ మాటల్లో కరుకుదనం లేదు. రెచ్చగొట్టే పిచ్ లేదు. ప్రసంగాలన్నీ చప్పగానే సాగాయి. మరి కాంగ్రెస్‌కు ప్రధాన సారధులు రాహుల్ గాంధీ, ప్రియాంకగాంధీలే. కాంగ్రెస్ ఇంఛార్జ్ మాణిక్ ఠాగూర్ కూడా చక్కగా సమన్వయం చేశారు. పోతే ఈసారి కాంగ్రెస్ ప్రధాన అంశంగా కెసిఆర్, కెటిఆర్,హరీష్, కవితలపై అవినీతి ఆరోపణలే ఎక్కువగా సంధించారు. ఎన్ని ఆరోపణలున్నా ఎన్నికల ప్రచారంలో మాత్రం కెసిఆర్ కుటుంబం అంతా తమ శక్తి మేరకష్టపడ్డారు. అందులో ఏ మాత్రం సందేహం లేదు. కాకుంటే జనాల్ని ఎక్కువగా రేవంతే ఆకర్షించాడు. కెసిఆర్,పార్టీపై నిప్పుల్నే కురిపించారు.రేవంత్ సభలకు జనం తండోప తండాలుగారావడం, రేవంత్ ప్రసంగాన్ని చివరివరకు ఆసక్తిగా వినడం మనం దరం చూశాం. బిఆర్‌యస్ అపజయాలకు అనేక కారణాలు తోడ్పడ్డాయి. ఆ మైనస్‌లే కెసిఆర్ సంక్షేమ పథకాల్ని కూడా మైనస్‌గా మార్చేశాయి. అవినీతి ఆరోపణలే చాలా విస్తృతంగా జనంలోకి ప్రాకిపోయాయి.అందువల్ల రైతుబంధు, దళిత బంధు లాంటి ఎన్నో మంచి పథకాల్ని కూడా ఓటర్లు తిప్పికొట్టారు. బిఆర్‌యస్ పార్టీని బంగాళాఖాతలంలో పడేస్తానన్న రేవంత్ శపథం నెరవేరింది. ప్రభుత్వాన్ని కాపాడుకోవాలన్న కెసిఆర్ కుటుంబ ప్రయత్నాలన్నీ బూడిదలో పోసిన పన్నీరే అయింది. కెసిఆర్ దొరతనం, ఎవర్నీ కలవకపోవడం, మంత్రులకు కూడా దర్శనం ఇవ్వకపోవడం, ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం, జాతీయ పార్టీగా టి.ఆర్.యస్‌ను మార్చాక అవినీతి డబ్బంతా అన్ని రాష్ట్రాలకు పంపిస్తున్నాడన్న విమర్శ,కవితపై మద్యం కుంభకోణం, భూ సెటిల్మెంట్స్‌లో అధికార పార్టీ నేతలు వేల కోట్లు సంపాదించారన్న ఆరోణలు, బంగారు తెలంగాణ కేవలం నానుడిగానే మిగిలిపోవడం, నిరుద్యోగ సమస్య పెరిగిపోవడం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షల స్కాం,వేల కోట్లు ఖర్చు చేసి కట్టుకున్న సెక్రెటేరియట్‌కు కెసిఆర్, రాకపోవడం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పరచిన 'ధరణి'లో కూడా లొసుగులు తలెత్తడం, కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్దఎత్తున అవినీతి జరిగిందన్న ప్రచారం మేడికొండ రిజర్వాయర్ కుంగిపోవడం లాంటి అనేక అనేక కారణాలు బియర్‌ఎస్‌ను దెబ్బతీశాయి. పెద్ద ఓటమి కాకపోయినా అధికారాన్ని కోల్పోయేలా చేశాయి. కెసిఆర్‌గారు గతంలో చంద్రబాబు నాయుడు, వైయస్ఎస్ రాజశేఖర్‌రెడ్డి గార్ల లాగా రోజూ ఓ గంట ప్రజల్ని కలుస్తూ వారి సమస్యల్ని పరిష్కరిస్తూ ప్రజాభిమానం ఆకాశాన్నందుకొంటున్నాయి. ఇది సామాన్యులకు చాలా ఆగ్రహాన్నే తెప్పించింది. రియల్‌ఎస్టేట్ పెరిగిందని అన్ని సభల్లో గొప్పగా చెప్పుకోవడం సామాన్యులకు, మధ్యతరగతి వారికి అసలు నచ్చలేదు. కెసిఆర్ కుటుంబంలో అంతో ఇంతో జనాలకు అందుబాటులో ఉంటూ మాస్ లీడర్‌గా పేరొందిన వ్యక్తిగా హరీష్‌రావు గారినే చొప్పవచ్చు. ప్రెస్ మీట్స్‌లో కెసిఆర్‌ను పాత్రికేయులు ప్రశ్నిస్తే వారిని గద్దించడం కూడా పాత్రికేయుల్లో కాస్తా వ్యతిరేకత కనిపించింది. ఇక హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో గెలిచిన సీట్లు బిఆర్‌ఎస్‌కు కొద్దిగా ఊరట నిచ్చిందనే చెప్పవచ్చు. ఇందుకు భిన్నంగా రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలే కనిపించింది. కాంగ్రెస్‌కు తొలిగెలుపునిచ్చిన అశ్వారావుపేటలో 30వేలకు పైగా ఆధిక్యత రావడం ఆ పార్టీకి మంచి భోణిఅనే చెప్పవచ్చు.



కొండా సురేఖ, సీతక్క, లాంటి వాళ్ల ఫలితాల అనంతరం చాలా ఘాటుగా కెసిఆర్ దొరల పాలన పోయిందంటూ విమర్శించారు. కాంగ్రెస్ విజయ కిరీట ధారణ ముమ్మాటికీ రేవంత్‌దే! కాంగ్రెస్‌లో సీనియర్ నాయకులు ఎంతోమంది ఎన్ని అడ్డంకులు సృష్టించినా, మనోవేదన కలిగించినా అన్నింటికి తట్టుకొని కొండంత నిబ్బరంతో చివరి వరకు నిలవగలిగాడు. పార్టీని విజయంవైపు నడపగలిగాడు. అసలు కాంగ్రెస్ పార్టీకి ఒకప్పుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణంపోయగా, నేడు రేవంత్‌రెడ్డే ప్రాణం పోశాడు. రేవంత్ ఒక్క చేత్తో అశ్వాల్ని పరిగెత్తించాడు. గెలుపే ధ్యేయంగా అభ్యర్థుల్ని తన వారైనా పక్కన పెట్టేశాడు. చిత్తశుద్ధితో అందరి గెలుపుకోసం శ్రమించాడు. ఎవరెన్ని కుట్రలు, కుతంత్రాలు అంతర్గతంగా చేసినా ధైర్యంగా ఎదరొడ్డి నిలిచాడు. కాంగ్రెస్ అధిష్టానం పంపిన పరిశీలకులందరూ కూడా రేవంత్‌రెడ్డికి అండదండలందించారు. తన కుమార్తె పెళ్లి సమయంలో తనను కెసిఆర్ ఓటుకు నోటు కేసులో అరెస్టు చేయించాడన్నకోపం, కసి,రేవంత్‌ను బెబ్బులిగా మార్చాయి. వాస్తవంగా కెసిఆర్ భూ కుంభకోణాల, టెండర్లలో అవకతవకలు గూర్చి రేవంత్‌రెడ్డి అనేక సందర్భాల్లో జి.ఓలతో సహా ప్రెస్‌మీట్స్ పెట్టి బహిరంగ పరిచాడు. పత్రికల్లో పూర్తిగా అవి ప్రచురించకపోయినా టీవీలో వస్తున్నప్పుడు వీక్షకులు చాలా ఆసక్తిగా చూసేవారు. రేవంత్ మాటలకు బహిరంగ సభల్లో పెద్దఎత్తున విజిల్స్, చప్పట్లు జనాల్లో కనిపించేవి. బిఆర్‌యస్ బహిరంగ సభల్లో ఎందుకో ఆ ఉత్సాహం కనిపించేవి కావు. అప్పుడే జనం నాడి కొద్దిగా తెలిసిపోయింది.కెసిఆర్ తన పథకాలే తమని గెలిపిస్తాయన్న ధీమాతో కెసిఆర్ పోరాడాడు. కానీ విజయం తన నమ్మకాన్ని వెక్కిరించింది. కేవలం సంక్షేమ పథకాలే పాలకుల్ని తిరిగి గద్దె నెక్కిస్తాయన్న నమ్మకం ఈ ఎన్నికల్లో తప్పని తేలింది. రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, నాగం జనార్ధన్ రెడ్డి లాంటి వారు చివరిగా తెలుగుదేశాన్ని వదలి బిఆర్‌యస్‌లో చేరడం వాళ్లను నైరాశ్యంలో పడేసుంటుంది. త్వరలో జరిగే అన్ని రాష్ట్రాల్లోనూ సంక్షేమ పథకాలపై చర్చ జరిగే అవకాశం ఉంది. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బండి సంజయ్ ఉన్నంత కాలం ఆ పార్టీ తెలంగాణలో రెండవ స్థానంలో ఉందన్న విషయం అందరూ అంగీకరించాల్సిందే. మరి దురదృష్టం ఆ బిజెపి, అధిష్టానం ఉన్న పళంగా రాష్ట్ర అధ్యక్షునిగా బండి సంజయ్ స్థానంలో కిషన్ రెడ్డిని నియమించి తమ గొయ్యి తామే తవ్వుకున్నారు.అంతేవేగంగా ఆ పార్టీ గ్రాఫ్‌పడిపోయింది. ఇదే అదునుగా రేవంత్‌పార్టీని పరుగులెత్తించాడు. అటు బిజెపిని ఇటు టిఆర్‌యస్‌ను రెండింటినీ తొక్కుకెళ్లాడు. బిజెపి పతనానికి ఇంకా చాలా కారణాలే ఉన్నాయి. లిక్కర్‌స్కాంలో కవితను అరెస్టు చేయకపోవడం వెనుక బిజెపి పై ఓటర్లలో అనుమానాలు తలెత్తాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు అయ్యాయని రేవంత్ కూడా చెప్తుతూ రావడం వాస్తవానికి దగ్గర అనిపించాయి. దీనికి జోడీగా ఫామ్‌హౌస్‌లో కెసిఆర్ ఆడిన స్వాముల కథకూడా అటకెక్కించిన కెసిఆర్ బిజెపిలపై తిరిగి విమర్శలు చేయకపోవడం అందర్ని ఆశ్చర్యపరిచింది.వాళ్లిద్దరి మైత్రి బహుళ ప్రాచుర్యంలోకి తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ. వీటన్నింటి కారణంగా బిజెపి పరిస్థితి అత్యంత దయనీయమైన స్థితికి చేరుకొంది. అందుకే బెంగళూరులోలాగా మోడీరోడ్‌షో చేసినా, ఊరూరా తిరిగినా, చెడ్డా, స్మృతీ ఇరానీ, అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్ లాంటి బిజెపి హేమాహేమీలు తెలంగాణలో బలపం కట్టుకుని తిరిగినా ఆ పార్టీ చతికిలపడింది.కాంగ్రెస్ నాయకులు ముఖ్యంగా రేవంత్‌రెడ్డి, బట్టి విక్రమార్క మొదలగు వారి పాదయాత్రలు కూడా కాంగ్రెస్ విజయానికిఎంతో తోడ్పడ్డాయి.ఆరు గ్యారంటీలంటూ కాంగ్రెస్ పథకాలు కూడా జనం ఆమోదించారు.గ్యాస్ సిలిండర్ ధర రూ.500 మహిళలకు బస్సుల్లోఉచిత ప్రయాణం లాంటి పథకాలు మహిళల్ని ఎక్కువగా ఆకర్షించినట్లుఉన్నాయి. కాంగ్రెస్‌పార్టీ యాడ్ ఫిల్మ్స్ చాలా చక్కగా అందర్నీ ఆలోచించేలా ఉండి ఓటర్లను చైతన్యపరిచాయి. ఫలితాలు వెలువడ్డాయి. బిఆర్‌యస్ మరీ కృంగిపోకుండా,కాడె పడేయకుండా నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర వహించాల్సి ఉంటుంది.ఇకనైనా తమలోనిలోపాల్ని దిద్దుకొని ముందుకు నడవాలి. కాంగ్రెస్ కూడా ఎంతో బాధ్యతతో పాలన సాగించాలి. మేనిఫెస్టో సంపూర్ణంగా చిత్తశుద్ధితో అమలుపరచాలి. ఇందిర్మ రాజ్యం తెస్తామని బడుగుబలహీనవర్గాల్లో వారొక ఆశను రేకెత్తించారు.అదే ఇందిరమ్మ కాలంలో లాగానే నాయకులు ఒకరితో మరొకరు అంతర్గతంగా కుమ్ములాడుకోకూడదు.నిజమైన అవినీతిరహిత తెలంగాణ తెస్తామన్న రేవంత్‌రెడ్డి తనమాటకు కట్టుబడిపాలన సాగించాలి.దక్షిణాదిన దాదాపు కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడం జాతీయస్థాయిలో ఆపార్టీకి చాలాశుభసూచకం. ◆

# దేశభద్రతలో పౌర విమానయాన పాత్ర

రామకిష్టయ్య సంగనభట్ల

ప్రతి సంవత్సరం డిసెంబరు 7న ప్రపంచదేశాలన్నీ అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటాయి. ఈ రోజున ప్రపంచ దేశాల్లో పౌర విమానయాన రంగం విమాన రవాణా, ప్రపంచ అభివృద్ధిలో విమాన రంగం పాత్ర వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు జరుపుతారు. అయితే చాలా మందికి ఇలాంటి రోజు ఒకటి ఉంటుందని తెలియదు. ముఖ్యంగా భారత్ లాంటి వర్ధమాన దేశాల్లో పౌరవిమానయాన దినంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అంతంత మాత్రమే. విద్యార్థులు, ప్రజలకు ఈ రోజు చరిత్రలో ఉన్న ప్రాధాన్యం ఎందుకో తెలిసే అవకాశం ఉండడం లేదు. అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవాన్ని యేటా డిసెంబరు 7న ప్రపంచ వ్యాప్తంగా సామాజిక,ఆర్థికాభివృద్ధి కొరకు పౌరవిమానయానం ప్రాముఖ్యతను హైలైట్ చేయాలనే లక్ష్యంతో జరుపుకుంటారు. వాయు రవాణా భద్రత, సమర్థతను ప్రోత్సహించడానికి వాయు రవాణాలో అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ పాత్ర గురించి అవగాహన కల్పించడానికి అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం జరుపుకుంటారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ఇంటర్నేషనల్ ఫర్ ఏవియేషన్ సేఫ్టీ ప్రమాణాలను అభివృద్ధి చేసే బాధ్యత ఐక్యరాజ్యసమితిపై ఉంది.పౌర విమారామకిష్టయ్య సంగనభట్ల సహకారం, విమానయాన సంస్థ 1947 ఏప్రిల్ 4న ఏర్పాటైంది. దీని ప్రధాన కార్యాలయం కెనడాలో ఏర్పాటుచేశారు. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ కన్నా ముందు ఇంటర్నేషనల్




కమిషన్ ఫర్ ఎయిర్ నావిగేషన్ ఉండేది. దీని మొదటి సదస్సు 1903లో జర్మనీ దేశ రాజధాని బెర్లిన్‌లో జరిగిన రెండవ సదస్సులో 27 దేశాలు హాజరయ్యాయి. 1912లో లండన్‌లో జరిగిన మూడవ సదస్సులో విమానాల ఉపయోగం కోసం మొదటి రేడియో కాల్‌సైన్‌లను కేటాయించింది. 1944 డిసెంబరు 7న చికాగోలో జరిగిన సదస్సులో అంతర్జాతీయ పౌర విమానయాన ఒప్పందం కుదిరి, చికాగో సదస్సు ఒప్పందంపై 52 దేశాలు సంతకం చేశాయి. 26వ దేశం 1947 మార్చి 5న సదస్సును ఆమోదించింది. దీని ఫలితంగా పిఐసిఎఒ స్థానంలో 1947 ఏప్రిల్ 4న ఐసిఎఒ శాశ్వత సంస్థగా స్థాపించబడింది. 26దేశాలు ఈ సమావేశాన్ని ఆమోదించినప్పుడు శాశ్వత సంస్థ ఏర్పడుతుందనే ఒప్పందం ప్రకారం 1945 జూన్ 6న ఐసిఎఎన్ స్థానంలో పిఐసిఓఎఒ పని చేయడం ప్రారంభించింది. 50వ వార్షికోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ దినోత్సవాన్ని ప్రారంభించారు. వైమానిక భద్రత విషయంలో ఐసిఎఒ నాయకత్వ పాత్ర పోషిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా వైమానిక భద్రతను పెంపొందించడం ఈ సంస్థ పూర్తిస్థాయి లక్ష్యం. అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ ప్రపంచ వాతావరణ సంస్థ, ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ యూనియన్, యూనివర్సల్ పోస్టల్ యూనియన్, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ మారిటైమ్ ఆర్గనైజేషన్‌తోసహా ఇతర యుఎన్ సభ్యులతో కలిసి పనిచేస్తుంది.2020 నుండి 2023 వరకు ప్రపంచ పౌర విమానయాన రంగ అభివృద్ధికి సరికొత్త కల్పనను జోడించడం ప్రధాన థీమ్‌గా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ◆

# సమ్మిళిత ఆర్థికాభివృద్ధా? సంక్షేమ పథకాలా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

సంక్షేమపథకాలతోనే మేంమంత్రులు, ముఖ్యమంత్రులు,ప్రధాన మంత్రులు కూడా అయిపోతామంటే కుదరదని మన పాలకులు తెలుసుకుంటున్నారు. సంక్షేమ పథకాలు పేదలందరినీ కలుపుకొని పోలేవు అందరికీ అందవు అదే ఆర్థికాభివృద్ధి అయితే ఏదో ఒక రూపంలో పేదలు ఉద్యోగులు ప్రజలందరూ మమేకంకాగలరు. అప్పుడు ప్రభు త్వాలు దేశాభివృద్ధిని అభిలాషణీయ స్థాయిలో వృద్ధిని సాధిం చి పాలించవచ్చు. అలా లేని ప్రభుత్వాల బలహీనతలే వాటి పరాజయానికి కారణాలవుతున్నాయి. ఆర్థికాభివృద్ధిని సాధిం చేందుకు దానిని నడిపించేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఉండాలి. వారే ప్రభుత్వ ఉద్యోగులు. ప్రభుత్వ అదుపు ఆజ్ఞలలో పనిచేసే వారు భయం, భద్రతతో కూడా ఉండేవారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలవారు. కార్యనిర్వాహక దక్షత ఉన్న వారు.వాళ్లు లేకుండా నాయకులే పాలన సాగిస్తామంటే వారి సంక్షేమపథకాలే అలా మరల వారిని గెలిపించేస్తాయంటే అలా కుదరడం లేదు. ప్రజలకు తామే దేశాభివృద్ధిలో పాలు పంచుకుంటున్నామని ఉపాధి ఆదాయాలు అభివృద్ధి అంతా మేమే చేస్తున్నామని తల ఎత్తుకొని తిరిగే వ్యవస్థ ఉండాలి. తలదించుకొని ఉచితాలు పొందేవారు దేశం లో వాళ్లకి వారు ఎక్కడున్నారో తెలియదు ఏమి చేయాలో తెలియదు. అప్పుడప్పుడు పాలకులు కూడా పరాయజయం పొందాల్సిందే. తరచుగా ప్రభుత్వాలు మారుతుంటాయి. ఇటువంటి పరిస్థితులలో సంతులిత వృద్ధి లేదు సమ్మిళిత వృద్ధి లేదు నిరంతర వృద్ధి అసలే లేదు. ఎందుకంటే దేశా భివృద్ధి వ్యూహంలో అందరిపాత్ర లేదు.తెలంగాణలో ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన 9 సంవత్సరాలపైగా లక్షల కొలదీ లబ్ధిదారులు పథకాలు అనుభవించినా ఆ ప్రభుత్వం ఓడిపోయింది. 43.70 లక్షల పెన్షన్లు, 68.9 లక్షల మందికి రైతుబంధు పథకం, నాలుగు లక్షల మందికి గొర్రెల కుటుంబాలకు సహాయం 38,000 మందికి దళిత బంధు పథకం 1.20 లక్షల మందికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు ఇంత మంది లబ్ధి పొందినా ఇంకా ఎంతో మంది వాటిని పొందలేదని తెలుస్తుననది. వాళ్లు ఎవరికిడాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడుకుతెరువు ఎలా? అందుకే సంక్షేమ పథకాల ద్వారా అందరూ అభివృద్ధి పథంలో ఉండరు. అప్పుడు ప్రభుత్వాలు కూలిపోతాయి, దేశాభివృద్ధి ఒడిదుడుకులకు గురై సమాజం అస్తవ్యస్తమవుతుంది. శాంతి సౌఖ్యంతో సమాజం అభివృద్ధి జరగాలి దానికి కావాల్సిన ప్రభుత్వం యంత్రాంగం ఉండాలి. స్టేట్ సమర్థవంతంగా పని చేయాలి. అలాపని చేయాలంటే ప్రభుత్వాలు తమ యంత్రాంగాన్ని ఎప్పటికప్పుడు అభివృద్ధి పరచుకుంటూ ఉండాలి. ప్రభుత్వ యంత్రాంగం అంటే ముఖ్యంగా సివిల్ సర్వెంట్స్ టెక్నోకార్డ్స్ ఇంజినీర్స్ ప్రణాళికా నిపుణులు మొదలైనవారు. మన దేశంలో ఒక మిలియన్ జనాభాకు 1600మంది మాత్ర మే సివిల్ సర్వెంట్స్ ఉండగా అమెరికాలో 7500 మంది ఉన్నారు. జి20 దేశాలలో తక్కువగా సివిల్ సర్వెంట్స్ ఉన్న దేశం మనది. మొత్తం ఉద్యోగులలో మన దేశంలో ప్రభుత్వ రంగంలో ఉన్న ఉద్యోగస్తులు కేవలం5.77మాత్రమే ఇండోనేషియాలో అయితే 8.7 శాతం, చైనాలో 28 శాతం, ఫ్రాన్స్‌లో 20 శాతం, ఇరాక్‌లో 15 శాతం, అమెరికాలో 19 శాతం, ఇరాన్‌లో 37 శాతం, యునైటెడ్ కింగ్డమ్‌లో 24 శాతం ఇలా ప్రభుత్వ యంత్రాంగంలో పని చేసేవారు మన దేశంలో స్వలనపంగా ఉన్నారు. అదేవిధంగా డాక్టర్లు ఉపాధ్యాయులు పోలీస్ జడ్జెస్ టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్స్ ఇతర ప్రభుత్వ ఉద్యో గులు ఒక మిలియన్ జనాభాకు తక్కువ ఉద్యోగస్తులు ఉన్నది మన దేశంలోనే. ప్రభుత్వాలు దీనివలన నిస్సహాయతతో ఉండి ప్రైవేట్ సేవలను వాడుకోవడం జరుగుతున్నది. గత ఐదు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం 500 కోట్ల రూపాయలు కన్సల్టెనఈఅ్స సేవలపై ఖర్చుపెట్టింది. దీనికి కారణం ప్రభుత్వాల నిరుద్యోగులకు ఉద్యోగులకు ఇచ్చి పర్మనెంట్‌గా నియమించుకొని వారి సేవలను ఉపయోగించుకోలేనందున ఈ దుస్థితి ఏర్పడింది. ప్రభుత్వ ఉద్యోగస్తులు అంటూ ఉంటే ప్రభుత్వాలు బలంగా ఉండేవి. ఉదాహరణకు మన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్‌ఇండియాలో 7000మంది మాత్రమే ప్రొఫెషనల్ పని చేస్తుండగా యూఎస్ ఫెడరల్ రిజర్వ్ బ్యాంకులో 22000 మంది ప్రొఫెషనల్ తమ సేవలను అందిస్తున్నారు. అలాంటప్పుడే ప్రభుత్వాలు దేశాభివృద్ధిని ఎలా చేపట్టగలవు. ప్రజలకు ఉచితాలు ఇచ్చుకుంటూపోతే ఆర్థికాభివృద్ధి విధానాలను రూపొందించుకోకుండా తాము పాలకులమని భ్రమలో ఉంటే ప్రభుత్వాలు కుప్పకూలక ఏమవుతుంది? అంతేకాకుండా మనదేశంలో జిడిపిలో పనుల శాతం కానీ జిడిపిలో ప్రభుత్వవ్యయం శాతంగానీ అతితక్కువగా ఉన్నదేశంమనది. పన్నులు వసూలుచేయడంలోనో వైఫల్యం ఫలితంగా ప్రభుత్వాలు ప్రజా శ్రేయస్సురీత్యా ఆర్థిక కార్యక్రమాలు చేపట్ట లేక ఆర్థికాభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టలేకపోతున్న దేశం మనది.దీనికికారణం దేశంలో గుడ్ గవర్నెన్స్ లేకపోవడమే. గుడ్ గవర్నెన్స్ ఉండాలంటే ప్రభుత్వ యంత్రాంగం బలంగా ఉండాలి. దాని కోసం కావలసిన మేరకు ఉద్యోగ కల్పన జరగాలి. అన్ని రంగాలలో ఉద్యోగస్తులు పని చేయడం వలన తద్వారా అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలు భర్తీ చేయకుండా కొంతమంది సలహాదారులతో పాల కులే పాలించాలంటే ఇది ఏమీరాచరిక వ్యవస్థకాదు. ప్రజాస్వామ్యం లో పాలకులు ఎంతో ఉద్యోగస్తులు అంతే. ఇరువురు కలిసి సమాజాభివృద్ధికి పనిచేయాలి వీరిద్దరూ పరస్పర పూరకాలు. ప్రత్నామ్యాయం కాదు.పనిచేసేదిఉద్యోగస్తులు దిశానిర్దేశం చేసేది పాలకులు. ఇరువురు కలిస్తేనే సమాజ శ్రేయస్సును పెంపొందించుకోవచ్చు. అలా లేదంటే ఇటు ప్రభుత్వాలకు అటు ప్రజలకు సంక్షోభాలే. ◆

# రాజకీయ చతురత అలవడని రాహుల్!



## డైరీలో ప్రణబ్ ముఖర్జీ రాసిన విషయం ప్రసావించిన కుమార్తె

**న్యూఢిల్లీ,డిసెంబరు6:** రాహుల్ గాంధీ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండే వ్యక్తి రాజకీయాలపై ఆయన పరిణతి సాధించలేదని మాజీరాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారట. ఈ విషయాలను ఆయన కుమార్తె తన పుస్తకంలో ప్రస్తావించారు. గాంధీ-నెహ్రూ కుటుంబాల వారసుడిగా రాజకీయాల్లోకి అడుగు పెట్టిన రాహుల్‌గాంధీకి రాజకీయ చతురత మాత్రం అబ్బలేదని మాజీ రాష్ట్రపతి, కాంగ్రెస్ నేత ప్రణబ్ ముఖర్జీ అభిప్రాయపడ్డారని.ఇదే విషయాన్ని ఆయన కొన్నేళ్ల క్రిందట డైరీలో రాసుకున్నాడట.తన తండ్రి జీవితంపై రాసిన పుస్తకంలో ప్రణబ్ కుమార్తె శర్మిష్ఠ అంశాన్ని ప్రస్తావించారు. 'ఇన్ ప్రణబ్, మై ఫాదర్: ఏ డాటర్ రిమంబర్స్' పేరుతో శర్మిష్ఠ ఈ పుస్తకాన్ని రచించారు. బతికున్న రోజుల్లో తండ్రి చెప్పిన విషయాలు, ప్రణబ్ డైరీతో పాటు ఆయన రాజకీయ జీవితంపై అధ్యయనం చేసి ఆమె ఈ పుస్తకాన్ని రాశారు. అందులో నెహ్రూ-గాంధీ కుటుంబం పట్ల ఆయనకున్న వ్యక్తిగత ఆరాధన, రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు.. ఇలా పలు ఆసక్తికరమైన అంశాలను వివరించారు. రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు.. ఇలా పలు ఆసక్తికర అంశాలను వివరించారు. రాహుల్ గురించి ప్రణబ్ తన డైరీలో రాసుకున్న అభిప్రాయాలను కూడా పుస్తకంలో ప్రస్తావించారు. 'రాహుల్ చాలా మర్యాదగా ప్రవర్తిస్తారు. అనేక ప్రశ్నలు సంధిస్తారు. కానీ రాజకీయాల్లో ఆయన పరిణతి సాధించలేదు. 2013 జులైలో రాహుల్ ఓసారి మా ఇంటికి వచ్చారు. పార్టీ పునరుద్ధరణకు సంబంధించిన తన ప్రణాళికలను చెప్పారు. ఆయన సవాళ్లను ఎదర్కోగలరని అనిపించింది.

అయితే, ముందు కేబినెట్‌లో చేరి పాలనాపరమైన అంశాల్లో అనుభవం గడించాలని చెప్పా.కానీ నా సలహాను ఆయన వినిపించుకోలేదు' అని ప్రణబ్ నాటి సంగతులను తన డైరీలో రాసుకున్నారు. ఇక, 2013లో అప్పటి యూపిఎ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్స్ ప్రతులను రాహుల్ మీడియా ముందు చించివేసిన ఘటనను కూడా శర్మిష్ఠ ఈ పుస్తకంలో ప్రస్తావించారు. ఈ విషయం తెలియగానే ప్రణబ్‌ముఖర్జీ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారట. 'రాహుల్ అసలు ఏమనుకుంటున్నారు?ఆయన కేబినెట్ సభ్యుడు కాదు.కెబినెట్ నిర్ణయాన్ని బహిరంగంగా చించివేయడానికి ఆయనెవరు? ప్రధాని విదేశాల్లో ఉన్నారు. తన చర్యలు ప్రధానిపై, ప్రభుత్వంపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆయనకు తెలుసా?'అని ఆరోజు ప్రణబ్ ఆగ్రహించినట్లు శర్మిష్ఠ తన పుస్తకంలో పేర్కొన్నారు. ఈ ఘటన తర్వాత ప్రణబ్ తన డైరీలో..గాంధీ-నెహ్రూ కుటుంబాల అహంకారము రాహుల్‌కు వచ్చింది. కానీ వారి రాజకీయ చతురత ఆయనకు అబ్బలేదు అని రాసుకున్నారట. రాహుల్ అలా ఆర్డినెన్స్ పత్రాలను చించేయడంతోనే యూపీయే కూటమి మరింత పతనమైందని ప్రణబ్ అభిప్రాయపడ్డారు.'2014 ఎన్నికల్లో యూపిఎ ఓటమికి ఇది కూడా ఓ కారణమే. ప్రధానినే గౌరవించని వారికి ఎవరైనా ఎందుకు ఓటేస్తారు' అని ఆయన అప్పట్లో పార్టీకి తెలిపినట్లు శర్మిష్ఠ తన పుస్తకంలో పేర్కొన్నారు.జైలు శిక్షపై కింద తీర్పు ఇచ్చినప్పటికీ పై కోర్టులో అప్పీల్ చేయడానికి వీలుగా 'ఆటోమెటిక్ సస్పెన్షన్'నిబంధనల 3 నెలల వరకు అమల్లోకి రాకూడదని ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఉండేది. ఈ నిబంధన 10న సుప్రీం కోర్టు కొట్టేసింది. అయితే ప్రజా ప్రతినిధులు కేసులు ఎగువ కోర్టులో పెండింగ్‌లో ఉండగా వారిపై అనర్హత వేటు వేయడానికి వీల్లేదంటూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపిఎ ప్రభుత్వం 2013 సెప్టెంబరు 24న ఆర్డినెన్స్ జారీ చేసింది.జైలుశిక్ష నేతలపై తక్షణం అనర్హత వేటు పడకుండా చూసేందుకు ఈచర్య చేపట్టింది. దీనిపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత రావడంతో 2013 సెప్టెంబర్ 27న రాహుల్ విలేకర్ల సమావేశంలో ఆ ఆర్డినెన్స్ ప్రతులను చించేశారు.



## ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళల జాబితాలో
# నలుగురు భారతీయులు


**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** భారత్‌కుచెందిన అత్యంత శక్తివంతమైన మహిళల జాబితాలో ఈసారి నలుగురు ప్రముఖులు చేరారు. ఒకరు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తోపాటు మరో ముగ్గురు మహిళలను ఫోర్బ్స్ ఎంపికచేసింది. 64 ఏళ్ల సీతారామన్ బిజెపిలో సీనియర్‌నాయకురాలు. ఆర్థిక, కార్పొరేట్ వనయవహారాల మంత్రిగా ఉన్నారు. రక్షణమంత్రిగాకూడాపనిచేసారు. దేశంలో రెండో మహిళా కేంద్రమంత్రిగా ఆమె రికార్డుసాధించారు. ప్రస్తుతం ఆమె 32వర్యాంకులో ఉన్నారు. ఈమెతో పాటే మరో ముగ్గురు మహిళా పారిశ్రామికవేత్తలు, సిఇఒలు కూడా ఫోర్బ్స్‌కు ఎంపికయ్యారు. వీరిలో ఒకరు యువ పారిశ్రామికవేత్త హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్మన్ అయిన రోష్నీనాడార్ మల్హోత్రా. బిలియనీర్ పారిశ్రామికవేత్తగా ఉన్న రోష్నీ దేశంలో మొదటిసారి ఒక ఐటి కంపెనీని పర్యవేక్షిస్తున్న మహిళాగా వచ్చారు. ప్రపంచంలోనిశక్తివంతమైన మహిళల్లో 54వస్థాయిలో ఉన్నారు. ప్రస్తుతం ఆమె 60వ స్థానంలో ఉన్నట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రస్తుత ఛైర్‌పర్సన్ 60ఏళ్ల సోమా మండల్‌ను కూడా ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళలజాబితాలో చేర్చింది. భువనేశ్వర్‌లో జన్మించిన ఆమె విద్యుత్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రురాలు. 35 ఏళ్లపాటు అనుభవం ఉంది. నాల్కోలో కెరీర్‌ప్రారంభించి ఆ తర్వాత సెయిల్‌కు వచ్చారు. సెయిల్‌లో ఉత్తమ డైరెక్టర్, ఛైర్మన్‌గా కూడా ఆమెకు గుర్తింపు లభించింది. అలాగే శక్తివంతమైన మహిళల జాబితాలో 70 ఏళ్ల కిరణ్‌మజుందార్‌షా కూడా నిలిచారు. బయోకాన్ లిమిటెడ్, బయోకాన్ బయోలాజిక్స్ అధినేతగా ఆమె సుపరిచితురాలు. బెంగళూరు ఐఐఎంకు ఛైర్‌పర్సన్‌గా కూడా వ్యవహరించారు. శాస్త్రీయ పరిశోధనలు, రసాయన శాస్త్రంలో ఆమె చేసిన కృషికిగాను ఆమెకు ఆత్మర్ గోల్డ్‌మెడల్ లభించింది. ప్రస్తుతం ఫోర్బ్స్ ఆమెను అత్యంత శక్తివంతమైన మహిళగా 70వ ర్యాంకులో ఉన్నారు.

# దేశాన్ని ఏడిపిస్తూ..తాను కన్నీళ్లు పెట్టుకున్న కిమ్..



**ప్యాంగ్యాంగ్, డిసెంబరు 6:** ఉత్తరకొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ కర్కశత్వం గురించి ప్రపంచానికి తెలుసు. కఠినమైన ఆంక్షలతో దేశ ప్రజలను తన అదుపాజ్ఞల్లో ఉంచుకున్న నియంత ఆయన. అలాంటి వ్యక్తి ఇప్పుడు దేశ ప్రజల ముందు కంటతడి పెట్టుకున్నారు. దయచేసి ఎక్కువ మంది పిల్లల్ని కనాలని తల్లులకు చెబుతూ కన్నీళ్లు కార్చారు. ఉత్తరకొరియాలో గత కొంత కాలంగా జననాల రేటు క్షీణిస్తుండడంతో ఇటీవల దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో తల్లుల కోసం ప్రత్యేకంగా ఓ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో అధ్యక్షుడు కిమ్ మాట్లాడుతూ, 'జననాల రేటు క్షీణతను నిరోధించడం, పిల్లలకు సరైన సంరక్షణ అందించడం మన బాధ్యత. ఇందుకోసం మా ప్రభుత్వం తల్లులతో కలిసి పనిచేయాలని కోరుకుంటోంది' అని తెలిపారు. దేశంలోని తల్లులంతా మరింత ఎక్కువ మంది పిల్లల్ని కనాలని చెబుతూ కిమ్ కన్నీళ్లు పెట్టుకున్నారు. ఆయనప్రసంగం వినగానే సభలో మహిళలు కూడా భావోద్వేగానికి గురైనట్లు తెలుస్తోంది. ప్రసంగం మధ్యలో కిమ్ కన్నీళ్లు తుడుచుకుంటున్న విడియోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

అయితే గత కొన్నేళ్లుగా ఉత్తర కొరియా ఆర్థిక సంక్షోభంతో అల్లాడిపోతోంది. కరోనా వెలుగుచూసిన నాటి నుంచి కిమ్ తమ దేశ సరిహద్దులను మూసివేశారు. ప్రపంచంతో చాలా వరకు ఎలాంటి సంబంధాలు కొనసాగించడం లేదు. దీంతో వ్యాపార, వాణిజ్యాలు సాగక ఆర్థిక ఆర్థిక సంక్షోభం నెలకొంది. అక్కడ చాలా మంది తిండి, కనీస అవసరాలు తీరక పేదరికంలో మగ్గుతున్నట్లు గతంలో పలు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇలాంటి సమయంలో మరింత ఎక్కువ మంది పిల్లల్ని కనాలంటూ తల్లులకు కిమ్ సూచించడం విశేషం. ఇదిలా ఉండగా, కిమ్ పాలనతో కఠిన శిక్షల గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. చిన్నచిన్న కారణాలకే అక్కడ మరణ శిక్షలు విధిస్తుంటారు. గతంలో దక్షిణ కొరియాకు చెందిన విడియోలు చూశాడని ఓ వ్యక్తిని బహిరంగంగా చంపేశారు. ఇలాంటి సంఘటలెన్నో అక్కడ చోటు చేసుకున్నాయి. ఇలాంటి కఠిన ఆంక్షలతో ఉత్తరకొరియా ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల ఓ యువకుడు తన కుటుంబంతో కలిసి రహస్యంగా ఉత్తరకొరియా నుంచి పారిపోయినట్లు కొన్ని కథనాలు వెల్లడించాయి. దీంతో ఇప్పుడా కుటుంబం కోసం కమ్ యంత్రాంగం తీవ్రంగా గాలిస్తున్నట్లు తెలుస్తోంది.



## అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేయకపోతే నేనూ చేయనేమో: బైడెన్

**వాషింగ్‌టన్,డిసెంబరు6:** 2024లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో విజయం కోసం ఇప్పటికే ప్రస్తుతం మాజీ అధ్యక్షులు బైడెన్, ట్రంప్ రంగంలోకి దిగారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ప్రస్తుత అధ్యక్షుడు జోబైడైన్ ప్రచారం కోసం నిధులు సేకరిస్తున్నారు. ఈ క్రమంలో బోస్టన్‌లో జరిగిన కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌ను ఉద్దేశించి విమర్శలు చేశారు. ట్రంప్ మరోసారి అధ్యక్షపదవి కోసం పోటీలో తాను కూడా పోటీ చేయకపోవచ్చుని వ్యాఖ్యానించారు.ట్రంప్ పోటీలో లేకపోతే నేను పోటీచేస్తానో లేదో కచ్చితంగా తెలియదు. కానీ ఈ దేశం కోసం మాత్రం గెలవనివ్వం' అని బైడెన్ అన్నారు. ప్రస్తుత, మాజీ అధ్యక్షుడు అయిన బైడెన్, ట్రంప్ ..తాము ఎన్నికల బరిలో ఉన్నామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే .. ఇప్పటికే అంత్యంత వృద్ధులుగా నిలిచిన బైడెన్‌కు మరోసారి అవకాశం ఇస్తారా అన్నదానిపై భిన్నాభిప్రాయాలుఉన్నాయి. బైడెన్ వయసు అంశం ప్రధానం కానుంది. 2024 అధ్యక్ష ఎన్నికల్లో మరోసారి ట్రంప్ గెలిస్తే.. అమెరికాలో నిరంకుశ పాలనలోకి వెళ్లేప్రమాదం ఉందని ఆయన ప్రత్యర్థులు విమర్శలుచేస్తున్నారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ .. నేను మరోసారి అమెరికా అధ్యక్షుడు ఎన్నికైతే.. నియంతగా మారను. కానీ ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజు మాత్రం నియంతగా ఉంటాను అని వ్యాఖ్యానించారు.

## పార్లమెంటుపై దాడిచేస్తానన్న 'పన్నూ'
### ప్రాంగణంవద్ద భారీ భద్రతా ఏర్పాట్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి హద్దుదాటి వ్యాఖ్యలు చేశాడు.ఖలిస్తానీ ఉగ్రవాది,నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ మరోసారి భారత్‌పై బెదిరింపులకు పాల్పడ్డాడు. పార్లమెంట్‌పై దాడి చేస్తామంటూ అతడు విడుదల చేసిన వీడియో కలకలం సృష్టిస్తోంది. దీంతో ఢిల్లీలో అలర్ట్ ప్రకటించారు. ప్రస్తుతం పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరుగుతున్నాయి. డిసెంబర్ నాలుగున మొదలైన ఈ సమావేశాలు డిసెంబర్22 వరకు కొనసాగుతాయి. ఈ క్రమంలో డిసెంబర్ 13 లోగా పార్లమెంట్‌పై దాడికి పాల్పడతామని పన్నూ చేసిన బెదిరింపులను.. భద్రతా సంస్థలు సీరియస్‌గా తీసుకున్నాయి. పార్లమెంట్ ప్రాంగణం భద్రతను కట్టుదిట్టం చేశాం. సమావేశాలు జరుగుతున్నప్పుడు.. మేం అత్యంత అప్రమత్తంగా ఉంటాం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను అనుమతించం. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని భద్రతాధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు.

అలాగే ఢిల్లీవ్యాప్తంగా కూడా భద్రతను పెంచినట్లు తెలిపారు. సరిగ్గా డిసెంబర్ 13నే 2001లో పార్లమెంట్‌పై దాడి జరిగింది. ఆదాడికి సూత్రధారి అయిన పన్నూ ప్రస్తుతం విడుదల చేసిన వీడియో దర్శనమిచ్చింది. తనను చంపేందుకు భారతదేశ ఏజెన్సీయే కుట్రచేశాయని, దానికి ప్రతిస్పందనగా ఈ దాడి ఉంటుందని బెదిరించాడు.

## పార్ట్‌టైం జాబ్ మోసాలు.. 100కిపైగా వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం



**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** వ్యవస్థీకృత అక్రమ పెట్టుబడులు, టాస్క్-ఆధారిత పార్ట్‌టైం జాబ్ మోసాలను అరికట్టేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుంది. ఈ తరహా మోసాలకు కారణమవుతున్న వెబ్‌సైట్లపై కొరడా ఝుళిపించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సిఫార్సుల మేరకు దాదాపు 100కు పైగా వెబ్‌సైట్లను కేంద్ర ఐటి శాఖ బ్లాక చేసింది. ఈ మేరకు బుధవారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. వ్యవస్థీకృతంగా మోసపూరిత పెట్టుబడులు, పార్ట్‌టైం ఉద్యోగాల పేరుతో జరుగుతున్న ఆన్‌లైన్ నేరాలపై కేంద్ర హోం శాఖకు చెందిన ఇండియన్ సైబర్‌క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ విభాగం ఇటీవల పరిశీలన చేపట్టింది. ఇందులో భాగంగానే ఈ తరహా మోసాలు జరుగుతున్న కొన్ని వెబ్‌సైట్లను గుర్తించి వాటిని తక్షణమే బ్లాక్ చేయాలని ఐటి శాఖకు సిఫార్సు చేసింది. ఈ క్రమంలోనే కేంద్ర ఐటి శాఖ తమ ప్రత్యేక అధికారాలతో 100కిపైగా వెబ్‌సైట్లపై నిషేధం విధించింది. ఆర్థిక నేరాలను ప్రోత్సహిస్తున్న ఈ వెబ్‌సైట్‌లను విదేశీ వ్యక్తులు నిర్వహిస్తున్నట్లు ఐటిశాఖ తమ ప్రకటనలో వెల్లడించింది.

డిజిటల్ ప్రకటనలు, చాటన మెసెంజర్స్, రెంటెడ్ అకౌంట్లను వినియోగించి వీరు తమ కార్యకలాపాలను సాగిస్తున్నట్లు తెలిపింది. ఇలా ఆర్థిక మోసాల నుంచి వచ్చిన సొమ్మును క్రిప్టో కరెన్సీలు, విదేశీ ఎటిఎం కార్డులు, ఇంటర్నేషనల్ ఫిన్‌టెక్ కంపెనీల సాయంతో మనీలాండరింగ్ చేస్తున్నారని తాము గుర్తించినట్లు ఐటిశాఖ పేర్కొంది. అయితే ఈ వెబ్‌సైట్ల వివరాలను కేంద్రం వెల్లడించలేదు. ఇటీవల మహాదేశ్ బెట్టింగ్ యాప్ వివాదం నేపథ్యంలో అక్రమంగా బెట్టింగ్‌కు పాల్పడే 22 యాప్‌లు, వెబ్‌సైట్లపై కేంద్రం నిషేధం విధించిన విషయం విదితమే. వాటిలో మహదేవ్, రెడ్డీ అన్న ప్రెస్టోప్రో వంటి యాప్‌లు ఉన్నాయి.

# అణిచివేతకు గురైనవారికోసమే జమ్ముకాశ్మీర్ బిల్లులు




## లోక్‌సభలో హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** జమ్ముకాశ్మీర్‌లో గడచిన 70 ఏళ్లుగా అణిచివేతకు గురయినవారి హక్కుల పరిరక్షణకోసమే ప్రభుత్వం నేడు కొత్త బిల్లులు తెచ్చిందని, వీటిద్వారా అణిచివేతకు గురయిన ప్రజలు, నిరాశ్రయులయిన వారికి చట్టసభల్లో తమ వాణి వినిపించుకునే అవకాశం కలుగుతున్నదన్నారు. జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ సవరణ బిల్లు, జమ్ముకాశ్మీర్ పునర్విభజన చట్టంపై చర్చను ప్రారంభించిన హోంమంత్రి అమిత్‌షా ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో కృషిజరుగుతున్నదన్నారు. వోటుబ్యాంకు రాజకీయాలతో నిమిత్తం లేకుండా ఉగ్రవాదం కట్టడికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. కాశ్మీరీ పండిట్లు ఇకపై కాశ్మీర్ లోయను విడిచివెళ్లే అవసరం రాబోదని అన్నారు. ఉగ్రవాదం కారణంగా కాశ్మీర్‌ను వీడి వెళ్లిపోతున్న ప్రజలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని అన్నారు. 70ఏళ్లుగా అణిచివేతకు గురయినవారి స్వేచ్ఛకోసమే ఈ బిల్లులు ప్రవేశపెట్టామని హోం మంత్రి చెప్పారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం గురించి కాంగ్రెస్ మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవాచేసారు. దేశంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధిని విస్మరించిన పార్టీఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని విమర్శించారు. ప్రధానినరేంద్రమోడీ నిరుపేద కుటుంబంనుంచే వచ్చారని, ఇపుడు ప్రధాన మంత్రి అయానయరని, ఆయనకు నిరుపేదలు, వెనుకబడిన వర్గాల బాధలు క్షుణ్ణంగా తెలుసునని అన్నారు. సమగ్ర చర్చల అనంతరం ఈ రెండుబిల్లులను లోక్‌సభలో ఆమోదించారు. జమ్ముకాశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా ఇద్దరు కాశ్మీరీ వలసకుటుంబాలకు చెందిన వారిని, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌నుంచి ఒకరిని చట్టసభలకు నామినేట్‌చేసేందుకు వీలవుతుంది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, నియామకాలకోసం నిర్దిష్టమైన తెగలకు సంబంధించి భావసారూపనయతలను మార్చేందుకు జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ సవరణ బిల్లును ఆమోదించారు. ఆరుగంటలపాటు చర్చ జరిగిన తర్వాత ఈ బిల్లులు ఆమోదం పొందాయి. కాగా జమ్ముకాశ్మీర్‌లో మొత్తం 83 నియోజకవర్గాలుంటే ఈ బిల్లులో 90కి పెంచాలని నిర్ణయించారు. కాశ్మీర్ డివిజన్‌లో 46, జమ్ముడివిజన్‌లో 37స్థానాలు ఉండేవి. తాజా బిల్లులోకశ్మీర్ డివిజన్‌లో 47, జమ్ముడివిజన్‌లో 43కు పెంచినట్లు అమిత్‌షా వెల్లడించారు. ఆక్రమిత కాశ్మీర్ మనదేశంలోభాగమేనని అందుకే అక్కడ కూడా 24 స్థానాలను రిజర్వుచేసామన్నారు.

## పాక్‌లో ఆగని ఉగ్రవాదుల హత్యలు
### హాఫీజ్ సయీద్ అనుచరుడి కాల్చివేత

**ఇస్లామాబాద్, డిసెంబరు 6:** వరుసగా జరుగుతున్న హత్యలతో పాకిస్థాన్ ఉగ్రవాదులకు కంటి మీద కునుకులేకుండా పోయింది. గత కొంత కాలంగా కీలక ఉగ్రనేతలు గుర్తుతెలియని వ్యక్తుల చేతుల్లో హతమవుతున్నారు. తాజాగా లష్కరే తోయిబా చీఫ్ హాఫీజ్ సయీద్ అనుచరుడిని కొందరు వ్యక్తులు కాల్చిచంపారు. కరాచీలో డిసెంబరు 2వ తేదీ అర్ధరాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. సయీద్ అనుచరుడు హంజ్లా అద్నన్ తన ఇంటి బయట ఉండగా, కొందరు వ్యక్తులు కాల్పులు జరిపినట్లు పలు మీడియా కథనాలు వెల్లడించాయి. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అద్నర్‌ను పాక్ ఆర్మీ రహస్యంగా ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. అక్కడ చికిత్స పొందుతూ అద్నన్ మంగళవారం చనిపోయినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. 2015లో జమ్మూకశ్మీర్‌లోని ఉదంపుర్‌లో బిఎస్‌ఎఫ్ సిబ్బంది కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడికి అద్నన్ సూత్రధారి. ఆ ఘటనలో ఇద్దరు బిఎస్‌ఎఫ్ జవాన్లు అమరులవ్వగా, మరో 13 మంది గాయపడ్డారు. ఇక 2016లో కశ్మీర్‌లోని పాంపోర్ ప్రాంతంలో సిఆర్పీఎఫ్ కాన్వాయ్‌పై జరిగిన ఉగ్రదాడిలోనూ ఇతడు కీలక పాత్ర పోషించాడు. ఈ ఘటనలో 8 మంది సిఆర్పీఎఫ్ జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలపై భారత ఎన్ఐఎ దర్యాప్తు జరుపుతోంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అద్నన్ తన కార్యకలాపాలు సాగించేవాడని, భారత్‌లోకి ముష్కరులను పంపిస్తూ దాడులు చేయించాడని నిఘా వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా, పాక్‌లో గత కొన్ని నెలలుగా వరుసగా కీలక ఉగ్రవాదులు హతమవుతున్నారు. ఈ వరుస హత్యలతో లష్కరే తోయిబాతో పాటు జైషే మహమ్మద్‌కు కూడా భారీ దెబ్బలు తగిలాయి. ఈ ముఠా అధినేతల దగ్గరి అనుచరులు, టాప్ కమాండర్లను గుర్తుతెలియని వ్యక్తులు కాల్చి చంపుతున్నారు. దీంతో ఈ ఉగ్రమూకలకు భయం పట్టుకుంది. చాలా మంది రహస్య ప్రదేశాల్లో దాక్కుంటున్నట్లు తెలుస్తోంది.

# దాడులకు ముందు భారీగా షార్ట్‌సెల్లింగ్..



## రూ.కోట్లు సంపాదించిన ఇన్వెస్టర్లు!

**హమాస్,డిసెంబరు6:** ఇజ్రాయెల్‌పై అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు చేసిన మెరుపుదాడి భీకరయుద్ధానికి దారితీసింది. ఈక్రమంలో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది.హమాస్ దాడి సమాచారం ముందే తెలిసినా కొందరు ఇన్వెస్టర్లు ఐదు రోజుల ముందు ఇజ్రాయెల్ కంపెనీ షెర్లను భారీగా కొనుగోలుచేశారట. అనంతరం వీటిద్వారా కోట్లను సంపాదించినట్లు సమాచారం. వీరిలో మిలిటెంట్లు కూడా ఉండవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి.'ట్రెండింగ్ ఆన్ టెర్రర్' పేరుతో అమెరికా నిపుణులు చేసిన పరిశోధన నివేదికతో ఇజ్రాయెల్ అధికారులు దర్యాప్తు మొదలు పెట్టారు.హమాస్‌దాడులకు ఇజ్రాయెల్ స్టాక్ మార్కెట్‌ల తీరుపై ట్రెండింగ్ ఆన్ టెర్రర్ పేరుతో అమెరికా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాబర్ట్ జాక్సన్ జూనియర్,కొలంబియా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ రాబర్ట్‌జాక్సన్ జూనియర్, కొలంబియా యూనివర్సిటీకి చెందిన జోషువా మిట్‌సన అధ్యయనం చేశారు. వీటికిసంబంధించిన తాజా నివేదికను పరిశీలనకు ఉంచారు. ఇజ్రాయెల్ ఎక్స్చేంజ్ ట్రేడ్ ఫండ్ పరిశీలిస్తే సాధారణంగా రోజుకు ఏడువేల షెర్లు తగ్గిపోతాయని.. కానీ, అక్టోబర్ 2న మాత్రం ఈసంఖ్య ఏకంగా 2.27 లక్షలకు చేరినట్లు గుర్తించారు. ఈ తరహా షార్ట్ సెల్లింగ్ ఆర్థికంగా, గణాంకపరంగా అసాధరణమైనవిగా పేర్కొన్నారు. అమెరికా, టెల్ అవీవ్ స్టాక్ ఏక్స్చేంజీల్లో నిర్దిష్ట ఇజ్రాయెల్ కంపెనీలనుంచి ఈ కొనుగోళ్లు కనిపించాయని అమెరికా పరిశోధకులు వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై దాడి జరిగే ముందు రోజుకూడా టెల్ అవీవ్ స్టాక్ మార్కెట్లో ఈ తరహా విక్రయాలు భారీగా పెరిగాయని అన్నారు.హమాస్ మిలిటెంట్లకు దీన్ని ఆపాదించడం ఊహానిజమైతే అయినప్పటికీ..అలా జరగడానికి విస్తృత అవకాశాలూ ఉన్నాయన్నారు. దాడి గురించి ముందుస్తుగా తెలిసినవారే ఇలా చేసిఉండవచ్చనే అనుమానం వ్యక్తం చేశారు. మరోవైపు నిధుల సమీకరణ విషయంలో హమాస్ మిలిటెంట్లతో పాటు పాలస్తీనా అనుకూల ఉగ్రవాద సంస్థల క్రిప్టోకరెన్సీ వాడకాన్ని తాజా నివేదిక ప్రస్తావించింది. ఆగస్టు 2021 నుంచి జూన్ 2023 మధ్యకాలంలో పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్,హెజ్‌బోల్లా కలిపి 134 మిలియన్ డాలర్లుకు పైగా విలువ క్రిప్టోకరెన్సీలను తీసుకున్నారని తెలిపింది.వీరిలో హమాస్ ఉగ్రవాదులే 41 మిలియన్ డాలర్లు విలువైన క్రిప్టో కరెన్సీ సొంతం చేసుకున్నట్లు వెల్లడించింది.



## చెన్నైలో మింగ్‌చౌ తుపానుకు 17 మంది మృతి

**చెన్నై, డిసెంబరు 6:** మింగ్‌చౌ తుపానుకారణంగా చెన్నై నగరంలో మొత్తం 17 మంది వరకూ చనిపోయారు. వీరిలో ఐదుగురిని ఇప్పటికీ గుర్తించాల్సి ఉంది. మరో ఆరుగురు కొట్టుకునిపోగా వారిలో ఒకరు ఐసిఎఫ్ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్‌గా గుర్తించారు. కిల్‌పాక్‌లో ఆతడు వరదనీటిలో కొట్టుకునిపోయాడు. రుక్మాంగధన్ పోలీస్ క్వార్టర్‌లోని తన ఇంటికి తిరిగి వస్తుండగా కిల్పాక్ వద్ద అదుపు తప్పి వరదనీటిలో పడిపోయాడు. ఆస్పిరన్ గార్డెన్ కాలనీ వద్ద పక్కనే నడుస్తుండగానే ఈసంఘటన జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని గుర్తించి స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకు పంపించారు. ఇక్కడికి ఐదు పర్లాంగులదూరంలో ఉన్న రోడ్డు జంక్షన్‌లో మరో ఇద్దరిని కూడా వెలికితీసే పనులు చేపట్టారు. ఆజంక్షన్ సమీపంలో తవ్విన రోడ్డులో వారు పడిపోయారు. అక్కడికి సమీపంలోనే కంటైనర్‌ను ఉంచారు.

నిర్మాణ రంగ కార్మికులు ఈ కంటైనర్‌లో ఉంటున్నారు. వారిలో ముగ్గురిని రక్షించారు. చెన్నై నగరంలో ఇలా కొట్టుకునిపోయినవారి ఆచూకీని గుర్తిం చేందుకు పోలీసులు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టారు. సినీ నటులు ఆమీర్‌ఖాన్, విష్ణువిశాల్ వంటి వారినికూడా ఈ సహాయక చర్యల్లో రక్షించారు. మరోపక్క ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది సహాయక కార్యక్రమాల్లో తలమునకలయి ఉన్నారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో పడవల్లో వెళ్లి పనులు చేపడుతున్నారు.

# రైతులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలి



## - తక్షణ సాయంగా ఎకరాకు రూ.20వేలు ఇవ్వాలి: పవన్‌కళ్యాణ్

**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మిగ్‌జామ్ తుఫాన్ తీవ్రతతో రాష్ట్రం అతలా కుతలమై ప్రజానీకం ఇక్కట్ల పాలవుతున్నారని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. తుఫాన్ సహాయక శిబిరాల్లో ఏర్పాట్లపై బాధితులు అసంతృప్తితో ఉన్నారన్నారు.. ఆహారం,మందులు అందిం చటంలో ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికార యంత్రాంగానికి ఆయన విజ్ఞప్తి చేశారు.. రాష్ట్రంలో రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, లక్షల ఎకరాల్లో వరి పంట దెబ్బతిన్నట్టు సమాచారం అందుతోందని తెలిపారు. ఉమ్మడి గుంటూరు,. కృష్ణా, ఉభయ గోదావరి , విజయనగరం జిల్లాల్లో వరి సాగుచేసిన రైతులు కన్నీళ్లతో ఉన్నారన్నారు.. చాలాచోట్ల కోతల దశకు చేరిందని, కోసిన పంట కావచ్చు, పొలాల్లో ఉన్న పంట కావచ్చు తడిసిపోయిందన్నారు. ఇపుడు అదనంగా ఎకరాకు రూ.10వేలు ఖర్చువస్తుందని రైతులు ఆవేదన చెందటం తమ పార్టీ దృష్టికి వచ్చిందన్నారు.. ప్రభుత్వం తక్షణ సాయంగా ఎకరాకు రూ.20వేలు అందించాలన్నారు.. అలాగే రాయలసీమ జిల్లాలో ఉద్యాన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, అరటి, బొప్పాయి చెట్లు నేలకొరిగాయన్నారు. వీటితోపాటు పొగాకు, మినప, శెనగ, మిర్చి తదితర పంటలు దెబ్బతిన్నాయన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ, ఉద్యాన పంటలకు రూ.7 వేలకోట్ల వరకు నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా తెలుస్తోందన్నారు.. పంట నష్టాన్ని గణించటంలో వాస్తవికతను ప్రతిబింభించాలన్నారు. కరవు మండలాలను గుర్తించే విషయంలోరైతులకు అన్యాయం చేయటమే అవుతోందన్నారు.. ప్రభుత్వం మానవతా దృక్పథంతో రైతులను ఆదుకునే విధంగా చర్యలు ఉండాలన్నారు.. ఈ ప్రభుత్వం రైతులకు పంటల బీమా విషయంలోన నిర్లక్ష్యం వహించిందన్నారు. దీనికి బాధ్యత వహిస్తూ పూర్తి నష్టాన్ని ప్రభుత్వమే భర్తీచేయాలని పవన్‌కళ్యాణ్ డిమాండ్ చేశారు.

# నీట మునిగిన ధాన్యంతో అన్నదాతకు కన్నీరు

## - ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల వేడుకోలు

## - పంట నష్టం అంచనాల్లో నిమగ్నమైన అధికారులు



ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలో నీట మునిగిన ధాన్యాన్ని సేకరిస్తున్న రైతులు

**ప్రభాతవార్త ప్రతినిధి-ఏలూరు :** అకాల వర్షం రైతుల కంట కన్నీటిని మిగిల్చింది. ఎన్నో ఆశలతో మాసూళ్ళు పోసిన ధాన్యాన్ని, కళ్ళాల్లో, పనలపై వున్న ధాన్యాన్ని చూసుకుని పంట చేతికందిందనే ఆనందం తీరకుండానే తుఫాను రూపంలో ప్రకృతి కన్నెర్ర చేసి అన్నదాతకు ఆక్రంధనను మిగిల్చింది. వేలాది ఎకరాలు నీట మునిగి చేతికొచ్చిన ధాన్యం మొక్క మొలిచే స్థితికి చేరుకుంది. దీంతో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఏలూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఇప్పటికే కళ్ళాల్లో వున్న ధాన్యంలో తేమ శాతం అధికంగా వుందనే కారణంతో ఆర్‌బికె కేంద్రాల్లో గిట్టుబాటు ధరకు రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయలేదనే విమర్శలను ఇంకా మర్చిపోకుండానే భానుడు తనప్రతాపాన్ని చూపించి రైతులను నిలువునా ముంచాడు. ఇప్పటికే గత రెండు రోజులుగా ధాన్యం నీటిలో నానుతూ వుండటంతో అవి మొలకలు వచ్చి పంట నష్టపోతామని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఈ నెల 3,4,5 తేదీల్లో ఏలూరు జిల్లాలో భారీ నుండి అతిభారీ వర్షాలు కురవడంతో వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న, మిరప, కంది, పొగాకు పంటలు నీట మునిగాయి. అయితే మిచాంగ్ తుఫాను తీరం దాటడంతో 6వ తేదీ వర్షం తెరుపు ఇవ్వడంతో కళ్ళాలో వుండి మోకాల్లోతు నీట మునిగిన ధాన్యాన్ని, పంట పొలాల్లో మాసూళ్ళు పోసుకుని ఆరబెట్టిన ధాన్యాన్ని వర్షపు నీటి నుండి సేకరించే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. అనేక ప్రాంతాల్లో కోతల దశలో వున్న వరి పొలాలు పూర్తిగా నెలకొరగడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో పనలు మీద వున్న వరి పంట నీటి పాలైంది. ఉంగుటూరు మండలం, దెందులూరు మండలాల్లో కోతలు పూర్తయ్యి కళ్ళాలు, మాసూళ్ళు పోసిన ధాన్యం పూర్తిగా నీట మునిగడంతో జిల్లాధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా ప్రాంతాల్లో కలియతిరిగి రైతులను ఓదార్చారు. పెదపాడు, పెదవేగి మండలాల్లో కోతకు సిద్దంగా వున్న వరి చేలు పూర్తిగా నేలకొరగడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చింతలపూడి మండలంలో వేలాది ఎకరాల్లో మాసూళ్ళు పోసిన ధాన్యం నాలుగు అడుగుల మేర వర్షపు నీటిలో మునిగిపోవడంతో ఆ ధాన్యాన్ని జెసిబిల సహాయంతో ట్రాక్టర్‌పై తరలించారు. అదే విధంగా నూజివీడు, జంగారెడ్డిగూడెం మండలాల్లో చేతికందుతున్న పొగాకు పంట నేలమట్టమైంది. త్వరలో పొగాకు ఆకులు కోతలు కోసేందుకు సిద్ధమవుతున్న రైతుల ఆశలపై ప్రకృతి నీళ్ళు చల్లింది. తుఫాను ప్రభావంతో చాట్రాయి, పెదవేగి, లింగపాలెం, చింతలపూడి, కుక్కునూరు మండలాల్లో చేతికందిన మొక్కజొన్న, మిర్చిపంటలు ధ్వంసమయ్యాయి. నీటి మునిగిన ధాన్యం రైసు మిల్లులకు తరలించేందుకు త్వరితగతిన అవసరమైన గోనె సంచులు, టార్పాలిన్‌లను అందించడంతో పాటు వాహనాలను సమకూర్చి కూలీలను అందుబాటులో వుంచాలని రైతులు కోరుతున్నారు. అదే విధంగా ఆర్‌భికె కేంద్రాల్లో తేమశాతాన్ని సాకుగా చూసి ధాన్యం కొనుగోలులో జాప్యం చేయవద్దని రైతులు తమ గోడు వెళ్ళబోసుకుంటున్నారు. కాగా రైతుల వద్ద ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ లావణ్య వేణిలు ప్రకటించారు. మరోవైపు ఏలూరు జిల్లాలో నీట మునిగిన వరి చేలు, ధాన్యం, మొక్కజొన్న, మిరప, అరటి, కంది, పొగాకు పంటలను పరిశీలించేందుకు రైతు సంఘం నాయకులతో పాటు అధికార వైకాపా, ప్రతిపక్ష టిడిపి నేతలు క్యూ కడుతున్నారు. అధికార వైకాపా నేతలు రైతులు అధైర్య పడవద్దని, చివరి ధాన్యపు గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు చెబుతుండగా ప్రతిపక్ష టిడిపి నేతలు ప్రభుత్వ వైఫల్యం వల్లే రైతులు పంట నష్టపోవాల్సి వచ్చిందని విమర్శలు గుప్పిస్తున్నారు. ఆర్‌బికె కేంద్రాల్లో తేమ శాతం అధికంగా వుందని ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించిన కారణంగానే మిచాంగ్ తుఫాను ప్రభావానికి గురై రైతులు తీవ్రంగా నష్టపోయారని చెబుతున్నారు. మరోవైపు కలెక్టర్ వెంకటేష్, జెసి లావణ్య బుధవారం జిల్లాలో పలు ప్రాంతాల్లో కలియ తిరిగారు. రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యం రైసు మిల్లులకు సక్రమంగా తరలిస్తున్నారా లేదా అనే వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పంట నష్టం నివేదికలను పూర్తిస్థాయిలో త్వరితగతిన సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను, ఉద్యానవన శాఖాధికారులను ఆదేశించారు. నివేదికలను ప్రభుత్వానికి నివేదిస్తామని, రైతులు అధైర్యపడవద్దని ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకుంటుందని భరోసా ఇస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్రాన్ని గడగడలాడించిన మిచాంగ్ తుఫాను ఈ ఖరీఫ్ సీజన్‌లో రైతులకు నిరాశే మిగిల్చిందని చెప్పవచ్చు.

# తుఫానుకోసం 'అనంత' అన్నదాతల ఎదురు చూపులు

## - వర్షాభావంతో తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న రైతులు

## - అటు ఖరీఫ్.. ఇటు రబీలోనూ భారీ నష్టం

**అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లాలో రైతులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. తీవ్ర వర్షాభావంతో ఈ ఏడాది అటు ఖరీఫ్‌లోనూ, ఇటు రబిలోనూ భారీగా నష్టపోయారు. వర్షాలు రాక ప్రస్తుతం రబిలో కూడా వర్షం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గత రెండు మూడు రోజులుగా తుఫాను ప్రభావంతో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు వచ్చి అక్కడ పంటలు భారీగా దెబ్బతిన్న పరిస్థితులు నెలకొన్నాయి. అదే తుఫాను ప్రభావం ఎక్కువైతే రాయలసీమ ముఖ్యంగా అనంతపురంజిల్లాలో వర్షాలు వస్తాయని తద్వారా దెబ్బతింటున్న వర్షాధార పంటలను కాపడుకోవచ్చని అన్నదాతల ఆశలు. అయితే మంగళవారం కానీ, బుధవారం కానీ అనంతపురం జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల వర్షాలు ఏమీ రాలేదు. బుధవారం అయితే భాగా ఎండలు కాచి వర్షాం రాని పరిస్థితి నెలకొంది. అనంతపురం జిల్లాలోని 31 మండలాల్లో దాదాపు 38 శాతం పంటలు వేయలేదు. 1.20లక్షల హెక్టార్లకుగాను 45 వేల హెక్టార్లు మాత్రమే రబిలో సాగు అయింది. పప్పుశనగ, వేరుశనగ, జొన్న, మొక్కజొన్న వరి పంటలు వేశారు. పప్పుశనగ సాధారణంగా 60వేల హెక్టార్లలో వేయాల్సి ఉండగా 25వేల నుంచి 30వేల హెక్టార్లలో మాత్రమే పంటలు వేశారు. మిగతా భూమి అంతా వర్షం రాక పంటలు వేయలేదు. రబిలో పంటలు వేసిన పప్పుశనగ, జొన్న తదితర పంటలు వేసిన రైతులు వర్షం కోసం ఎదురు చూస్తున్నారు. అనంతపురం జిల్లాలోని 31 మండలాలకుగాను గత జూన్ ను ంచి సెప్టెంబర్ వరకు 319 మి.మీ.వర్షం పడాల్సి ఉండగా 247 మి.మీ వర్షంకురిసింది.



వర్షం లేక ఎండిపోయిన పంటను తీసివేస్తున్న దృశ్యం

అంటే ఖరీఫ్‌లోనే 22 శాతం తక్కువ బడింది. ఖరీఫ్ ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు సగటున 449 మి.మీ. వర్షం పడాల్సి ఉండగా 287 మి.మీ వర్షం పడింది. అంటే 36శాతం వర్షం తక్కువ కురిసిందని చెప్పవచ్చు. జులై, సెప్టెంబర్, నవంబర్ నెలలో ఓమోస్తారు వర్షంకురిసినా మిగతా నెలల్లో వర్షం రాకపోవడంతో ఖరీఫ్‌తోపాటు రబిలో కూడా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నాలుగేళ్లపాటు మంచి వర్షాలు పడ్డాయి. కొన్ని సందర్భాల్లో వర్షాలు ఎక్కువై పంట నష్టం ఎక్కువగా జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ ఏడాది వర్షం రాక వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. భూ గర్భ జలం మెండుగా ఉండటం వల్ల బావులు బోర్ల కింద పంటలు, పండ్లతోటలకు ఇబ్బంది లేదని చెప్పవచ్చు. అయితే వర్షాధార పంటలకే ఎక్కువ సమస్యగా ఉంది. ఈ నేపథ్యంలో జిల్లాలోని 31 మండలాల్లో 28 మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. యల్లనూరు, బొమ్మనహాళ్, బెలుగుప్ప మండలాలు మాత్రం కరువు మ ండలాల జాబితాలో లేవు. ఖరీఫ్‌లో వేరుశనగ, ఆముదం, పత్తి సాగు చేసిన రైతులు ఎక్కువగా నష్టపోయారు. కంది పంట ఓ మోస్తారు ఉన్న దిగుబడి రాని పరిస్థితి నెలకొన్నాయి. ఖరీఫ్‌లో 2,65,000 హెక్టార్లలో పంటలు వేస్తే.. దాదాపు 2 లక్షల హెక్టార్లలో పంట నష్టం జరిగింది. ఈ పరిస్థితుల్లో ఒకవైపు పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి లాంటివి ఇచ్చి న్యాయం చేయాలని రైతులు, రాజకీయ పార్టీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. అదే సమయంలో పంట నష్టాన్ని అంచనా వేసి తగిన నివేదికలు పంపే విషయంలో అధికార యంత్రాంగం కూడా కసరత్తు చేస్తోంది. ప్రభుత్వం స్పందించి తగిన రీతిలో వర్షాభావంతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవడానికి ఇన్‌పుట్ సబ్సిడి, పంటల భీమా పరిహారం ఇతరాత్ర చర్యల ద్వారా తగిన న్యాయం చేస్తుందని ఆశిద్దాం.

# దేవాదాయ శాఖ పరిధిలో జాయింట్, డిప్యూటి, ఎసి, గ్రేడ్-1 ఇఒ పోస్టుల్లో భారీ మార్పులు

## - శ్రీతిరుపతమ్మ ఆలయానికి ఇకపై డిసి స్థాయి కార్యనిర్వహణాధికారి

**విజయవాడ,డిసెంబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** దేవాదాయ శాఖ పరిధిలోని జాయింట్, డిప్యూటీ, ఏసీ, గ్రేడ్-1 ఈవో పోస్టుల్లో రాష్ట్ర ప్రభుత్వం మార్పులు చేసింది.ఆ మేరకు ఉత్తర్వులను అమలులోకి తీసుకుని వచ్చింది.రాష్ట్రంలో ఆయా దేవాలయాల్లో ప్రస్తుతమున్న పోస్టులను పరిగణనలోకి తీసుకుంటే డిప్యూటీ,అసిస్టెంట్ కమీషన్ల పోస్టులను పెంచుతూ నిర్ణయం తీసుకుంది.జాయింట్ కమీషనర్, గ్రేడ్-1 ఈవో పోస్టుల సంఖ్యను తగ్గించింది.రాష్ట్రంలో 11 ప్రధాన ఆలయాలకు జెసీ స్దాయిలో కార్యనిరా వ్వహక అధికారులున్నారు.తాజాగా ప్రభుత్వం ఎన్టీఆర్ జిల్లా పెనుగంచి ప్రోలులో వేంచేయున్న శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయ కార్యనిరా వ్వహణాధికారి కేడర్‌ను డిప్యూటీ కమీషనర్ స్దాయికి తగ్గించింది.ప్రస్తుతం డీసీ క్యాడరు కార్య నిర్వాహాధికారుల పోస్టుల 15 ఉన్నాయి. వాటిని 29కి పెంచారు.అందులో ఒక పోస్టును దేవాదాయ కమీషనరేట్‌కు కేటాయించారు.ఏసీ కా ్యడరు పోస్టులు 56 ఉండగా వాటిని 60కి పెంచారు.గ్రేడ్-1 ఈవో క్యాడరు పోస్టులు 168 ఉండగా 152కి తగ్గించారు. రూ.కోటిపైగా వార్షిక ఆదాయం ఉన్న ఆలయాలకు జేసీ క్యాడర్ ఈవోగా ఉన్నారు.,ఇక నుంచి రూ.12కోట్లుకుపైగా వార్షికాదాయం ఉన్న ఆలయాలకు,సంస్దలకు జేసీ క్యాడర్‌లో ఈవోలుంటారు.రూ.50లక్షల నుంచి రూ.కోటి వరకు వార్షికాదాయం ఉన్న ఆలయాలకు ఈవోలుగా డీసీ క్యాడర్ అధికారులు ఉండేవారు.అయితే ఇక నుంచి ఈ పరిమితిని పెంచారు. రూ.7కోట్లు నుంచి రూ.13కోట్లుకుపైగా వార్షికాదాయం ఉన్న ఆలయాలకు మాత్రమే డీసీలు ఈవోలుగా ఉంటారు.ఇప్పటి వరకు రూ.15-50 లక్షల వార్షికాదాయం ఉన్న ఆలయాలకు ఏసీ కేడర్ అధికారి ఈవోగా ఉన్నారు.ఇకపై రూ.2-7కోట్లు వార్షికాదాయం కలిగిన ఆలయాలకు ఏసీలు ఈవోలుగా వ్యవహరిస్తారు.



# టిడిపి జాతీయ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి

**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 67వ వర్ధంతిని బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ అంబేదనకర్ దేశానికి సేవలను కొనియాడారు.. రాష్ట్రంలో జగనన్రెడ్డి పాలనలో దళితులపై దమనకాండ కొనసాగుతోందని విమర్శించారు.. కేంద్ర నేరగణాంక సంస్థ విడుదల చేసిన 2022 నివేదికలో దళిత, గిరిజనులపై జరుగుతున్న దాడుల్లో రాష్ట్రం దక్షిణ భారతదేశంలోనే మొదటిస్థానంలో నిలవటం సిగ్గుచేటని విమర్శించారు.. నా ఎస్సీలు, నా ఎస్టీలు అని పలికే నైతిక అర్హత జగన్‌కు లేదన్నారు.. జగన్ కపటప్రేమను దళితులు తెలుసుకున్నారని అన్నారు.రాబోయే ఎన్నికల్లో వైకాపాను ఓడించేందుకు దళితులు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో తెదేపా పొలిట్ బ్యూరోసభ్యులు ఎంఎ షరీఫ్, శాసన మండలి సభ్యులు అశోక్‌బాబు, పార్టీ నాయకులు పిల్లి మాణిక్యరావు, దేవతోటి నాగరాజు, కోడూరి అఃల్, బుచ్చిరామప్రసాద్, ఏవి రమణ, హాసన్‌బాషా, పర్చూరు కృష్ణ, దేవినేని శంకర్‌నాయుడు, మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు తదితరులున్నారు.

# శ్రీకాళహస్తిలో ఘనంగా గంగమ్మ జాతర

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 6 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా దక్షిణ కైలాసం శ్రీకాళహస్తిలో వేడుకగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏడుగంగమ్మల జాతరను ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించారు. అంతేకాక జాతర నిర్వహణలో దేవస్థానం కీలకంగా వ్యవహారించింది. ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరాలయానికి ధర్మకర్తల చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దార్మిక భావం కల్గిన వ్యక్తి కావటంతో జాతరలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంగళవారం అర్థరాత్రి దాటిన తరువాత ముత్యాలమ్మగుడి నుంచి బయలుదేరిన ఏడు గంగమ్మలు స్థావరాలకు ఉదయం 10 గంటలకు ముందే చేరాయి. ఈ సారి సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. భక్తి శ్రద్దలతో సంప్రదాయ బద్దంగా నిర్వహించారు.జాతరలో ఎలాంటి విఘ్నాలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. డివైయస్‌పి భీమారావు, సిఐ అంజూయాదవ్‌ల సారధ్యంలో పోలీసులు చక్కగా బందోబస్తు నిర్వహించారు. అయితే ట్రాపిక్‌కు, జనాలకు ఇబ్బంది లేకుండా కట్టడి విధించారు. ఎలాంటి వాహనాలను పట్టణంలోకి అనుమతి లేకుండా బైపాస్‌రోడ్డు మార్గంలో మళ్ళించారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత స్థానిక ఆచార వ్యవహారాల మేరకు ఏడుగంగమ్మలు నిల్చు ఆలయం వద్ద పసుపు ముద్దలతో అమ్మవారి రూపాలను అలంకరించారు. అభిషేకం జరిపించారు. తర్వాత ఏడుగంగమ్మల అమ్మవారి సప్పరాలు వరుసలో నిలబడి దిష్టితీసి అమ్మవారి ముసుగును తొలగించడంతో జాతర సందడి చోటుచేసుకుంది. పెండ్లిమండపం, బేరివారి మండపం, పూసలవీధి, సన్నిధివీధి, గాంధీవీధి, కొత్తపేట, తేరువీధుల్లో అమ్మవార్లను ఎవరికి వారు పోటీలు పడి అలంకారాలు నిర్వహించారు.

**ఇసుకేస్తే రాలనంత భక్తుల సందడి:** మంగళవారం పట్టణంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. ఏ గంగమ్మ వద్ద చూసినా రద్దీ కనబడింది.ఉదయం నుంచి రాత్రి వరకు దక్షిణ కైలాసంని వీధుల్లో జనం తండోపతండాలు. ఎటు చూసినా భక్తుల ఆనందోత్సాహాలు. వీధుల్లో మొక్కులు తీర్చుకునే భక్తులు. ఎప్పటికప్పుడు విధి



నిర్వహణలో అధికారులు. కారణం ఏడుగంగమ్మల జాతర సంబరాలు. గతంలో కన్నా ఈ ఏడాది జాతర సంబరాలు మిన్నుముట్టాయి. ప్రతి గంగమ్మ కమిటి ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు, అలంకారాలు చేపట్టారు.బాధ్యతగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకండా ముందడుగు వేశారు.ప్రతి గంగమ్మ స్థావరం వద్ద పోలీసు గస్తీ చోటు చేసుకుంది.గాంధీవీధి, పెండ్లిమండపం, తేరువీధి గంగమ్మలను తమిళనాడు రాష్ట్రం సేలం నుంచి వచ్చిన నిర్వాహకులు అలంకరణ చేపట్టారు.

**అంగరంగ వైభవం:** శ్రీకాళహస్తి ఏడుగంగమ్మల జాతర అంగరంగవైభవంగా జరిగింది. జాతర సందర్భంగా మొక్కులు తీర్చుకొనుటకు పట్టణంలోని భక్తులేకాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా కదలివచ్చారు. నెల్లూరు జిల్లా వెంకటగిరి, నాయుడుపేట, సూళ్లూరుపేట, తడ నుంచి వేలాది మంది కదలివచ్చారు. జాతరసందర్భంగా కమిటీ నిర్వాహకులు సప్పరాలు, అలంకారాల్లో పోటీలు పడి జరిపారు. దీంతో భక్తులు అమ్మవారిశోభను తిలకించేందుకు వేయికళ్లు అయినా చాలదన్నట్లు ఆకట్టుకుంది. జాతర సందర్భంగా గతంలో కన్నా అధికసంఖ్యలో జరిగే జంతుబలి ఈ సారి కనబడలేదు. భక్తులకు, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికతో డివైఎస్‌పి బీమారావు సూచనలతో, సిఐ అంజూయాదవ్ ఎస్ఐ లు,ట్రాపిక్ సిబ్బంది ఎఎస్ఐ రియాజ్, జనార్ధన్‌నాయుడు, వారి సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది జాతరకు అదనపు బందోబస్తును రప్పించటంతో ఒక్కొక్క గంగమ్మ స్థావరం వద్ద ఎస్ఐ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించారు.

**పసుపుముద్దల సమర్పణ..** పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలోని తెట్టురాయికి సమీపంలోని ఏడుగంగమ్మలు నిలిచేస్థలంలో ఏడు ప్రాంతాల్లో గంగమ్మలను ఆచారం ప్రకారం నిల్పారు. ఏడుగంగమ్మల ఆలయంలో మూల విరాట్టుకు ప్రత్యేక అలంకారాల్ని నిర్వహించారు. కుంభంచుట్టు గుమ్మడికాయల్ని ఏర్పాటుచేశారు. వాటిని ఒకే వేటులో నరికి బలిదానం చేశారు. అనంతరం అఖండ హారతులిచ్చారు. ఈసందర్భంగా కుమ్మరులు చెందిన వారు బంకమట్టిని రజకులు ముద్దలు చేసి పసుపుతో కలిపి అమ్మవారి రూపాలుగా తయారుచేశారు. ఈసందర్భంగా ఇక్కడ జాతర ఎందుకు చేయాలి? ఎలా చేయాలి? అనే అంశాలకు సంబందించి వివరించారు.తర్వాత భక్తిశ్రద్దలతో తయారుచేసిన పసుపుముద్దల చొప్పున ఇచ్చారు.

# ప్రభుత్వ నిధులు పార్టీ కార్యక్రమాలకు వినియోగించడం అనైతికం

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసిన సిటిజన్ ఫర్ డెమోక్రసీ ఫోరం ప్రతినిధులు

**విజయవాడ,డిసెంబర్6,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ నిధులు పార్టీ కార్యక్రమాలకు వినియోగించడం అనైతికమని సిటిజన్ ఫర్ డెమోక్రసీ ఫోరం ప్రతినిధులు నిమ్మగడ్డ రమేష్‌కుమార్ నేతృత్వంలో బుధవారం ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఫిర్యాదు చేసారు.దేశంలో రెండు చోట్ల ఓట్లు ఉన్నాయన్నారు.ఒకే వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉండటం రాజ్యాంగాన్ని అపహస్యం చేయడమేనన్నారు.అనంతరం రాజభవన్ వెలుపల నిమ్మగడ్డ రమేష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ తమ విజ్ఞపిపై గవర్నర్ సానుకూల రీతిలో స్పందించినట్లు తెలిపారు.ప్రభుత్వం ,పార్టీ, రెండు సమాంతర వ్యవస్దలు, ప్రభుత్వంపై పార్టీ ప్రభావం పడకూదన్నారు.ప్రభుత్వ వనరులతో ప్రభుత్వ సిబ్బందితో పార్టీ కార ్యక్రమాలు నిర్వహించడం నైతికం కాదన్నారు.ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్దం,ఇటీవల జారీ చేసిన జీవో నెం7 ద్వారా పబ్లిక్ ఔట్ రీచ్ ప్రోగామ్ పెట్టి ప్రభుత్వం నిధులు దుర్వినయోగం చేస్తున్నారన్నారు.పార్టీ కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు ఉపయోగించుకుంటున్నారు. రాష్ట్రంలో అధికారిక కార్యక్రమాలుకు ప్రభుత్వ నిధులు ఉపయోగించకుంటున్నారు.రా ష్ట్రంలో అధికారిక కార్యక్రమాలు,పార్టీ కార్యక్రమాలు కలిప నిర్వహిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వ్యవస్దలను కాపాడాల్సిన బాధ్యత గవర్నర్‌పై ఉందన్నారు.అందుకే ఆయన్ను కలిసి



రాజ్యాంగబద్ద పాల జరిగే విధంగా చూడాలని ఫిర్యాదు చేసామన్నారు.పారదర్శకమైన పాలన జరగాలని సిటిజన్ ఫర్ డెమోక్రసీ ఆశిస్తోంది.దేశంలో చాలా మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నాయన్నారు.ఒకే వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉండటం ఎంత వరకు నైతికమో తెలిపారన్నారు.ఇది సహించరాని విషయం కాదన్నారు.ఈ వ్యవహారంలో ఓటు తొలిగించడేటప్పుడు సంబంధిత వ్యక్తికి నోటీసు ఇచ్చి, వివరణ తీసుకోవాలన్నారు. పౌరుడు ఎన్నిక చేసుకన్న ప్రదేశంలో ఓటు హక్కు కల్పించాలన్నారు.నివాసం లేనంత మాత్రాన ఓటు హక్కు తొలగించకూడదన్నారు.కేవలం బీఎల్వోల ఫిర్యాదు మేరకు ఓటు హక్కు తొలగిస్తున్నారన్నారు.ఈ విధానాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారం. తమకం ప్రజాస్వామ్యయుతంగా వ్యవస్దలను పనచేయాలన్నదే ఆకాంక్ష అన్నారుజ.

# మిచౌంగ్‌తో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం : సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మిచాంగ్ తుఫానుతో నష్టపోయిన ప్రతి రైతును రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం కొనకంచి గ్రామంలో నీట మునిగిన పంటలను వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపట్టిందని, రైతులు ఎవ్వరూ అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. నియోజకవర్గలో 15 వేల ఎకరాల్లో వరిపంట వేస్తే ఐదువేల ఎకరాలు పూర్తిగా నీట మునిగాయన్నారు. కోతకు సిద్ధంగాఉన్న పంట దెబ్బతినటంతో రైతులు నష్టపోయారన్నారు. తేమశాతం ఎంత ఉన్నా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. అలాగే పంట పొలాల్లోని నీటిని బయటకు తోడేందుకు అయ్యే ఖర్చు కూడా ప్రభుత్వం భరిస్తుందని భరోసా ఇచ్చారు. ఆర్‌బికె ద్వారా ఈ క్రాప్ నమోదుచేసిన ప్రతి రైతును ఆదుకుంటామన్నారు. ఈ క్రాప్ నమోదు చేయించలేని పక్షంలో వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడి ఆ రైతులకు కూడా పరిహారం అందిస్తామన్నారు. కాగా కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ పాలనలో దళితులపై దమనకాండ - బహిరంగ చర్చకు సిద్ధమేనా?

## - మీడియా సమావేశంలో టిడిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు సవాల్

**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనలో దళితులపై జరుగుతున్న దమనకాండపై బహిరంగ చర్చకు సిద్ధమా? అని తెదేపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎస్ రాజు సవాల్ విసిరారు.. రాష్ట్రంలో వైకాపా నాలుగున్నరేళ్ల పాలనలో దళితులపై 6వేలకు పైగా దాడులు జరిగాయని అన్నారు. బుధవారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.. దాదాపు 150 మందికిపైగా దళితులు హత్యకు గురయ్యారని అన్నారు. దళిత దీనజనోద్ధారకుడిగా ఊదరగొట్టే జగన్ పాలనలో వారానికి నలుగురు హత్యకు, ఆరుగురు హత్యాయత్నాలకు , రోజుకు ఇద్దరు దాడులకు, వారానికి ముగ్గురు దళిత మహిళ అత్యాచారాలకు గురవుతున్నారని అన్నారు. దళితులపై దాడుల్లో ఎపి దక్షిణాది రాష్ట్రాల్లో అగ్రస్థానంలోనిలిచిందన్నారు. దేశంలోనే 7వస్థానంలో ఉందన్నారు.. జాతీయ నేర గణాంక సంస్థ లెక్కల ప్రకారం దళితులపై 2020లో 1950, 2021లో 2014, 2022లో 2315 నేరాలకు పాల్పడ్డారన్నారు. గత ఏడాదితో పోలిస్తే 2022లో దళితులపై 14.5శాతం నేరాలు పెరిగాయన్నారు. దేశంలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న నేరాల్లో 4శాతం ఎపిలోనే చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. కేంద్ర నేరగణాంక సంస్థ తెలిపిన ఈ వాస్తవాలను దాచిపెట్టి జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాకే దళిత, గిరిజనులకు రక్షణ అంటూ ఆయన పత్రిక తప్పుడు కథనాలు రాస్తోందన్నారు. కేంద్ర సంస్థల రిపోర్టులను సైతం వక్రీకరించేలా తప్పుడు కథనాలుమానుకోవాలన్నారు.. వైకాపా పాలనలో దళిత-గిరిజనులపై దమనకాండ కొనసాగుతోందని తెదేపా మొదటి నుంచి దళితుల పక్షాన పోరాటం చేస్తోందన్నారు. తెదేపా చెప్పేవాస్తవాలపై అనుమానాలుంటే బహిరంగ చర్చకురావాలని ఆయన పిలుపునిచ్చారు.. దళిత, గిరిజనులపై వైకాపాకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా దీనిపై స్పందించాలని రాజు డిమాండ్ చేశారు.

## పాలకొల్లులో 50 సెంటిమీటర్ల వర్షం

# 20 వేల మెట్రిక్ టన్నులు తడిసిన ధాన్యం కొనుగోలు



రాష్ట్రష ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పంటల పరిశీలన.

**పభాతవార్త - ఏలూరు, పశ్చిమ.** మిచౌంగ్ తుఫాను ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాను గజగజలాడించింది. కుండపోతగా కురిసిన వర్షం ప్రతి ఒక్కరిలోను భయాన్ని నింపింది. డెల్టా ప్రజలకు వరదలు, తుఫానులు సర్వసాధారణం. అయితే ఈసారి కురిసిన వర్షం మాత్రం దఢ పుట్టించింది. పాలకొల్లు మండలంలో 24 గంటల్లో 50 సెంటిమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. వర్షానికి తోడు టోర్నడోలు కూడా జనం మీద పడ్డాయి. ఎక్కడో అమెరికాలో టోర్నడో
ప్రళయం సృష్టించిందని యూట్యూబ్‌లో చూసిన వారికి తమ కళ్ళముందే కొబ్బరి చెట్లు, ఇళ్ళు, రొయ్యల చెరువులను కబలించడం చూసి నివ్వెరపోయారు. టోర్నడో ఎఫెక్ట్‌తో భారీ వృక్షాలు నేలకొరిగాయి. లిఃతపూడి, వీరవాసరం గ్రామాల్లో టోర్నడో భీభత్సం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. కాగా బుధవారం తెల్లవారు జాము నుంచి వర్షం నెమ్మదించింది. పొడి వాతావరణం నెలకొంది. వర్షం వల్ల
నష్టపోయిన ప్రాంతాలలో మంత్రులు కొట్టు సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించి రైతులకు ధైర్యం చెప్పారు. పశ్చిమ లో ఆర్‌బికె ల ద్వారా 1.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనడం జరిగిందని ఇందులో 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కూడా వుందని కొట్టు సత్యనారాయణ స్పష్టంచేసారు. మెట్ట ప్రాంతంలో మురుగు కాలువల వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. రాబోయే రోజులలో పంట కాలువులు, మురుగు కాలువులు మరమ్మతు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఆయన కడియద్ద గ్రామంలో రైతులతో మాట్లాడారు. పంటలను పరిశీలించారు. మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పాలకొల్లు, నరసాపురం, మొగల్తూరు మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతు 22 తేమ శాతం వున్నా మిల్లర్లు రైతుల నుండి ధాన్యం తీసుకోవాలని
స్పష్టంచేసారు. భారీ వర్షాలు కారణంగా ఎన్నడూ లేని విధంగా సార్వపంట దిగుబడి సమయంలో
నష్టపోవడం జరిగిందన్నారు. టోర్నడో వచ్చిన లిఃతపూడి గ్రామంలో ఆయన పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. పటు చోట్ల మునిగిన చేలను ఆయన చూసారు. పశ్చిమలో 15 వేల హెక్టారులలో పంట
నష్టం వాటిల్లిందన్నారు. అయితే చివరి గింజ వరకు కొనడం జరుగుతుందని రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. రైతులకు రూ. 1300 కోట్ల రూపాయలకు గాను రూ. 1080 కోట్లు ఇంతవరకు చెల్లించడం జరిగిందన్నారు. మంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ఛీఫ్ ముదునూరి ప్రసాదరాజు, టిటిడి పాలకవర్గ సభ్యులు మేకా శేషుబాబు , ఆర్డీఓ. అంబరీష్ పాల్గొన్నారు.

# భారీ వర్షంతో చెరువులుగా మారిన పంట పొలాలు

## - ఈదురు గాలులతో నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 6, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాను ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పంట పొలాలు నీట మునిగి చెరువులుగా మారాయి. ఈదురుగాలులతో విద్యుత్ స్తంభాలు చెట్లు నేలకొరిగి అతలాకుతలమై అస్తవ్యస్తంగా మారింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలోని వరి అరటి, మునగ, శెనగ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షపు నీటికి వాగులు, కాలువలు పొంగి పొర్లడంతో రోడ్లన్నీ నీట మునిగాయి. పలు గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో అర్థరాత్రి కురిసిన వర్షానికి ఇళ్ల లోనికి నీరు చేరి ముంపుకు గురయ్యాయి. కాకినాడ జిల్లా జగ్గంపేట, ప్రత్తిపాడు, తుని, ఏలేశ్వరం, పెద్దాపురం, గండేపల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో నీటి ఉధృతికి వరి పనలు కొట్టుకుపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం, అంబాజీపేట, ఆలమూరు, మండపేట, రావులపాలెం మండలాల్లోనూ వరి పంట నీట ముంపుకు గురైంది. తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరం, రాజానగరం, కోరుకొండ, కొవ్వూరు, సీతానగరం మండలాల్లో వరి, మునగ, అరటి మొక్కజొన్న పంటలు నీట ముంపుకు గురై నీటి ఉధృతికి కొట్టుకుపోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం నుండి వర్షం తెరిపి ఇవ్వడంతో కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవీలత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ప్రతీ మండలంలోని గ్రామ గ్రామాన పర్యటించి తుఫాన్ పంట నష్టం అంచనా వేయాలని , అదేవిధంగా గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం అంతరాయం లేకుండా చేయాలని తుఫాన్ ప్రభావం వలన ఏ ఒక్కరూ నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ఆదేశించారు. దీంతో ఆయా గ్రామాల్లోని అధికారులు పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. మరో ప్రక్క జనసేన, టిడిపి, బిజెపి పార్టీ నేతలు ముంపు ప్రాంతాల్లో పర్యటించి తక్షణం రైతులను ఆదుకోవాలని, తడిసిన రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలంటూ పలుచోట్ల నిరసనలు వ్యక్తం చేశారు.

భయాభ్రాంతులకు గురిచేసిన టోర్నడోలు

తుఫాను ప్రభావంతో కాకినాడ జిల్లాలోని అన్నవరం పంపానది తీరంలో సుడిగాలి భీభత్సం చేయడంతో భక్తులు స్థానికులు భయ భ్రాంతులకు గురయ్యారు. ఈ టోర్నడోలతో ఆ ప్రాంతంలోని చెట్లు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. తుఫాన్ ప్రభావ
ంతో నష్టపోయిన రైతులను ప్రతీ ఒక్కరిని ప్రభుత్వం ఆదుకుని తగిన నష్ట పరిహారం అందించాలని పలువురు కోరుతున్నారు.

## యుద్ధప్రాతిపదికన తుఫాన్ సహాయకచర్యలు : కలెక్టర్ ఢిల్లీరావు

**విజయవాడ(గన్నవరం), డిసెంబర్ 5, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లాలో తుఫాన్ సహాయక చర్యలను యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లు జిల్లాకలెక్టర్ డిల్లీరావు తెలిపారు. బుధవారం జోరువానలో ఆయన విజయవాడ నగరంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి సహాయ పునరావస ఏర్పాట్లను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారి ఇబ్బందులు అడిగి తెలుసుకుని సహాయక చర్యలపై అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. విజయవాడలోని పలుప్రాంతాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేసారు. ఏపిఐఐసి కాలనీ, కామినేనినగర్, ప్రాంతాల్లో గుడిసెలు వేసుకుని ఉంటున్న వారిని ఆదుకునేందుకు వారిని సమీపంలోని కళ్యాణమండపంలోకి తరలించి ఆశ్రయం కల్పించారు. వీరికి ఆహారం, తాగునీరు, మందులు అందచేయాలని అధికారులను ఆదేశించారు. నీటమునిగిన కాలనీల్లోని వరద నీటిని మోటార్ల సాయంతో తొలగించాలని తాహసీల్దార్‌లను ఆదేశించారు. పరిస్థితిని సమీక్షిస్తూ వరదనీరు ఇళ్ళలోకి వచ్చే ప్రమాదం ఉన్న చోట్ల నిర్వాసితులను ప్రభుత్వ పాఠశాలల్లో ఆశ్రయం కల్పించి వారికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలని, మురుగునీరు ప్రవాహానికి అడ్డంకులు ఉంటే వెంటనే వాటిని తొలగించి మురుగునీరు పారుదల సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. అధికారులు సిబ్బంది క్షత్రస్థాయిలో అందుబాటులో ఉండి తుఫాన్ బాధితులకు అండగా ఉండాలని, ఏఅవసరం వచ్చినా వెంటనే స్పందించాలని సూచించారు. కలెక్టర్ వెంట తాహసీల్దార్ వెంకటరామయ్య, ఆర్ఐ నాగమల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

## - రైల్వేలో ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి



రైల్వేలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న రైల్వే డిఆర్ఎంఎ మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 6 ప్రభాతవార్త** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహోన్నత వ్యక్తి అని నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్ఎం మనీష్ అగర్వాల్ పేర్కొన్నారు. దక్షిణ మ ధ్య రైల్వే గుంతకల్లు సీనియర్ డిపిఓ జయశంకర్ చౌహాన్ పర్యవేక్షణలో, పర్సనల్ బ్రాంచి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రైల్వే ఇన్‌స్ట్యూట్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ అంబేద్కర్ 67వ వరద ంతి సందర్భంగా దేశ ప్రజలు పరస్పర గౌరవంతో, స్వేచ్ఛ, స్వాతంత్రాలతో పరోపకారం పరిడేవిల్లేలా కలిసి మెలిసి జీవనం సాగించాలని, వసుదైక కుటుంబ దృక్పథాన్ని తన రాజ్యాంగం ద్వారా సమాజానికి అందించిన గొప్ప మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని వక్తలు పేర్కొన్నారు. తడాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని రైల్వే శాఖ, గౌరవ ప్రదంగా మహా పరినిర్వాన్ దివస్ పేరిట ఏటా ఘనంగా నిర్వహిస్తుందన్నారు. అదనపు డిఆర్ఎం సుధాకర్, గతీ-శక్తి చీఫ్ ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణ, కార్మిక సంఘాల నాయకులు సాయిబాబా, యాస్ విజయకుమార్, అప్పారావు ఆయాబ్రాంచిల ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొన్నారు. డీజిల్ షెడ్ ఆధ్వర్యంలో.. అలాగే స్థానిక రైల్వే డీజిల్ షెడ్డు ఆధ్వర్యంలో అంబేద్కర్ పార్కులో ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో సీనియర్ డిఎంఇ మంగాచార్యులు, డిఇఇఆర్.నాగేశ్వర్‌రావు, ఎండిఎంఇ నవీన్‌కుమార్, జనరల్ ఫోర్ మెన్ యస్.మహబూబ్‌బాషా, ఎస్‌సిఎస్‌టి రైల్వే ఉద్యోగుల సంఘం డివిజనల్ అధ్యక్షులు సాయిబాబా, బ్రాంచి కార్యదర్శి తిక్కస్వామి, సహాయ కార్యదర్శి ఓబుళపతి, రైల్వే సహకార సొసైటీ డైరెక్టర్ వై.సుధాకర్, వివిధ కార్మిక సంఘాల నాయకులు శ్రీనివాస్ శర్మ, గౌస్, రమణ, రమేష్, శివ, అప్పారావు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో రైల్వే ఉన్నతాధికారులు కూడా ప్రదీప్‌బాబు, మనోజ్, శ్రావణ్‌కుమార్, అక్కిరెడ్డి, రామస్వామినాయక్, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, గంగరాజు, వెంకటేష్‌నాయక్, వెంకటేశ్వర్లు నందగోపాల్, రైల్వే కార్మిక సంఘాల ప్రతినిధులు సాయిబాబా, మురళీ కృష , కిషోర్‌కుమార్, డివిజనల్, కేంద్రంలోని ఆయా కార్మిక సంఘాల బ్రాంచిల ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వే ఎస్పీ చౌడేశ్వరి డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఐఆర్‌పి.నాగేష్‌బాబు, ఆర్ఐ రామాంజినేయులు, జిఆర్‌పి కార్యాలయం సిబ్బంది చిన్నరాయుడు, రంగాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే రైతుల ఇబ్బందికి కారణం

## - యుద్ధప్రాతిపదికన ఉపశమన చర్యలు చేపట్టాలి

## - తెనాలి సబ్‌కలెక్టర్‌కు టిడిపి నేతల వినతి



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మిగ్ జామ్ తుఫాన్ కారణంగా వ్యవసాయం అతలాకుతం అయిపోయిందని, ప్రభుత్వం రైతుల కష్టాలను గ్రహించి యుద్ధప్రాతిపదికన ఉపశమన చర్యలు చేపట్టాలని జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగానే రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విపత్తు వచ్చినపుడు ప్రభుత్వం నుంచి సకాలంలో స్పందన లేకపోతే రైతు కుటుంబాలు చితికిపోతాయన్నారు.. పంట పొలాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాని కోరారు.. బుధవారం టిడిపి ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మను కలివారు.. మిగ్‌జాం తుఫాన్ కారణంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని, పంట పూర్తిగా నీటిలో మునిగి ఉన్నందున రైతులు మరింత ఇబ్బందులు పడుతున్నారని సబ్‌కలెక్టర్‌కు తెలిపారు.. ఇందుకు సంబంధించి వినతిపత్రం అందజేశారు.. డ్రెయిన్లకుమరమనమతలు చేపట్టి నీరు వెంటనే తొలగించే ఏర్పాటుచేయాలని, పంట నష్టం మీద అంచనాలు వేసే ప్రక్రియను తక్షణం చేపట్టాలని కోరారు.. ఓటరు జాబితాలో అవకతవకలు సరిచేసేందుకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.. ఈసందర్భంగా ఓటరు జాబితాను అవకతవకలను తెలియజేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, విపత్తు సమయంలో రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. యంత్రాంగం స్పందించి, పంట పొలాల్లో ఉన్న నీటిని తొలగించే ఏర్పాటు చేయాలన్నారు.. అందుకు అవసరమైన నిధులు వెంటనే కేటాయించి పనులు చేయిస్తే కొంత వరకు ఉపయోగం ఉంటుందన్నారు.. ఈ ఏడాది వ్యవసాయం మొదలుపెట్టిన దగ్గర నుంచి రైతు పడినకష్టం వర్ణణాతీతం అన్నారు. నీరు ఆలస్యంగా రావటం కారణంగానే ఇపుడు ఈ కష్టాలకు కారణం అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మూలంగా రైతులు నష్టాల పాలవుతున్నారన్నారు.

ఓటరు జాబితాపై ప్రజల్లో అనుమానాలు:

ఓటరు జాబితాలో అవకతవకలపై కూడ జనసేన-టిడిపి తరపున వినతిపత్రం అందజేసినట్టు తెలిపారు. తప్పుడు తడకగా మారిన ఓటరు జాబితాపై ప్రజల్లోకూడ ఎన్నో అనుమానాలు ఉన్నాయని, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగేలా జనసేన-టిడిపి కృషిచేస్తాయన్నారు. ఈ అంశంపై సబ్‌కలెక్టర్ కూడ సానుకూలంగా స్పందించారని మనోహర్ తెలిపారు.

నీటిపారుదల వ్యవవస్థను నిర్లక్ష్యం చేశారు: ఆలపాటి రాజా

నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఆలపాటి రాజా మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా 80శాతం పంటకు నష్టం వాటిల్లిందన్నారు.. చేతికి అందే సమయలో పంటలు నస్టపోవటం ఇది పదోసారి అని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేకశ్రద్ధ తీసుకుని ప్రతి గింజ కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. నీరుపారుదల వ్యవస్థను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంచేసిందని, రూ.20 కోట్ల నిధులు తినేశారన్నారు.. రైతుల ఇబ్బందులకు ప్రభుత్వమే కారణమన్నారు.. ఓటరు జాబతా అవకతవకలపై కూడ ఇరుపార్టీల తరుపున వినతిపత్రం అందజేశామన్నారు.. క్లస్లర్లుగా ఏర్పాటు చేసి పరిశీలన చేయాలన్న మనోహర్ చేసినసూచనకు సబ్‌కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు.. కార్యక్రమంలో నియోజకవర్గ ఇరు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# రూ.1237 కోట్ల నిధుల కేటాయింపుపై శ్వేతపత్రం విడుదల చేయాలి

## - మీడియా సమావేశంలో టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్



**అమరావతి, డిసెంబర్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం విభాగం లేనిబడ్జెట్‌ను ఉన్నట్టుచూపుతూ ..వందల కోట్ల కేటాయింపులతో కాంట్రాక్టుల బాగోతం నడుపుతోందని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ధ్వజమెత్తారు. టిటిడిలో అదనపునిధులు లేకుండా, బడ్జెట్ ఆమోదం లేకుండా అడిషనల్ ఇఓ ధర్మారెడ్డి దాదాపు రూ.1300 కోట్లు ఎలా కేటాయించారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.. బుధవారం టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. టిటిడి చైర్మన్ కరుణాకర్‌రెడ్డి తన కొడుకు ఎన్నికల ప్రచారానికి భక్తుల సొమ్ము (టిటిడి సొమ్ము)ను దుర్వినియోగం చేస్తుంటే,. ధర్మారెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు..టిటిడిలో ఇంత జరుగుతుంటే దేవాదాయ శాఖ ప్రధాన కార్యదర్శి కరికాల వలవన్, సంబంధిత శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ఏంచేస్తున్నారంటూ ఆయన నిలదీశారు. భూమన అభినయ్‌రెడ్డి ఎన్నికల ఖర్చుకోసం వెచ్చించిన టిటిడి నిదులు రూ.1237 కోట్లను ఎన్నికల ఖర్చులో చూపాలని ఎన్నికల కమిషన్‌ను డిమాండ్‌చేస్తామని విజయ్‌కుమార్ పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో టిటిడి బడ్జెట్ రూ.4,411 కోట్లు అని, ఆ మొత్తంలో ఇంజనీరింగ్ పనులకు కేవలం రూ.300 కోట్లు కేటాయించారన్నారు.. ఏప్రిల్‌లో ప్రారంభమైన బడ్జెట్‌లో మాజీ చైరనమన్ వైవి సుబ్బారెడ్డి పదవీకాలం ముగిసే నాటికి ఇంజనీరింగ్ పనుల కేటాయింపుల వ్యయం రూ.542 కోట్లకు చేరిందని తెలిపారు.. తర్వాత సెప్టెంబర్‌లో భూమన కరుణాకర్‌రెడ్డి చైర్మన్‌అవ్వగానే, కేవలం మూడు నెలల్లోనే మరో రూ.1233 కోట్లు కేటాయించారని తలిఎఆపరు. ఈ విధంగా ప్రారంభంలో కేటాయించిన రూ.300 కోట్ల నిధులకు బదులు రూ.1777 కోట్ల మొత్తం పనులకు కాంట్రాక్టులు ఇవ్వటం జరిగిందన్నారు.. సాధారణంగా టిటిడి బడ్జెట్‌ను ప్రభుత్వానికి పంపాకే, అదనపు నిధుల కేటాయింపు జరగాల్సి ఉంటుందని, అలా చేయకుండానే కొత్త చైరనమన్ మూడునెలల్లోనే ఇంజనీరింగ్ పనులకు అదనంగా రూ.1237 కోట్లు కేటాయించారని అన్నారు. ఇదంతా తన కళ్లముందే జరుగుతున్నా.. అడిషనల్ ఈవోగా ఉన్న ధర్మారెడ్డి ఏమీ సంబంధం లేనట్టే వ్యవహరించటం ఏమిటని ప్రశ్నించారు.. టిటిడి కస్టోడియన్‌గా ఉన్న ధర్మారెడ్డి ..ఇష్టానుసారం బడ్జెట్‌ను మించి కేటాయింపులు చేస్తున్నా, ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని నిలదీశారు.

టిటిడి నిధులు పారిశుద్ద్యం పేరుతో తిరుపతి మునిసిపాలిటీకి కేటాయించటం ఏంటి? మంత్రి ఏం సమాధానం చెబుతారని అన్నారు.

బడ్జెట్ కేటాయింపుల ప్రకారం టిటిడి సిబ్బంది, ఇతరత్రా ఉద్యోగుల జీతభత్యాలకు ఏడాదికి రూ.1533 కోట్లు, లడ్డూ ప్రసాదం, ఇతర పదార్థాల కొనుగోలుకు రూ.690 కోట్లు, కార్పస్‌కి రూ.600 కోట్లు, ఇంజనీరింగ్ పనరులకు రూ.300 కోట్లు కలిపి మొత్తం 17 పద్దులకు నిధులుకేటాయించారని అన్నారు. ఇలా ఇచ్చిన నిధుల్లో అదనపు కేటాయింపులకు టిటిడి రాష్ట్ర ప్రభుత్వ అనుమతి తీసుకుందా? అని ప్రశ్నించారు..

రూ.1233 కోట్లను ఇష్టానుసారం పనులు పేరుతో కాంట్రాక్టర్లకు ఇవ్వటానికి ప్రభుత్వ అనుమతి ఉందా? అని ప్రశ్నించారు. టిటిడి బడ్జెట్ కేటాయింపులకు సంబంధించి ఈ 5 నెలల్లో ఇంజనీరింగ్ పనులకు కేటాయించిన మొత్తం సొమ్ము, జరిగిన పనుల వివరాలు తెలియజేస్తూ తక్షణమే ధర్మారెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.

# సికిందరాబాద్ రైల్వే సర్కిల్ తొలి మహిళా భద్రతా కమిషనర్‌గా మాధవి



**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 6 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ సర్కిల్ తొలి రైల్వే మహిళ భద్రత కమిషనర్‌గా బాధ్యతలు మాధవి బుధవారం బాధ్యతలు చేపట్టారు. కేంద్ర పౌర విమానయ శాఖ కార్యదర్శి జార్జ్ డిటోప్పో అక్టోబర్ 26న భారతీయ రైల్వేలో ఖాళీగా ఉన్న వివిధ జోన్‌లకు భద్రతా కమిషనర్లను నియమిస్తూ పోస్టింగ్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. సికింద్రాబాద్ సర్కిల్‌లో పని చేస్తున్న రంజీ సక్సేనాను ఈశాన్య రైల్వే లక్నో సిఆర్ఎస్‌గా నియమించగా ఆయన స్థానంలో ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇన్‌చార్జ్‌కు ఐఆర్ఎస్ఎస్ఎఫ్ క్యాడర్‌కు చెందిన మాధవిని నియమించారు. దీంతో ఆమె ఇటీవల దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమిషనర్ (సిఆర్ఎస్)గా బాధ్యతలు చేపట్టారు.

మాధవి నేపథ్యం :

ఐ ఆర్ ఎస్ ఎస్ ఇ 1990 బ్యాచ్‌కి చెందిన అధికారిణి అయిన మాధవి.. ఆలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలోని జాకీర్ హుస్సేన్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ నుంచి బిఎస్సీ ఇంజినీరింగ్‌లో (ఎలక్ట్రానిక్స్) డిగ్రీ పొందారు. బెంగుళూరులోని ఐఐఎం నుంచి పబ్లిక్ పాలసీ అండ్ మేనేజ్ మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా(పిజి పిపిఎం) పూర్తి చేశారు. ఆమే రైల్వేలో ఎక్కువగా నిర్మాణాలు, పిఎస్‌యు( ఆర్‌విఎన్ఎల్), ఓపెన్ లైన్ విభాగాలలో వివిధ హోదాల్లో పనిచేశారు. దాదాపు రెండు దశాబ్దాల సుదీర్ఘ అనుభవం గల ఆమే, భారీ రైల్వే నిర్మాణ ప్రాజెక్టుల ప్రణాళిక, నిర్వహణ తూర్పు, దక్షిణ, నైరుతీ రైల్వేలలో చేపట్టిన ఆటో మేటిక్ సిగ్నలింగ్, డబ్లింగ్, ఎంఆర్‌టిఎస్ గేజ్ మార్పిడి, రైల్వే విద్యుదీకరణ, సిగ్నలింగ్, టె లికాం పనులను వేగవంతంగా పూర్తి చేశారు. దక్షిణ మధ్య రైల్వేలోని నిర్వహణ, ఆర్‌విఎన్ఎల్ సంస్థలలో పని చేసే సమయంలో ఎగ్మోర్-తాంబరం సెక్షన్‌లో సబర్బన్ గేజ్ మార్పిడి ప్రాజెక్టులో ఆటో మేటిక్ సిగ్నలింగ్, పట్టాబిరాం-తిరువళ్లూరు సెక్షన్‌లో 4వ లైన్ ప్రాజెక్ట్, తిరుమలై-వేళచేరి, ఎమ్ఆర్‌టిఎస్.ఎలిమేటెడ్ బ్యాలస్ట్ లెస్ ట్రక్ సెక్షన్‌లో ఆమె ఎస్ అండ్ టి పనులను విజయవంతంగా పూర్తి చేశారు. నైరుతి రైల్వేలోని బెంగుళూరు-మైసూర్, అర్సి కెర-బిరూర్ అండ్ హాస్పెట్-తినైఘాట్ విభాగాలలో డబ్లింగ్ పనులను పర్తి చేసి ప్రారంభించారు.

ఖరగ్‌పూర్‌లో ఆర్ఎఎంఎస్ (విశ్వసనీయత లభ్యత నిర్వహణ, భద్రత) శిక్షణ, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్, బెంగుళూరులో టన్నెలింగ్ టెక్నాలజీలో శిక్షణ పొందారు. నైరుతీ రైల్వే చీఫ్ సిగ్నల్ ఇంజనీర్, చీఫ్ కమ్యునికేషన్స్, ఇంజనీర్‌గా కూడా పని చేశారు. రైల్వే సేఫ్టీ కమిషన్‌లో చేరడానికి ముందు మాధవి దక్షిణ రైల్వే, చెన్నైలో చీఫ్ కమ్యునికేషన్స్ ఇంజనీర్‌గా పనిచేసేవారు. 2010లో రైల్వే వారోత్సవాల్లో జనరల్ మేనేజర్ అవార్డును అందుకున్నారు. 2016, 2021లో ఆర్‌విఎస్ఎల్ ఫౌండర్స్ డే అవార్డును కూడా అందుకున్నారు.

# రాయదుర్గంలో దళితులతో కలిసి తెలుగుదేశం ర్యాలీ

## - వైఎస్సార్సీ బస్సు యాత్రలకు పోటీగా టిడిపి జన సమీకరణ

**అనంతపురం, డిసెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా రాయదుర్గం వైఎస్ఆర్‌సిపి, తెలుగుదేశం పోటాపోటీగా కార్యక్రమాలు చేపట్టాయి. తమ ప్రభుత్వ హయాంలోనే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలకు మేలు జరిగిందని, ఆయా వర్గాలను టిడిపి ఓటు బ్యాంకుగా వినియోగించుకుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం రోజు సామాజిక సాధికారత బస్సు యాత్ర పేరుతో మంగళవారం రోజు రాయదుర్గంలో భారీ ర్యాలీలు సభ పెట్ట తెలుగుదేశంపై నిప్పులు జరిగారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సభలో మంత్రులు ఎంపి , ఎమ్మెల్యేలు, నేతలు హాజరై బడుగు బలహీన వర్గాలకు చేసిన మేళ్లను వివరించారు. దీనికి పోటీగా మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలో బుధవారం భారతరత్న అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని పెద్ద ఎత్తున దళితులు సమీకరించి భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ మండలాలకు చెందిన భారీ ఎత్తున ఎస్సీలను తరలించి పట్టణంలోని ములక్కాలమ్మరు రోడ్డు నుంచి శాంతినగర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి కాలువతో పాటు టిడిపి ఎస్సీ సెల్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెస్ రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలను ఆదరించే అభివృద్ధికి కృసి చేస్తోందని, సీఎం జగన్ దళిత వ్యతిరేకని ధ్వజమెత్తారు..

సామాజిక సాధికారత బస్సు యాత్రలో వైసీపీ నేతలు ప్రసంగాల్లో చంద్ర బాబు,

పవన్ కళ్యాణ్‌పై విమర్శలు గుప్పిస్తే రాయదుర్గంలో టిడిపి నేతలు నిర్వహించిన ర్యాలీలో సీఎం జగన్ వ్యవహార శైలిపై ధ్వజమెత్తారు. దీంతో రాయదుర్గం లో ఎన్నికల వేడి రాసుకున్నట్లు అయ్యింది.

# యువగళం పాదయాత్ర ముగింపునకు సభా ప్రాంగణ ఎంపిక

## -మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం డిసెంబర్ 6, ప్రభాతవార్త** నారా లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ నిర్వహించడం జరిగింది. పాదయాత్ర విశాఖ నుంచి విజయనగరం శ్రీకాకుళం మీదుగా నిర్వహించి ముగింపు సభ విజయనగరం శ్రీకాకుళం దగ్గరలో ఏర్పాటు చేయుటకు పార్టీ ప్రాథమికంగా నిర్ణయించింది అందులో భాగంగా 5, 6 స్థలాలు పరిశీలిచడం జరిగింది. సుమారు 5లక్షల మంది జనాభాతో సభ నిర్వహించుటకు కావాలస్సిన స్థలం పార్కింగ్ కి కావాల్సిన స్థలం సరిపడిగా ఉందని ఈ లేఅవుట్ ని నిర్ణయచడం జరిగింది. ఎల్లుండి ఈనెల 8 న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఇన్చార్జి దామచర్ల సత్య మరియు ఇతర పెద్దలు రాబోతున్నారు. వారితో చర్చించి మిగతా వివరాల్నీ వెల్లడించడం జరుగుతుంది. లోకేష్ ఎంతో ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసిన యువగళం పాదయాత్ర పూర్తి చేసుకుంటున్నా తరుణంలో ముగింపు సభ అత్యంత భారీ గా నిర్వహించాలని నిర్ణయించారు ఈసభకు లోకేష్ తో పాటు చంద్రబాబు నాయుడు అలాగే జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ సీనియర్ నాయకులు, సినీ దిగ్గజం నందమూరి నందమూరి బాలకృష్ణ ఈ నలుగురే కాక రాష్ట్రంలో ఇతర అతిరథ మహారథులు అందరూ పాల్గొంటున్న ఈసభ విజయవంతం చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం ఈసభ రాబోయే ఎన్నికలకు సమర శంఖారావం ఈసభ నుండే పూరించబోతున్నాం ఈసభకు ఈనెల 22వ తారీఖు లోగా వైకుంఠ ఏకాదశికి ముందే నిర్వహించాలని ప్రయత్నం చేస్తున్నాం త్వరలోనే సభకు సంబంధించిన పూర్తి వివరాలు సభ తేదీ స్థలం ఎవరెవరు వచ్చేది ఎంతమంది అనే మిగిలిని వివరాల్నీ కూడా త్వరలో తెలుపుతామని అన్నారు. తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర విశాఖ జిల్లా లో ముగింపు జరుగుతున్న నేపథ్యంలో సభా ప్రాంగణం ఎంపిక చేయడానికి బుధవారం మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంరతి బండారు సత్య నారాయణమూర్తి శాసన సభ మాజీ సభ్యులు జిల్లా టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడా రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవీ రావు, దువ్వారపు రామారావు, శాసనసభ మాజీ సభ్యులు ఇన్చార్జి గండి బాబ్జి,కర్రోతో బంగారు రాజు ఉన్నారు.

# బర్త్‌డే బేబీ నేహాశెట్టి

అందంతో పాటు తన నటనతో ప్రేక్షకుల్ని మెప్పిస్తోంది యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ నేహాశెట్టి. డీజే టిల్లు సినిమాతో టాలీవుడ్‌లో సూపర్‌హిట్ అందుకుంది.. ఈ సినిమాలో రాధికగా నేహాశెట్టి పెర్ఫామెన్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది.. డిజే టిల్లు సక్సెస్‌ను తన తర్వాత సినిమాలు



బెదరులంక 2012, రూల్స్ రంజన్ తో కొనసాగించింది ఈ భామ.. రూల్స్ రంజన్ సినిమాలో సమ్మోహనుడా..సాంగ్ చాట్ బస్టర్ అయ్యింది.. నేహాశెట్టి డ్యాన్సింగ్ టాలెంట్ చూపించిందీపా... తెలుగులో చేసిన మూడు సినిమాలు వరుసగా హిట్ కావటంతో నేహాశెట్టి హ్యాపెనింగ్ హీరోయిన్‌గా ఎదిగింది... అందుకే గ్లామర్ ప్లస్ పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న హీరోయిన్ కావాలనుకునే హీరోస్, డైరెక్టర్స్ నేహాశెట్టినే ప్రిఫేర్ చేస్తున్నారు.. హీరో విశ్వక్‌సేన్ తో కలిసి నేహాశెట్టి నటించిన గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమా త్వరలో విడుదల కానుంది.. సితార ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మిస్తుననంన ఈసినిమాకు కృష్ణచైతన్య దర్శకత్వం వహించారు. ఆడియెన్స్ నుంచి దక్కుతున్న ఆదరణ, టాలీవుడ్ తనపై పెట్టుకున్న నమ్మకంతో క్రేజీ లైనప్ చేసుకుంటోంది భామ.

# రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్'

నేషనల్ క్రష్ రష్మిక మందన్న లీడ్‌రోల్‌లో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్ ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మాణంలో రాహుల్‌రవీంద్ర డైరెక్టు చేస్తున్న ది గర్ల్‌ఫ్రెండ్ మూవీ రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించారు.. తాజాగా హైదరాబాద్‌లో షూటింగ్ ప్రారంభమైంది.. ఈసినిమాను ప్రముఖన నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్



మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు.. విద్య కొప్పినీడి , ధీరజ్ మొగలినేని నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ తాజాగా హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. సెట్‌లో అడుగుపెట్టిన హీరోయిన్ రష్మికకు దర్శకుడు రాహుల్ నిర్మాతలు ఎస్‌కెఎన్, ధీరజ్ మొగలినేని, వెల్‌కమ్ చెప్పారు.. 20 రోజులపాటు సాగే ఈ షెడ్యూల్‌లో రష్మికతోపాటు కీలక నటీనటులు పాల్గొంటారు.. వైవిధ్యమైన ప్రేమకథా చిత్రంగా రూపొందుతోంది..

# 'ఉపేంద్ర గాడి అడ్డా' సక్సెస్ మీట్

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా, ఆర్యన్ సుభాన్ ఎస్‌కె దర్శకత్వంలో ఎస్‌ఎస్‌ఎల్‌ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మించిన చిత్రం ఉపేంద్ర గాడి అడ్డా.. ఈచిత్రం సక్సెస్‌మీట్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు.. నిర్మాత కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ, మా బ్యానర్‌పై నిర్మించిన ఉపేంద్రగాడి అడ్డా చిత్రాన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు.. ఈ బ్యానర్‌పై భవిష్యత్‌లో రాబోయే చిత్రాలుకూడ కచ్చితంగా కంటెంట్ ప్రధానంగానే ఉంటాయన్నారు. కంటెంట్ లేకుండా మేం ప్రేక్షకుల ముందుకు రామని అన్నారు. మా బ్యానర్‌పై వచ్చే ప్రతి సినిమా మెసేజ్ ఓరియెంటెడ్‌గానే ఉంటాయన్నారు. త్వరలోనే ఈసినిమా ద్వారా వచ్చిన లాభాలను సేవా కార్యక్రమాలకు వినియోగిస్తామన్నారు.. ఉపేంద్ర గాడి అడ్డాను తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేయబోతున్నామని తెలిపారు. తుఫాన్ పోగానే చెన్నైలో భారీఎత్తున మీడియా సమావేశం పెట్టి ప్రమోషన్ చేస్తామన్నారు.. అలాగే




హిందీలో కూడ విడుదల చేయటానికి హక్కులు అడిగారని అన్నారు.. కార్యక్రమంలో హీరో ఉపేంద్ర మాట్లాడుతూ, నేను హీరోగా కెరీర్ స్టార్ట్ చేసినపుడు మా నాన్నగారు , ఆయన బృందం అండగా నిలిచారన్నారు.. నేను హీరోగా ప్రేక్షకులకు , డైరెక్టుగా కనెక్ట్ కావటంతో అందరూ నన్ను గుర్తుపట్టి అభినందించటం చాల సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు అర్యన్ సుభాన్, హీరోయిన్ సావిత్రి కృష్ణ తదితరులు మాట్లాడారు.

# రవితేజ 'ఈగల్' మాస్ ఆంథమ్

మాస్ మహారాజా రవితేజ తాజా యాక్షన్ ఎంటర్‌టైనర్ ఈగల్... కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో టాలీవుడ్ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కింది.



ఈచిత్రం వచ్చే ఏడాదిలో విడుదల కానున్న సినిమాల్లో ఒకటి... టీజర్ విడుదలైన తర్వాత క్రేజ్ నెక్స్ట్ లెవల్‌కు చేరుకుంది. ఇపుడు మేకర్స్ మ్యూజిక్ ప్రమోషన్స్‌ను స్టార్ట్ చేశారు.. గ్రామీణ పండుగ వేడుకలు జరుపుకుంటున్న గ్రామస్థులత కూడిన రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో ఆడు మచ్చా పాటను ఊరమాస్ ఆంథమ్‌గా కంపోజ్ చేశారు దావ్‌జాంద్.. రవితేజ తన గెటప్, డ్రెస్సింగ్ స్టైల్ పరంగా విభిన్నంగా మాస్‌గా కన్పించారు.. నల్లచొక్కా, ధోతి ధరించి మెడలో రుద్రాక్ష మాలతో పూర్తిగా కొత్త అవతార్‌లో ఆకట్టుకున్నారు. ఆయన మల్టిపుల్ షేడ్స్ ఉన్న పాత్రలో నటిస్తున్నారు... అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిసోతనంది. కావ్య థాపర్ మరో హీరోయిన్. నవదీప్, మధుబాల ఇతర ముఖ్య పాత్రల్లోకన్పించనున్నారు..కార్తీక్ ఘట్టమనేని ఎడిటింగ్, దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి మణిబాబు కరణంతో పాటు దర్శకుడు స్వయంగా స్క్రీన్ ప్లే అందించారు. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.సంక్రాంతి కానుకగా జనవరి 13న థియేటర్లలో విడుదల కానుంది.

# వెరీ హ్యాపీ ఫిల్మ్: నాని

**నాచురల్ స్టార్ నాని తాజా చిత్రం హాయ్ నాన్న.. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. శ్రుతిహాసన్ ప్రత్యేక పాత్రలో అలరించనున్నారు ఈచిత్రం ఈనెల 7న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. ఈనేపథ్యంలో నాని మీడియాతో మాట్లాడారు.**



**ప్రమోషన్స్‌లో కన్నడ హీరో శివరాజ్‌కుమార్‌ను కలిశారు కదా.. ఏం మాట్లాడారు?**

సరదాగా జనరల్ టాపిక్స్ ..సినిమాల గురించి మాట్లాడుకున్నాం.. ఆయన ఒకసారి మనం ఇద్దరం కలిసి ఒక పాటకు డ్యాన్స్‌చేస్తే బావుంటుందని ఫోన్‌చేశారు.. కానీ అది కుదరలేదు.. అలాంటిది కుదిరితే.. చేద్దామని అనుకున్నాం.. ఆయన ఇప్పటి వరకు దాదాపు 136 సినిమాలు చేశారట... మా జనరేషన్‌లో అలాంటి నెంబర్‌ను టచ్ చేయలేమని చెప్పాను (నవ్వుతూ)

**హాయ్ నాన్న విషయంలో చాలా ఎమోషనల్‌గా కన్పిస్తున్నారు.. ఇందులో ఎమోషనల్ ఘాడత ఉంటుందా?**

హాయ్ నాన్న చాలా హ్యాపీ ఫిల్మ్.. జెర్సీ చూసి బయటకు వచ్చినపుడు ప్రేక్షకుల్లో ఒక రకమైన ఎమోషన్ ఉంటుంది.. కానీ హాయ్‌నాన్నకిమాత్రం ప్రేక్షకులునవ్వులతో బయటకు వస్తారు. ఈ ఆనందంలోనే మనసుని హత్తుకునే ఎమోషన్ హై ఉంటుంది..

**హాయ్ నాన్న కథ విన్నపుడు మిమ్మల్ని ఆకట్టుకున్న అంశం ఏంటి?**

దర్శకుడు శౌరుయన్ ఈ కథచెప్పినపుడు చాలా హై ఇచ్చింది.. యాక్షన్ సినిమాల్లో ఒకరకమైన ఎనర్జీ ఉంటుంది.. యానిమల్‌తో సహా ఈ ఏడాది వచ్చిన చాలా యాక్షన్ చిత్రాలు కావాల్సిన దానికంటే ఎక్కువగానే స్పైసీ పంచాయి.. అయితే స్పైసీ తర్వాత స్వీట్ క్లేవింగ్ ఉంటుంది.. ఆ స్వీట్‌ను ఇచ్చే సినిమాలే లేవు. హాయ్ నాన్న ఆ లోటుని తీరుస్తుంది.. ఈ ఏడాదిఅన్ని ఐటమ్స్ పెట్టారు కానీ, ముగించే ఐటెంగా నేనుపెడతా.. (నవ్వుతూ)

**ఈచిత్రంపై కచ్చితంగా కాన్ఫిడెంట్‌గాకన్పిస్తున్నారు.?**

అది హాయ్‌నాన్న కంటెంట్ ఇచ్చిన నమ్మకం. ఏదైనా సినిమానుచూసినపుడు అది నచ్చితే మొదట సోషల్‌మీడియాలో సినిమాను అభినందిస్తూపోస్ట్ పెడతాను.. తాజాగా వచ్చిన యానిమల్‌కు కూడా అలా చేశాను. అది ఒక ప్రేక్షకుడిగా నా అనుభూతి.. హాయ్ నాన్నను ఒక ప్రేక్షకుడిగా చూసినపుడు అదే గొప్ప అనుభూతి కల్గించింది. అదే ఈ నమ్మకాన్ని ఇచ్చింది.

# చేగువేరా బయోపిక్.. 'చే' రిలీజ్ డేట్

క్యూబా పోరాటయోధుడు చేగువేరా.. జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన చిత్రం చే... ప్రపంచంలోనే తొలిసారి భారతీయ చలనచిత్ర పరిశ్రమలో రూపొందిన చేగువేరా బయోపిక్ ఇది.. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్‌పై బిఆర్ సభాపత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ దర్శకత్వం వహించారు.. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మించారు.. ఈమూవీలో లావణ్య సమీరా, పూల సిద్దేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్ ,పసల ఉమామహేశ్వర్ కీలకపాత్రల్లో నటించారు.. రవిశంకర్ సంగీతం అందించారు.. సెన్సార్ పూర్తిచేసుకుని యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. వీరాంజనేయ పిక్చర్స్ ద్వారా 100కు పైగా థియేటర్లలో విడుదలకు సిద్ధమైంది.. చే మూవీ ఫస్ట్‌లుక్ రిలీజ్ చేసిన చేగువీరా కూతురు డాక్టర్ అలైదా గువేరా.. ఈమూవీ ట్రైలర్, టీజర్‌ను చూసి యూనిట్‌ను అభినందించారు. హీరో, దర్శకుడు బిఆర్ సభావత్ నాయక్ మాట్లాడారు.. పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ ఆరాధించే విప్లవ వీరుడు, యువత స్ఫూర్తి దాయుడు చేగువేరా జీవిత



చరిత్రను సినిమాగా తెరకెక్కించటం గర్వంగా ఫీలవుతున్నానని అన్నారు. ఆయన చేసిన పోరాటాలను, త్యాగాలను ఈచిత్రంలో చూపించామని తెలిపారు.. అప్పటి పరిస్థితులకు అద్దంపట్టే విధంగా చాలా జాగ్రత్తలు తీసుకుని, ఎక్కువ కాంప్రమైజ్ కాకుండా ఈసినిమాను రూపొందించినట్టు తెలిపారు. ఈమూవీ పోస్టర్‌ను స్వయంగా చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా విడుదల చేయటం గర్వంగా ఉందన్నారు. అంతేకాదుసంతోషంగా ఉందన్నారు.. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్‌కు విశేష స్పందన వస్తుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రమోషన్‌లో భాగంగా కాలేజీలకు వెళ్లినపుడు యువత నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు.. సినిమాపై మరింత నమ్మకం కల్గిందనాననరు. వీరాంజనేయ పిక్చర్స్ సంస్థ ద్వారా 100కు పైగా థియేటర్లలో డిసెంబర్ 15న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.




# కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం

**నితిన్ , శ్రీలీల జంటగా నటించిన చిత్రం ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. ఈసినిమాకు వక్కంతం వంశీ దర్శకుడు.. శ్రేష్ట్ మూవీస్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్, ఆదిత్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఎన్.సుధాకర్‌రెడ్డి , నిఖితారెడ్డి నిర్మించారు. రాజ్‌కుమార్ ఆకేళ్ల సమర్పకులుగా ఉన్నారు. ఈమూవీ డిసెంబర్ 8న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో హీరో నితిన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

రెండున్నరేళ్ల క్రితం వక్కంతం వంశీ, ఈ కథ లైన్ చెప్పారు...ఆ తర్వాత స్క్రిప్టుగా మారటానికి టైంపట్టింది.. గత ఏడాది ఈ మూవీ షూటింగ్ ప్రారంభమైంది.. నా గత సినిమా సరిగ్గా ఆడకపోవటంతో ఈ ప్రాజెక్టు మీద నేను ఎకునకవగా ఫోకస్ పెట్టాను.. ఈమూవీలోని ప్రతి సీన్, డైలాగ్ వక్కంతం వంశీ గారే రాశారు.. ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్.. చిత్రం పూర్తిగా వినోదాత్మకంగా ఉంటుంది.. జూనియర్ ఆర్టిస్టు క్యారెక్టర్ పోషించాను.. అలా అనివారికి ఉండే కష్టాలను చూపించ లేదు.. ఇపుడు ఆ కష్టాలనుచూపించినా జనాలను చూడరు.. ఎవరి కష్టాలు వారికే ఉన్నాయి... ఈ మూవీ పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ మోడ్‌లోనే ఉంటుంది.. ఈమూవీలో స్క్రీన్‌ప్లే కొత్తగా ఉంటుంది..



హీరో క్యారెక్టరైజేషన్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.. ఇప్పటి వరకు వంశీ రాసిన క్యారెక్టర్లలో ఈ క్యారెక్టర్ ది బెస్ట్ అనిచెప్పొచ్చు.. ఇందులో ఫాదర్ అండ్ సన్ సెంటిమెంట్ కాకుండా ఫాదర్ అండ్ సన్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది. కథ కొత్తది కాకపోయినా పాయింట్ కొత్తగా ఉంటుంది.. మేకింగత్, స్క్రీన్‌ప్లే కొత్తగా ఉంటుంది.. ఇలాంటి ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా ఈసినిమా ఈ మధ్యకాలంలో రాలేదని మా అభిప్రాయం.. ఆ భర్తీని ఇపుడు ఈసినిమా ఫిల్ చేస్తుంది.. కుటుంబ మంతా చూడదగ్గ వినోదాత్మక చిత్రంఆ ఉంటుంది. ఓ కమర్షియల్ సినిమా లో హీరోయిన్ పాత్ర ఎలా ఉంటుందో.. శ్రీలీల పాత్ర ఉంటుంది. రాజశేఖర్ గారి పాత్ర సెకండాఫ్‌లో ఉంటుంది.. అయన వచ్చాకేసినిమా నెక్స్ట్ లెవల్‌కు వెళుతుంది.. నాగవంశీగారితో నాకు మంచి సాన్నిహిత్యం ఉంది.. అందుకే ట్విట్టర్‌లో అలా సంభాషించుకుంటాం... నెక్స్ట్ వారి బ్యానర్‌లో ఓసినిమా చేస్తున్నాను.

# మనసుకు హాయినిచ్చే మ్యూజిక్

**నాచురల్ స్టార్ నాని హెల్సమ్ ఫీల్‌గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ హాయ్ నాన్న... వైర ఎంటర్‌టైన్‌మెంట్ తొలి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈచిత్రంతో శౌర్యున్ దర్శకుడిగా పరిచయం అవుతునాననరు.. ఇందులో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది.. శ్రుతిహాసన్ కీలకపాత్రలో కన్పించనున్నారు.. బేబీ కియారా ఖన్నా మరో కీలకపాత్రలో నటించింది.. ఈచిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల నిర్మించారు.. ఈచిత్రం ఈనెల 7వతేదీన విడుదల కానుంది.. ఈ నేపథ్యంలో సంగీత దర్శకుడు అబ్దుల్ వహాబ్ మీడియాతో మాట్లాడారు.**

**తెలుగులో చేసిన తొలి చిత్రంతోనే ఇక్కడ చాలా మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ ఆదరణ ఎలా అన్పిస్తోంది?**



చాలా ఆనందంగా ఉంది.. అయితే ఇంకా చాలా నేర్చుకోవాలి... ప్రతి సినిమా ఒక పరీక్షే.. ప్రతి సినిమా ఒక లెర్నింగ్ ఎక్స్‌పీరియన్స్.. ఇంకా కొత్తగా ఎక్స్‌ప్లోర్ చేయాలి.. హాయ్ నాన్న చిత్రం నన్ను నేను ఎక్స్‌ప్లోర్ చేసుకోవటానికి తోడ్పడింది.

**దర్శన, సమయమా...ఈరెండు పాటలకు చాలా మంది పోలికలు తీసుకొస్తునాననరు..దీని గురించి;?**

ఈ పోలిక తీసుకురావటం సహజమ.. ఎందుకంటే దర్శన, సమయమా... .ఈ రెండు పాటల మొదటి నోట్ ఒకేలా ఉంటుంది.. కానీ దర్శన.. కంటే క్లాసిక్ కంపోజిషన్ సమయంలో విన్పిస్తుంది.. అయితే ఆడియెన్స్ చాలా తెలివిగా, అప్‌డేట్‌గా ఉంటారు.. దర్శన..తో పోలిక పెట్టటం ఆనందమే.. రెండు పాటలు వైరల్ అయ్యాయి..

**నిరంతరం కొత్త ట్యూన్స్ ఇవ్వటం కోసం ఏమైనా జాగ్రత్తలు తీసుకున్నారా?**

నా వరకూ.. దర్శకుడు విజన్‌ను ఫాలో అవుతాను.. హాయ్ నాన్న విషయానికొస్తే.. నేను మా మ్యూజిక్ టీం దర్శకుడు శౌర్యున్‌కి ఏం కావాలో అది ఇవ్వటానికే ప్రయత్నించాం... హాయ్ నాన్న వెరీ సాఫ్ట్ రొమాంటిక్ మూవీ.. సంగీతం కూడా అంతే సాఫ్ట్‌గా ఉంటుంది.. మీరు బాగా పరిశీలిస్తే.. హాయ్ నాన్నలో లైటింగ్ విజువల్స్ మ్యూజిక్ ఇవన్నీ.. చాలా ఆహ్లాదకరంగా మనసుకి ప్రశాంత ఇచ్చేలా ఉంటాయి.

**ఈ మధ్యకాలంలో పాటల్లో చరణాలు ఉండటం లేదు కదా.. దీనిపై మీ అభిప్రాయం?**

ఇది పూర్తిగా దర్శకుడు చేతిలో ఉంటుంది.. హాయ్ నాన్న సినిమా గురించి చెప్పాలంటే.. లాస్ట్ వీక్ వర్క్ పూర్తిచేసినప్పటికీ ఇంకా ఈసినిమా హ్యాంగోవర్ లోనే ఉన్నాను.. దర్శకుడు పాటల్ని అద్భుతంగా ప్రజెంట్ చేశారు.. సినిమా చూసినపుడు నేనే సర్‌ప్రైజ్ అయ్యాను.. పల్లవి ఒక చోట, చరణం మనకు సర్‌ప్రైజ్ ఇచ్చేలా మరో చోట చాలా అద్భుతంగా కుదిర్చారు.. సమయమా.. పాట శైలి చాలా భిన్నంగా ఉంటుంది...

**హాయ్ నాన్న చూసినపుడు ఎలా అన్పించింది?**

వంది వందశాతం నమ్మకంతో చెబుతున్నా.. ప్రేక్షకులకు చాలా కొత్తఅనుభూతిని ఇచ్చే చిత్రమిది.. తెలుగు ప్రేక్షకులు విభిన్నమైన చిత్రాలనుచూస్తారు... ఇక్కడ చాలా గొప్ప కథలు వచ్చాయి. అందులో హాయ్ నాన్న కూడ తనకంటూ ఒక ముద్ర వేసుకుంటుంది... నానిగారి నటన అద్భుతంగా ఉంటుంది.. నాని గారిని నాచురల్‌స్టార్ అని ఎందుకు పిలుస్తారో ఈసినిమా చూసిన తర్వాత అర్థమైంది..

**కొత్తగా చేస్తున్న చిత్రాలు?**

శర్వానంద్‌గారు, శ్రీరాం ఆదిత్య సినిమాకు చేస్తున్నాను.. అలాగే రష్మిక మందన్న గారి గర్ల్ ఫ్రెండ్ చిత్రానికి పనిచేస్తున్నాను.

# మీ కాళ్లపై మీరు నిలబడాలి ..



భర్త మరణిస్తే.. పిల్లల కోసం ఆ బాధను దిగమింగుకున్నారు. వాళ్లే ప్రాణంగా బతుకుతున్న ఆ తల్లి.. కూతురూ దూరమయ్యేసరికి కుంగిపోయారు. దాన్నుంచి బయటపడటానికి ధ్యాసను వంటపైకి మళ్లించిన ఆమె. పొరుగు రాష్ట్రాల్లో తెలుగు రుచులను పరిచయం చేశారు. ప్రముఖ హోటళ్లతో కలిసి పనిచేశారు. సుమిత్ర కలపటపు ప్రయాణం గూర్చి తెలుసుకుందాం...

పదేళ్ల వయసు నుంచే వంటలు చేయడమంటే సరదా. ఆ ఆసక్తే డిగ్రీలో హోమ్‌సైన్స్ తీసుకునేలా చేసింది. వంటల పుస్తకాలను కొని మరీ ప్రయత్నించేదాన్ని మాది విశాఖపట్నం. పెళ్లయ్యాక మావారి ప్రోత్సాహం తోడైంది. ఆయన మెరైన్ ఇంజినీర్. హాయిగా సాగుతున్న నా జీవితంలో ఆయన అనారోగ్యంతో కుదుపొచ్చింది. ఎన్ని ఆసుపత్రులు తిప్పినా సమస్యేంటో తెలియలేదు. చివరకు క్యాన్సర్‌గా తేలినా.. ఆలస్యమైపోయింది. ఇద్దరుచిన్న పిల్లలు. బాధ దిగమింగుకొని వాళ్ల భవిష్యత్తు గురించి ఆలోచించి వస్త్ర వ్యాపారం మొదలుపెట్టా. ఆదాయం బాగుంటుందని బెంగళూరుకి మారితే.. అక్కడ ఎవరూ సరిగా డబ్బులే ఇచ్చేవారు కాదు. దీంతో వ్యాపారం మాని ఉద్యోగాలెన్నో చేశా. పెద్ద సిటీ, పిల్లల చదువులు. ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నా.

**అలా అనుకునేంతలో...** చదువు పూర్తవుతూనే అమ్మాయికి ఉద్యోగం వచ్చింది. నేనూ ఇంట్లోనే పేయింగ్ గెస్ట్‌గా కొందరు అమ్మాయిల్ని చేర్చుకొని వండి పెట్టేదాన్ని. అమ్మాయికి పెళ్లైంది, అబ్బాయి నేవీ ఆఫీసర్ అయ్యాడు. అంతా బాగుంది అనుకునేంతలో అమ్మాయి న్యుమోనియాతో చనిపోయింది. ఆ బాధను తట్టుకోవడం నా వల్ల కాలేదు. దీనికితోడు బాబూ ఉద్యోగరీత్యా దగ్గరుండేవాడు కాదు. ఒంటరితనం మరింత కుంగదీసింది. అప్పుడు ఓ అమ్మాయి ' మీ వంట చాలా బాగుంటుంది. ముంబయిలో ఒకామె హోమ్ చెఫ్‌గా అతిథులకు వండిపెడుతోంది. మన దగ్గర అలాంటి వారెవరూ లేరు. మీరూ ప్రయత్నించొచ్చుగా. నలుగురి మధ్యా ఉంటే మీకూ ప్రశాంతంగా ఉంటుంది అంది. ఫేస్‌బుక్‌లో 'సుమీస్ కిచెన్' ప్రారంభించి, వారాంతాల్లో, సెలవుల్లో భోజనానికి ఆహ్వానించేదాన్ని. అయితే శాకాహారమే! 15 రకాల వంటలు చేసిపెట్టేదాన్ని. తొలిరోజుల్లో ఉద్యోగం కోసం ఇక్కడికొచ్చిన తెలుగువాళ్లు వచ్చేవారు. తర్వాత ఇతరులూ రావడం మొదలుపెట్టారు.

**మూడు వారాల ముందే...** అప్పట్లో ఫుడ్ బ్లాగర్లకు చాలా డిమాండ్ కొంతమందిని ఇంటికి ఆహ్వానించి వండిపెట్టా. నచ్చి మంచి రివ్యూలు పెట్టారు. దాంతో ఫోన్ కాల్స్ వెల్లువలా వచ్చేవి. రెండు మూడు వారాల ముందే బుకింగ్స్ నిండిపోయేవి. కొందరు వేడుకలకు ఆర్డర్లు ఇచ్చేవారు. వైజాగ్ వచ్చినపుడు ఆవకాయలూ పట్టిచ్చేదాన్ని. నా వంటలను మెచ్చి విదేశీయులను తీసుకొచ్చేవారు. వంటలన్నీ నేనే స్వయంగా చేసేదాన్ని. అచ్చం మా అమ్మలా చేశారు. ఇంటి భోజనం గుర్తొచ్చింది అంటోంటే చాలా ఆనందమేసేది. వారాంతాల కోసం ఎదురు చూసేదాన్ని. వచ్చినవాళ్లూ సాయంత్రం వరకూ గడిపి వెళ్లేవారు. అలా గుర్తింపు రావడంతో ఐటిసి సహా పలు స్టార్ హోటళ్లు ఫుడ్ ఫెస్టివల్స్ కోసం ఆహ్వానించేవి. 3-7 రోజులు నా వంటలే ఉంటాయి. టికెట్లు, వసతి సౌకర్యాలన్నీ వాళ్లే చూసుకుంటారు. ఢిల్లీ, ముంబయి.. ఇలా చాలా నగరాలే తిరిగా. తాజాగా ముంబయిలో ప్రముఖ హోటల్‌లోనూ నిర్వహించా. 2015 నుంచి హోమ్ చెఫ్‌గా నా ప్రయాణం మొదలైంది. రెస్టారెంట్స్ ఇండియా నుంచి 'బెస్ట్ హోమ్ చెఫ్' సహా ఎన్నో పురస్కారాలు అందుకున్నా దక్షిణ భారతదేశంలో ఇప్పుడు నాకు 61 ఏళ్లు అయినా ఇంకా ఏదో ప్రయత్నించాలన్న తపనే. మా అబ్బాయీ నీకేది చేయాలనిపించినా చేయమని ప్రోత్సహిస్తాడు. అందుకే ఇటీవలే మాస్టర్ చెఫ్ ప్రయత్నించి, ఎంపికయ్యా, ఎవరి జీవితమూ ఒకలా ఉండదు. ఒకరిపై ఆధారపడకుండా మీ కాళ్లపై మీరు నిలవండి. అదే మీ గుర్తింపు.. నేను అనుభవపూర్వకంగా తెలుసుకున్న పాఠమిది. ❑

# జుట్టుకు వంట సోడా..



ఆయా సీజన్లకు తగ్గట్టు శరీరమెలా స్పందిస్తుందో, జుట్టు ఆరోగ్యం కూడా మారుతూ ఉంటుంది. చలి కాలంలో చుండ్రు సమస్య వేధిస్తుంది. దీన్ని దూరంగా ఉంచాలంటే కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు.

- చలికాలంలో మాడుపై చర్మం పొడారి, చుండ్రు ఎక్కువగా పెరగ డానికి కారణమవుతుంది. దీనివల్ల దురద, ఇన్ఫెక్షన్లూ వస్తాయి. నిర్లక్ష్యం చేస్తే శిరోజాలు రాలే ప్రమాదాన్ని ఆపలేం. అందుకే, ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి. అలాగని గాఢత ఎక్కువగా ఉన్న షాంపూల వినియోగం సమస్యను రెట్టింపు చేస్తుంది.
- వంటసోడాలో తగినన్ని నీళ్లు కలిపి మాడుకి రాసి అయిదు నిమిషాలుంచాలి. ఆ తర్వాత మృదువుగా చేతులతో రుద్దుతూ గోరువెచ్చని నీటితో శుభ్రపరిస్తే మృతకణాలు దూరమవుతాయి. చుండ్రు సమస్య వదిలిపోవడంతో దురద, శిరోజాలు రాలడం వంటివాటికీ చెక్ పెట్టొచ్చు.
- తలస్నానానికి ముందు తాజా కలబంద గుజ్జును మాడు నుంచి చివర్ల వరకే రాసి అరగంట ఆరనివ్వాలి. తరువాత గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఇలా వారానికి రెండు సార్లైనా చేస్తే.. చుండ్రు దూరమవుతుంది. రక్తప్రసరణ బాగా జరిగి జుట్టు రాలడాన్ని అరికడుతుంది. కలబంద గుజ్జులోని యాంటీ ఫంగల్ గుణాలు పొడారడం, దురద వంటివన్నీ దూరం చేస్తాయి.
- తలస్నానానికి పది నిమిషాల ముందు నిమ్మరసాన్ని రాసి తర్వాత శుభ్రపరిస్తే చాలు. ఇందులోని ఎసిడిటీ మాడుపై పిహెచ్ స్థాయులను సమన్వయం చేస్తుంది. చుండ్రు పోవడానికి దోహదపడుతుంది.
- పెరుగును తలకు పట్టించి అరగంట ఆరనివ్వాలి. ఆ తర్వాత గాఢత తక్కువగా ఉన్న షాంపుతో తలస్నానం చేస్తే చాలు. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ చుండ్రును తరిమికొడుతుంది. జుట్టుకు మాయిశ్చరైజర్‌లా పనిచేసి మృదుత్వాన్నిస్తుంది. ❑

# వెచ్చని ఫ్యాషన్



వాతావరణం చల్లగా ఉంటే వెచ్చదనం కోసం ఏ జర్కినో, స్వెట్టరో వేసుకుంటాం. చేతులకీ, కాళ్లకీ గ్లౌజులు ధరిస్తాం. మరి ఇవి సాధాసీదాగా ఉంటే ఎలా? అందుకే చల్లని వాతావరణంలో వెచ్చగా, ఫ్యాషన్‌గా ఉండాలంటే ఈ నయా క్రోషెట్ షూలు, బ్యాగులు ట్రై చేయాల్సిందే. మన అభిరుచులకి దగ్గట్టుగా, ఫ్యాషన్ ప్రియులు మెచ్చేట్టుగా చేతులతో తయారు చేశారు వీటిని. వివిధ రంగులు, డిజైన్లతో వీటిని తయారు చేస్తున్నారు. భలే అందంగా ఉన్నాయి కదూ.. మీరూ ఓ లుక్ వేసేయండి మరి.













# బ్లూ టీ తాగితే అందం, ఆరోగ్యం..


చాలా మందికి పొద్దున లేవగానే టీ తాగనిదే రోజు గడవదు. గ్రీన్ టీ, జింజర్ టీ, బ్లాక్‌టీ, మసాలా టీ వంటి ఎన్నో వెరైటీలు ఇప్పుడు మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు ఈ మధ్య కాలంలో బాగా ట్రెండ్ అవుతున్నటీ బ్లూ టీ.అపరాజిత పూలతో ఈ టీని తయారు చేస్తారు.

- ❖ బ్లూ టీనే బటర్‌ఫ్లై పీ ఫ్లవర్ టీ, శంఖు పువ్వు అని కూడా పిలుస్తారు. ఇది నీలం రంగులో ఉంటుంది.
- ❖ బ్లూ బటర్ ఫ్లై పీ ఫ్లవర్స్‌ను నీటిలో మరిగించి ఈ హెర్బల్ టిని ప్రిపేర్ చేస్తారు.
- ❖ .ఇందులోని ఆంథోసైనిస్ సమృద్ధిగా ఉండటం వల్ల ఈ టీ వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.
- ❖ యాంటీ మాక్సిడెంట్లు బ్లూ టీలో ఎక్కువగా ఉంటాయి. ప్రతిరోజూ ఈ టీని తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది.
- ❖ బ్లూ టీ తాగడం వలన వాంతులు, వికారం నుంచి ఉపశమనం పొందవచ్చు.
- ❖. బ్లూ టీలో ఉంటే యాంటీ గ్లైసటీన్‌ప్రార్టీస్ వలన చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ముడతలు రాకుండా యవ్వనంగా కనిపిస్తారు.
- ❖ బ్లూ టీలో ఆంథోసైనిన్ కారణంగా జుట్టు రాలడం సమస్య తగ్గుతుంది.
- ❖. షుగర్ పేషెంట్స్ రెగ్యులర్ టీ కాకుండా బ్లూ తాగితే మంచిదని డాక్టర్లు సూచిస్తున్నారు.
- ❖ అలసట, చికాకుగా ఉన్నప్పుడు ఈ బ్లూ టీ తాగితే వెంటనే ఉపశమనం లభిస్తుంది.
- ❖ బ్లూ టీలో కెఫిన్ ఉండదు. కాబట్టి రోజుకు రెండుసార్లు అయినా హ్యాపీగా ఈ టీని తీసుకోవచ్చు. ❖. ఈ టీ బరువు తగ్గడానికి సహాయపడుతుందని అధ్యయనాల్లో తేలింది. ❖డిప్రెషన్, యాంక్సైటీగా అనిపించినప్పుడు బ్లూ టీ ఓ కప్పు తాగితే వెంటనే మూడ్ ఛేంజ్ అయ్యి యాక్టివ్ అవుతారట. ❑



## చెలి చిట్కా

ఇంగువను శుభ్రమైన వస్త్రంలో మూటకట్టి.. వడియాల డబ్బాలో వేయాలి. ఇలా చేస్తే వేయించినప్పుడు అవి మంచి వాసన వస్తాయి.



# జీవనశైలి, ఆలోచనలు మార్చుకోండి..

వ్యథ

**ప్రశ్న:** నాకు చిన్న వయస్సులోనే వృద్ధాప్యం ఛాయలు కనిపిస్తున్నాయి. 35 ఏళ్ళ వయస్సులోనే 65 ఏళ్ళ వృద్ధురాలిలాగా కనిపిస్తున్నాను. ఐదు అడుగుల రెండు అంగుళాలు ఉన్నా నేను 80 కిలోల బరువు ఉన్నాను. ఒక కిలో మీటరు దూరం నడిచినా, ఒక అంతస్తు మెట్లు ఎక్కినా ఆయాసం వస్తుంది. తినక పోతే నీరసం, తింటే అజీర్తి అన్నట్టుగా ఉంటుంది. గ్యాస్ట్రిక్ ట్రబుల్ బాధిస్తోంది. ఒక్కోసారి పడుకున్నప్పుడు ఊపిరి అడని పరిస్థితి వస్తుంది నెల రోజుల నుంచి ఎడమ చేయి, ఎడమకాలు సచ్చుపడినట్టు అనిపిస్తోంది. చేయి పూర్తిగా పైకి లేపలేకపోతున్నాను. డాక్టరుకు చూపిస్తే అన్ని పరీక్షలు చేసి శారీరక సమస్యలు ఏవీ లేవని చెప్పారు. థైరాయిడ్ సమస్య కూడ లేదన్నరు. శరీర బరువు, మానసిక ఒత్తిడి తగ్గించుకోమని సలహా ఇచ్చారు. నడిస్తే ఆయాసం వస్తోంది. చిన్న చిన్న వ్యాయామాలు కూడా చేయలేక పోతున్నాను. డైటింగ్ చేద్దామంటే మరింత నీరసంగా ఉంటోంది. ఈ పరిస్థితిలో బరువు తగ్గడం ఎలాగో అర్థం కావడం లేదు. ఇక నా జీవితమే సమస్యల వలయం కుటుంబ వ్యక్తిగత, ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఒత్తిడి ఎలా తగ్గించుకోవాలో అర్థం కావడం లేదు. నాకు 18 ఏళ్ళ వయస్సులోనే పెళ్లయింది. రెండేళ్ల తరువాత ఒక బాబు పుట్టాడు. మావారికి మరొక ఆమెతో వివాహేతర సంబంధం ఉండేది నేను మొదట్లో గొడవపడినా తరువాత సర్దుకున్నాను. అయితే అటు వైపు సమస్యలు ఎక్కువ అయ్యాయి. ఆమె భర్తకు విషయం తెలిసి చాలా రాద్ధాంతం చేశారు. ఏమయ్యిందో తెలియదుకాని మావారు హఠాత్తుగా ఆత్మహత్య చేసుకున్నారు. ఇద్దరం బాబుతో కలిసి సినిమాకు వెళ్ళాము మధ్యలో ఆయన లేచి బయటికి వెళ్ళి టీ తాగి వస్తానని చెప్పి వెళ్ళారు. ఎంతసేపైనా రాకపోయే సరికి ఇంటికి వెళ్ళిపోయి ఉంటారని భావించాను. సినిమా పూర్తికాగానే బయటికివచ్చి చూశాను. ఆయన కనిపించకపోవడంతో ఆటోలో ఇంటికి చేరుకున్నాను. బయటి తాళంతీసి లోపల గొళ్లెం పెట్టి ఉంది. మావారి వద్దకూడా తాళం చేయి ఉంటుంది, కాబట్టి తాళం తీసుకుని లోపల గడిపెట్టుకుని పడుకున్నారని భావించి తలుపు తట్టాను ఎంతకూ తీయకపోయేసరికి బెడ్‌రూం వైపు వెళ్ళి కిటికీ సదులో చూశాను. ఆయన ఉరివేసుకుని చనిపోయారు గుండెలు అవిసేల ఏడుస్తూ ఇరుగు పొరుగు వారి సాయంతో తలుపు బద్దలు కొట్టిలోనికి వెళ్ళాను తరువాత బతుకు తెరువు కోసం ఒక షాపులో సేల్స్‌గర్ల్‌గా చేరాను. అక్కడ షాపు యజమాని నుంచి లైంగిక వేధింపు ఎదురుఅయ్యాయి. జీవనసమరంలో మరోమార్గం లేక లొంగిపోయాను. ఆయన సాయంతో నా కదుకుని మంచి పేరున్న స్కూల్లో చదివిస్తున్నాను. మూడు నెలల క్రితం తనతో పాటు పదవతరగతి చదువుతున్న అమ్మాయితో పాటు ఎక్కడికో వెళ్ళిపోయాడు. పోలీసులు వెదికి పట్టుకొచ్చారు కౌన్సెలింగ్ చేసి ఇద్దరిని విడదీశారు. అయినా మావాడు చదువుమానేసి ఆ అమ్మాయే లోకంగా ఉన్నాడు. ఈ పరిస్థితులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదు. దీంతో మనసు మరింత ఒత్తిడికి లోనవు తున్నది. ఆత్మహత్య చేసుకుంటే కొడుకు అనాథ అవుతాడన్న భయంతో బతుకుతున్నాను నాకు సరైన మార్గదర్శనం చేయండి.

- ఒక సోదరి, నెల్లూరు.



డాక్టర్ ఎస్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**జవాబు:** అమ్మా! మీ సమస్యను మానవీయ కోణంలో అర్థం చేసుకున్నాను. జీవితం సముద్ర ప్రయాణం లాంటిది ఎన్నో ఆటుపోట్లు ఎదురవుతుంటాయి. అయితే ఆత్మవిశ్వాసం, జీవన నైపుణ్యాలతో అన్నింటిని అధిగమించాలి. మీరు శారీరకంగా బాధపడటానికి కారణం అధిక బరువు, అధిక బరువుకు మూలం జీవనశైలి మానసిక ఒత్తిడి రోజంతా మీరు షాపులో పనిచేయడం వల్ల సరైన వ్యాయామం ఉండదు. పైగా ఒత్తిడి పెరుగుతుంది. దీనికి తోడు భర్తలేక పోవడం, మనసు చంపుకుని వ్యవహరించవలసిరావడం వల్ల మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఒత్తిడి, డిప్రెషన్ ఉన్నవారు కొందరు బరువు పెరిగే అవకాశాలు ఉన్నాయి. ఒత్తిడి వల్ల కొందరు అధికంగా ఆహారం తీసుకుంటుంటారు. మీకున్న ఆయాసం గ్యాస్టిక్‌ట్రబుల్ చేయి, కాలు సమస్యకు అధిక బరువు ఒత్తిడి మూలం ఇక మీ అబ్బాయి ప్రవర్తన వల్ల మరింత కృంగు బాటుకు గురయ్యారు. ఈ పరిస్థితులను పూర్తి అర్థం చేసుకుని, కారణాలు పరిష్కార మార్గాలను అన్వేషించండి. చాల సులభంగా బయటపడుతారు. మొదట మీ అబ్బాయికి కౌన్సెలింగ్ చేయించి అతనిలో పరివర్తన తీసుకుని రావడానికి ప్రయత్నం చేయండి. ఒకసారి న్యూరాలజిస్టును సంప్రదించి నాడీ సంబంధ సమస్యలు ఉన్నాయోమో తెలుసుకోండి. ప్రతి రోజు కనీసం అర్థగంట అయినా వ్యాయామం చేయండి. మొదటలో కొంత కష్టంగా ఉంటుంది. నెమ్మది నెమ్మదిగా అలవాటు చేసుకోండి. న్యూట్రిషినస్టు సలహామేరకు ఆహార అలవాట్లు మార్చుకోండి సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ చేయించుకోండి. మీ వ్యక్తిగత విషయాలను విశ్లేషించి నచ్చిన నిర్ణయం తీసుకోండి రోజు చక్కగా ఆలోచించడం అంటే వాస్తవికంగా ఆలోచించడం అలవాటు చేసుకోండి. ధ్యానం చేయడం వల్ల కూడ మంచి ప్రయోజనం ఉంటుంది. మొత్తం మీద జీవనశైలి ఆలోచనలను మార్చుకోండి. అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయి. ❑



# ముగ్గులకు ఆహ్వానం



ముగ్గుల సీజన్ వచ్చేసింది. న్యూఇయర్, సంక్రాంతి పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా వార్త 'చెలి' కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది... **సూచనలు**

☛ మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి. ☛ పేపర్‌కు ఒకవైపు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.☛ ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గులు కలర్‌తోపాటు క్వాలిటీ కూడా బాగా వుండాలి..☛ ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి. ☛ మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.☛ ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులను కాపీచేసి పంపితే వాటిని ప్రచురించం..☛ కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును. గతంలో పంపించిన ముగ్గులను మళ్లీమళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.

మెయిల్ : cheli@vaartha.com

# ఓం శ్రీ సాయి హనుమాన్

ఆధ్యాత్మికం



అది ఏప్రిల్ 1, 1918, సోమవారం, రంగ పంచమి పండుగ దినం, అటు షిరిడీలోను, ఇటు విల్లీపార్లేలోను పూజలు, అదే విశేషం. ఎందుకంటే సాయిబాబా తన తత్వాన్ని గ్రహించిన భక్తులనుఎంతగానో ప్రోత్సహిస్తాడు. నీవు నడిచే మార్గమే సరైనది అని తెలియ చేస్తాడు. ఆ భక్తులకు ప్రత్యేక్షంగా గాని, పరోక్షంగా గాని సాయితెలిపిన ఆమెదం, అందరకూ అనుసరణీయమే. శ్రీ నారాయణ మహాదేవ్ తోసర్ విల్లీపార్లే నివాసి. బాల్యము నుండి ఆధ్యాత్మిక తృష్ణ కలిగిన వ్యక్తి. 1910లో దాసగణు హరికథలను విన్న తోసర్‌కు సాయి గొప్పదనం తెలిసింది. 'సాయి జీవించే ఉన్నారా?' అని ప్రశించాడు తోసర్. అవును అన్నాడు దాసగణు. 5 రోజుల తర్వాత షిరిడీకి వెళ్ళి సాయిని దర్శించాడు. 1895లోనే ఆయన మెదటిసారిగా తన గురువును స్వప్నంలో దర్శించాడు. తనను గురు మార్గంలో ప్రభావితం చేసింది సాయిబాబాయేనని తెలుసుకున్నాడు. అటు తరువాత 6 నెలల్లో తొమ్మిది సార్లు షిరిడీకి వెళ్ళాడాయన. ఆయనే స్వయంగా సాయిబాబా తనకు ఎంతగా ఆధ్యాత్మిక పురోగతిని కల్పించాడో మాటలలో తెలుపలేనన్నాడు. సమస్త జీవులలోని తేడాలన్నీ మిధ్యయే అని, వాటిలో అంతర్లీనంగా ఉండే సత్యాన్ని గ్రహిస్తే, అంతా ఒకటిగానే ఉంటుందని సాయి ఆయనకు బోధించలేదు కాని తెలియచేశారు. అంతా ఏకమే అని సాయి ద్వారా గ్రహించాడు. ఆయన మొదటి నుండి హనుమంతుని భక్తుడు. 1918 విల్లీపార్లేలో ఎంతో ఖర్చుపెట్టి పెద్ద మందిరం కటించి అందులో హనుమతుని ప్రతిష్టించాడు. హనుమాన్ విగ్రహానికి పైన 'శ్రీ' అని, ఎడమ వైను 'శ్రీ సాయి' అని, కుడి వైను 'హను మాన్' అని చెక్కించాడు. అక్కడ వీలిఉ్ల పార్లేలో విగ్రహ ప్రతిష్ఠ జరుగు తుండ గా, అదే సమ యంలో షిరిడీలో సామయి తన స్వహ స్తాలతో మిఠాయిలు, బర్ఫీలు పంచిపెట్టారు. అంతేకాక ద్వారకామాయి మసీదులో సత్య నారాయణ పూజ కూడా వజే అను బ్రహ్మణు నిచే చేయిం చారు. 25 రూపా యలు వజేకు ఇవ్వమని అదేశిం చారు సాయి. ఆ మందిరమే 'శ్రీ సాయి హనుమాన్' మ ందిరమైంది. హనుమలో సాం యని దర్శించటం ఏకత్వానికి గుర్తు అటులనే మనమూ గుర్తింతుము గాక !

- యం.పి.సాయినాథ్




# ప్రొటీస్ గడ్డపై గెలవడం అంత సులువేమీ కాదు!

## టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా గడ్డమీద టెస్టు సిరీస్ గెలవడం అంత సులువేమీ కాదని టీమిండియా హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ అన్నాడు. సఫారీ పిచ్‌లపై బ్యాటింగ్‌చేయడం భారత బ్యాటర్లకు సవాలుతో కూడుకున్నదని అన్నాడు. ఐసిసిర్యాంకింగ్స్‌లో టెస్టు, వన్డే, టి20 ఇలా మూడు ఫారానమట్లలో నంబర్‌వన్‌గా కొనసాగుతున్న టీమిండియా ఇప్పటివరకూ దక్షిణాఫ్రికాతో ఒక్క టెస్టు సిరీస్‌కూడా గెలవలేదు. పటిష్టమైన జట్టుగా పేరొందిన భారత్ ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్‌లో రెండుసార్లువరుసగా ఫైనల్ చేరినప్పటికీ ప్రొటీస్ గడ్డమీద జెండా పాతలేకపోతోంది. అయితే తాజా పర్యటననేపథ్యంలో ఆ అపవాదు తొలగించాలని రోహిత్‌సేన పట్టుదలగా ఉంది. దక్షిణాఫ్రికా టూర్‌లోతాము ప్రతి ఒక్క ఆటగాడు ఒకే రీతిలో ఆడాలని తాము కోరుకోవడంలేదన్న ద్రవిడ్ ప్రతి ఒకనకరికోసం ప్రత్యేకప్రణాళికలు సిద్ధంచేస్తున్నట్లు తెలిపాడు. ముఖనయంగా యువ ఆటగాళ్ల ఒత్తిడికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఆడేలా చూడటమే లక్ష్యమని అన్నాడు. అలాంటపుడే వారినుంచి మానయచ్ విన్నింగ్స్ రావాలని ఆకాంక్షిసానతమన్నాడు. కాగా ఈనెల 10ఉంచి ప్రారంభం అవుతున్న దక్షిణాఫ్రికా టైర్‌లో టీమిండియా తొలుత టి20, వనేనడ సిరీస్‌లు ఆడుతుంది. ఆ తర్వాత 26వ తేదీనుంచిసెంచూరియన్, కేప్‌టౌన్ వేదికగా రెండు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌లో పాల్గొంటుంది.


# ఐసిసి ర్యాంకింగ్స్‌లో దుమ్మురేపిన బిష్ణోయ్




**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్‌మండలి ఐసిసి విడుదలచేసిన టి20 ర్యాంకింగ్స్‌లో టీమిండియా యువబౌలర్ రవిబిష్ణోయ్ సతానత చాటాడు. ఆస్ట్రేలియాతోజరిగిన ఐదు మానయచ్‌ల సిరీస్‌ను 4-1తో సొంతంచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లో తొమ్మిది వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్‌దిసిరీస్‌గా బిష్ణోయ్‌నిలిచి ఏకంగా టి20 బౌలర్ల ర్యాంకింగ్‌లో అగ్రస్థానానికి చేరాడు. గతవారం 664 పాయింట్లతో ఐదోస్థానంలో ఉన్న బిష్ణోయ్ ఐదు మ్యాచ్‌ల్లో సత్తాచాటి ఏకంగా టాప్‌లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం బిష్ణోయ్‌ఖాతాలో 699 పాయింట్లు ఉన్నాయి. ఆ తర్వాతరషీద్‌ఖాన్ 6982 పాయింట్లతో రెండోస్థానంలో ఉన్నాడు. 679 పాయింట్లతో వనిందు హసరంగ ఆదిల్‌రషీద్ సంయుక్తంగా మూడో ప్లేస్‌లో ఉన్నారు. ఇక టి20 బౌలర్ల రానయంకింగ్స్‌లో భారత్‌నుంచి టాప్ పదిలో ఉన్న ఏకైక బౌలర్ బిష్ణోయ్ కావడం గమనార్హం. అక్షర్‌పటేల్ 11వ స్థానంలో ఉన్నాడు. ఇక టి20 బ్యాటర్ల పరంగాచూస్తే టీమిండియా టి20 కెప్టెన్ సూర్యకుమార్‌యాదవ్ అగ్రస్థానంలో ఉన్నాడు. ప్రస్తుతం 855 పాయింట్లతో టాప్‌వన్ ప్లేస్‌లో ఉన్నాడు. తర్వాత స్థానంలో మహ్మద్‌రిజ్వాన్ ఉన్నాడు. ఆతడి ఖాతాలో 787 పాయింట్లు ఉన్నాయి. తర్వాత ఎయిడెన్ మార్‌క్రమ్(756), బాబర్ ఆజమ్ 734లు ఉన్నారు. ఇక భారత్‌ఋంచి టాప్ పదిలో రుతురాజ్ గైక్వాడ్ 688 పాయింట్లతో ఏడోస్థానంలో నిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో షకీబ్ అల్ హసన్ అగ్రస్థానంలో ఉంటే టీమిండియా ప్లేయర్ హార్దిక్ పాండ్యా మూడోస్థానంలో ఉన్నాడు. ఇక జట్ల ర్యాంకింగ్ విషయానికి వస్తే 265 రేటింగ్ పాయింట్లతో టీమిండియా అంతర్జాతీయ టి20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉంది. రెండోస్థానంలో ఇంగ్లండ్ 259 పాయింట్లతో ఉంది.

# బంగ్లాబ్యాటర్ ముష్ఫికర్ చెత్తరికార్డు!

**మీర్పూర్:** బంగ్లాదేశ్ వికెట్‌కీపర్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ చెత్తరికార్డు సాధించాడు. కివీస్‌తో జరుగుతున్న రెండో టెస్టులో అనూహ్యరీతిలో ఔట్ అయిన రహీమ్ బానయటింగ్‌చేస్తున్న సమయంలో డిఫెన్స్ ఆడిన బంతి వికెట్లమీదకు రావడంతో చేతితో ముష్ఫికర్ వెంటనే అడ్డుకున్నాడు. దీనితో అంపైర్లు అబ్‌స్ట్రక్టింగ్ద ఫీల్డ్‌ప్రకారం ఔట్‌గాప్రకటించారు. దీనితో ఆతడు నిరాశతో పెవిలియన్ చేరాడు. తొలిటెస్టులో విజయం సాధించిన బంగ్లాజట్టు మీర్పూర్ వేదికగా కివీస్‌తో రెండో టెస్టులో తలపడుతోంది. బంగ్లా తొలి ఇన్నింగ్స్ సందర్భంగా 41వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. కైల్ జేమిసన్ బౌలింగ్‌లోముష్ఫికర్ రహీమ్ డిఫెన్స్ ఆడిన బంతి బౌన్స్ అయి వికెట్లమీదకు దూసుకొచ్చింది. దీనితో వికెట్లను తాకుతుందనే భయంతో ముష్ఫికర్ ఆబాల్‌ను చేత్తో పక్కకు నెట్టేసాడు. బంతిని అడ్డుకున్నాడనే కారణంతో న్యూజిలాండ్‌ప్లేయర్లు ఔట్‌కోసం అప్పీలుచేసారు. కివీస్ అప్పీలుపై సంప్రదింపులు జరిపిన ఆన్‌ఫీల్డ్ అంపైర్లు థర్డ్ అంపైర్‌కు నివేదించారు. రీప్లేలో బంతినిముష్ఫికర్ రహీమ్ ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకున్నట్లు తేలడంతో అబ్‌స్ట్రక్టింగ్‌ద ఫీల్డ్ నిబంధన కింద రహీమ్‌ను ఔట్ అయినట్లుప్రకటించారు. దీనితో 35పరుగులు చేసిన రహీమ్ నిరాశతో పెవిలియన్‌కు చేరాడు. 18 ఏళ్ల సుదీర్ఘ అనుభవం ఉంది క్రికెట్‌రూల్స్ పూర్తిగా తెలిసిన ఆటగాడు ఇలా ఔట్‌కావడంపై నెటిజన్లు చెడుగుడు ఆడేస్తున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో ఇప్పటివరకూ పదిమంది ఆటగాళ్లు ఈ రకంగా ఔట్ కాగా 11వ ప్లేయర్‌గా రహీమ్‌చేరాడు. ఈజాబితాలో భారత మాజీఆటగాడు మొహిందర్ అమర్‌నాథ్‌కూడా ఉన్నాడు. ముష్ఫికర్ బంగ్లాతరపున ఇప్పటివరకూ 37 టెస్టుమ్యాచ్‌లు ఆడాడు. 265 వన్డేలు, 102 టి20లు ఆడిన అనుభవం ఆతడి సొంతం.




# పాండ్యా బాటలోనే మహ్మద్‌షమీ

## టైటాన్స్ మరో షాక్

**అహ్మదాబాద్:** ఐపిఎల్ 2024సీజన్ సమీపిస్తుండటంతో గుజరాత్ టైటాన్స్‌కు మరో షాక్ తగిలింది. జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా జట్టును వీడి తన పాత ఫ్రాంచైజీ ముంబయి ఇండియన్స్‌లోకి వెళ్లిన సంగతి తెలిసిందే. క్యాష్‌డీల్‌ట్రేడింగ్ ద్వారా పాండ్యాను ముంబయి ఇండియన్స్ తమ జట్టులోకి తెచ్చుకుంది. హార్దిక్ పాండ్యా కాంట్రాక్టు ధర రూ.15 కోట్లతోపాటు భారీ మొత్తంలో బదలీఫీజును కూడా గుజరాత్ టైటాన్స్‌కు చెల్లించి ట్రేడ్‌చేసింది. అయితే స్టార్‌పేసర్ మహ్మద్‌షమీ కూడా హార్దిక్ బాటలోనే వెళుతుండటంతో టైటాన్స్‌కు మళ్లీ షాక్ తగిలింది. షమీని ట్రేడింగ్ చేసానతమని ఒకఫ్రాంచైజీ కోరిందని టైటాన్స్ సిఇఒ కల్నల్ అర్వైందర్‌సింగ్ తెలిపారు. అయితే టైటాన్స్ మేనేజ్‌మెంట్‌ను కాకుండా సపోర్టింగ్ స్టాఫ్‌ను కలిసారన్నాడు. బిసిసిఐ,ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్ నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని అన్నాడు. అయితే మహ్మద్ షమీ ఆసక్తితోనే ఆ ఫ్రాంచైజీ సంప్రదించిందని ప్రచారం. ఆ ఫ్రాంచైజీ ఆర్సీబీ అయి ఉంటుందని ఫానయన్స్ చెపుతున్నారు. రిటెన్షన్‌ప్రక్రియ ముగిసిని ట్రేడింగ్‌కు 12వరకూ ఛాన్స్ ఇచ్చారు. దీనితో పక్కజట్లలోని ఆటగాళ్లకు ఫ్రాంచైజీలు గ్యాలం వేస్తున్నాయి. ఈనెల 19న ఐపిఎల్ మినీ వేలం జరుగనున్నది.

# లియోనల్ మెస్సీకి టైమ్స్ అవార్డు!




**బుడాపెస్ట్:** అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ మరో అరుదైన గౌరవం సాధించాడు. టైమ్ మ్యాగజైన్ అథ్లెట్ ఆఫ్‌ది ఇయర్‌గా ఎంపికయ్యాడు. మెస్సీ ఈ ఏడాది జులైలో మియామి క్లబ్‌లో చేరాడు. మొఇత్తం 14 గేమ్స్ ఆడి 11 గోల్స్‌కొట్టి జట్టును తొలిసారి లీగ్ విజేతగా నిలిపాడు. గతంలో అసాధ్యంగా కనిపించినవాటిని ఈఏడాది మెస్సీ సుసాధ్యం చేసాడు. ఆతడు ఇంటర్ మియామి జట్టుకు సంతకంచేసి అమెరికాను ఏకంగా సాకర్‌దేశంగా మార్చేశాడని టైమ్స్ పత్రిక ప్రశంసించింది.మెస్సీరాకతో ఎంఎల్‌ఎస్ టోర్నీ వీక్షకుల సంఖ్య భారీగాపెరిగిందని టైమ్ వెల్లడించింది. టికెట్‌ధరలు, విక్రయాలు కూడా బాగాపెరిగాయని వివరించింది. టైమ్‌నుంచి గతంలో ఈ అవార్డు అందుకున్న మైకెల్ ఫెల్ప్స్ (స్విమ్మింగ్), సిమోన్ బైల్స్(జిమ్నాస్టిక్స్) వంటి వారి సరసన మెస్సీచేరాడు. ప్యారిస్ సెయింట్ జర్మన్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహించిన మెస్సీ కాంట్రాక్టు ముగియగానే తన పుట్టిల్లు వంటి బార్సిలోనా క్లబ్‌లో తిరిగి చేరాలనుకున్నాడు. కానీ మియామీ లేదా సౌదీ లీగ్‌లో ఆడాలనిభావించాడు. ఈనేపథ్యంలోనే 20 మిలియన్ డాలర్లకు మియామి ఒప్పందం చేసుకుంది. ఎనిమిదోసారి బాలన్ డి ఓర్ అవార్డును మెస్సీ సాధించాడు. ఈ అవార్డుపొందినవారిలో క్రిస్టియానో రొనాల్డో ఐదుసార్లు పొందిన రికార్డు ఆతనిపేరిట ఉంది.

# దక్షిణాఫ్రికా టూర్‌కు దీపక్‌చాహార్ దూరం!

**ముంబయి:** గాయంతో చాలారోజులు గ్రౌండ్‌కు దూరం అయిన టీమిండియా బౌలర్ దీపక్ చాహర్ ఆస్ట్రేలియాతో జరిగిన టి20 సిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. ఈనరకమంలోనే పదినుంచి దక్షిణాఫ్రికాతోజరిగే వన్డే, టి20 సిరీస్‌లకు కూడా ఎంపికయ్యాడు. నాలుగో టి20 ఆడిన చాహర్ ఆసీస్‌తో ఐదో టి20కి మెడికల్ ఎమర్జన్సీ కారణంగా ఇంటికి వెళ్లిపోయాడు. దీపక్ చాహర్ తండ్రి ఆరోగ్యం క్షీణించడంతో ఆసుపత్రికి వెళ్లాల్సి వచినచంది. అయితే ప్రొటీస్‌తో టి20, వన్డేసిరీస్‌లు ఆడేందుకు మొదటి విడతలో భారత ఆటగాళ్ల దక్షిణాఫ్రికాకువెళ్లారు.

కానీ దీపక్ చాహర్ మాత్రం విమానం ఎకనకలేదు. దీనితో ఆతడు ఈపర్యటనకు అందుబాటులో ఉండకపోవచ్చన్న ప్రచారం పెరిగింది. చాహర్ తండ్రి లోకేంద్రసింగ్ బ్రెయిన్‌స్ట్రోక్‌కు గురికాగా ప్రస్తుతం యుపిలోని ఆలీఘర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తన తండ్రి ఆరోగ్యం విషమించడంతోనే తాను జట్టును వదిలి ఆసుపత్రికి వెళ్లినట్లు దీపక్ చాహర్ వెల్లడించాడు. సరైన సమయానికి ఆసుపత్రిలో చేర్పామని, పరిస్థితి ప్రమాదకరంగా మారేదన్నారు. నాన్న ఆరోగ్యం లేనందువల్ల మనసుపెట్టి ఆడలేనని అందుకే జట్టును వదిలి వచ్చేసానని అన్నాడు. నాన్న ఆసుపత్రినుంచి బయటపడ్డాకనే దక్షిణాఫ్రికాకువెళతానని, ఇప్పటికే హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్, సెలక్టర్లతో మాట్లాడానని చెప్పాడు.

# ఫోర్బ్స్ జాబితాలో నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ మహిళలకు సముచిత స్థానం అందిస్తుందని నిర్మలా సీతారామన్ ప్రయాణం నిరూపిస్తోంది. ఈ క్రమంలో ఆమె డిఫెన్స్, ఫైనాన్స్ శాఖలను నడిపి రికార్డు సృష్టించారు. ఈ క్రమంలోనే తాజాగా ఫోర్బ్స్ విడుదల చేసిన శక్తివంతమైన మహిళల జాబితా 2023లో ప్రపంచ వ్యాప్తంగా 100 మందిలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చోటు దక్కించుకున్నారు. ఈ యేడాది ఆమె 32వ స్థానంలో నిలిచారు. ఈ జాబితాలో రాజకీయాలు, వ్యాపారం, ఆర్థికం, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ సహా వివిధ రంగాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మహిళలు ఉన్నారు. రాజకీయాలు, విధానాల్లో చేసిన కృషికి 64యేళ్ల నిర్మలా సీతారామన్ ఫోర్బ్స్ జాబితాలో నిలిచారు. ఫోర్బ్స్‌లో తమదైన ముద్రవేసిన ఇతర ప్రముఖ భారతీయ మహిళల్లో టెక్‌కి చెందిన రోష్ని నాదర్ 60వ స్థానంలో, సోమ మండల్ 70వ స్థానంలో, కిరణ్ మజుందార్ షా 70వ స్థానంలో ఉన్నారు. ఈ సంవత్సరం ఫోర్బ్స్ జాబితా ప్రధానంగా ఉక్రెయిన్, గాజా వంటి సంఘర్షణ ప్రాంతాల్లో బాలికలకు విద్య, వారి హక్కులు, భద్రత, ఆరోగ్య రక్షణ, లింగ ఆధారిత హింస, వాతావరణ విధానం కోసం జరుగుతున్న ప్రపంచ యుద్ధంపై దృష్టి పెట్టింది. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్



ఉర్సులా వాన్ డెర్ లేయెన్ 2023లో అగ్రస్థానంలో ఉన్నారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంట్ క్రిస్టీన్ లగార్డ్ రెండో స్థానంలో ఉన్నారు. అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ మూడో స్థానంలో ఉండగా, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ తర్వాతి స్థానంలో ఉన్నారు. ఈ జాబితాలో టేలర్ స్విఫ్ట్ 5వ స్థానంలో నిలిచింది. భారత్‌లో తొలి, పూర్తిస్థాయి ఆర్థిక మంత్రి అయిన నిర్మలా సీతారామన్, రాజకీయాల్లోకి రాక ముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బిబిసి వరల్డ్ సర్వీస్‌లలో కీలక పదవులు నిర్వర్తించారు. ప్రస్తుతం ఆర్థిక శాఖతో పాటు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిగా కూడా వ్యవహరిస్తున్నారు. జాతీయ మహిళా కమిషన్‌లో సభ్యురాలిగా ఉన్నారు.

# వాణిజ్యం

# ఐఫోన్ల తయారీకి ఫాక్స్‌కాన్ గుడ్‌బై

**వాషింగ్టన్, డిసెంబరు 6:** ప్రపంచ దిగ్గజ సంస్థ ఆపిల్ తన ఐఫోన్ ఉత్పత్తుల తయారీ కేంద్రాన్ని చైనా నుంచి ఇండియాకు మార్చిన విషయం విదితమే. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ఇండియా వేగంగా అభివృద్ధి చెందుతోంది. దాంతో చైనా తర్వాత ఇతర దేశాల్లో పెట్టుబడి పెట్టాలనుకుంటున్న గ్లోబల్ కంపెనీలకు భారత్ ఆకర్షణీయంగా కనిపిస్తోంది.

అందువల్లే ఆపిల్ సంస్థ దేశంలోని చెన్నైలో తైవాన్ కంపెనీ ఫాక్స్‌కాన్ ద్వారా ఐఫోన్‌లు తయారుచేస్తోంది. కానీ ప్రస్తుతం అది నిలిచి పోయింది. తైవాన్ టెక్ కంపెనీ ఫాక్స్‌కాన్ ఆపిలన ఐఫోన్లను మన దేశంలోని చెన్నైలో తయారుచేస్తోంది. అయితే తమిళనాడులో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంపెనీ తాత్కాలికంగా ఉత్పత్తిని నిలిపి వేస్తున్నట్లు ఇటీవల ప్రకటించింది. అక్కడి పరిస్థితులు




ఇంకా కొలిక్కి రాకపోవడంతో ఐఫోన్‌ల నిలిపివేత ఇంకా కొనసాగుతోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలించాక ఉత్పత్తి తిరిగి ప్రారంభిస్తామని సంస్థ వర్గాలు తెలిపాయి. తమిళనాడు వ్యాప్తంగా మిచౌంగ్ తుపాను వల్ల కురుస్తోన్న కుండపోత వర్షాలతో చెన్నైలోని ఫాక్స్‌కాన్ ప్లాంట్ వరదల్లో మునిగిపోయింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఫాక్స్‌కాన్, పెగాట్రాన్ చెన్నై సమీపంలోని తమ ఫ్యాక్టరీల్లో ఐఫోన్ ఉత్పత్తిని నిలిపివేశాయి. నగరంలోని అనేక ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీళ్లు చేరుకోవడంతో రవాణాకు తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. చైనా నుంచి ఐఫోన్ తయారీని మార్చాలనే క్రమంలో ఆపిల్ తన ఉత్పత్తిని 2020లో ఇండియాకు షిఫ్ట్ చేసింది. ఇప్పుడు భారతదేశం ఐఫోన్ ఉత్పత్తిలో సుమారు 7శాతం వాటాను కలిగి ఉంది. అయితే 2025 నాటికి కంపెనీ తన ఉత్పత్తిని 25శాతానికి పెంచాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ లక్ష్యాన్ని అందుకునే దిశగా కంపెనీ తన ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రస్తుతం కంపెనీలో దాదాపు 35వేల ఉద్యోగులు పని చేస్తున్నారు. గడచిన రెండో త్రైమాసికంలో 25 లక్షల యూనిట్లను తయారుచేసినట్లు తెలిసింది.

# సిమ్‌కార్డుల జారీకి కొత్త రూల్స్


**ముంబై, డిసెంబరు 6:** సిమ్ కార్డుల జారీకి సంబంధించి కొత్త రూల్ అమల్లోకి రానుంది. ఇప్పటి వరకు అనుసరిస్తున్న పేపర్ ఆధారిత కెవైసి వెరిఫికేషన్ విధానాన్ని టెలికం విభాగం నిలిపివేసింది. దీని స్థానే జనవరి 1 నుంచి డిజిటల్ వెరిఫికేషన్‌ను తీసుకొస్తోంది. దీనిపట్ల ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా కంపెనీలు సంతోషం వ్యక్తంచేస్తున్నాయి. దీని వల్ల సిమ్‌కార్డుల మోసాలను కూడా అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది. ప్రస్తుతం సిమ్ కార్డుల జారీకి ఫారం నింపాల్సి ఉంటుంది. దీనికి గుర్తింపు పత్రాలు, ఫోటోలు జతచేయాలి. కొన్ని కంపెనీలు మాత్రం ఇప్పటికే డిజిటల్ విధానాన్ని అవలంబిస్తున్నాయి. ఇకపై పూర్తి స్థాయిలో డిజిటల్‌గా మార్చనున్నారు. ఎప్పటికప్పుడు మారుతున్నకెవైసి నిబంధనల్లో భాగంగా ఈ మార్పులు చేపట్టినట్లు టెలికం విభాగం ఈ నోటిఫికేషన్‌లో తెలిపింది. 2012 నుంచి అనుసరిస్తున్న పేపర్ విధానానికి స్వస్తి పలుకుతున్నట్లు అందులో పేర్కొంది. డాట్ తీసుకున్న తాజా నిర్ణయం వల్ల టెలికం కంపెనీలకు మేలు జరగనుంది.



పేపర్ లెస్ విధానం వల్ల కస్టమర్‌ను చేర్చుకునేందుకు ఆయా కంపెనీలకు అయ్యే ఖర్చు తగ్గుతుందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఇకపై ఆయా కంపెనీలు ఇకపై పూర్తిమొబైల్ ద్వారానే ఈ ప్రక్రియను పూరినత చేయనున్నారు. అలాగే సిమ్ కార్డు మోసాలు కూడా అరికట్టొచ్చని కేంద్రం భావిస్తోంది. సిమ్ కార్డుల ద్వారా జరిగే మోసాలను అరికట్టేందుకు కేంద్రం ఇటీవల తీసుకున్న కొన్ని చర్యల్లో భాగంగా కొత్తగా ఈ డిజిటల్ విధానాన్ని తీసుకొచ్చింది.

# బిఎన్‌పిఎల్ స్టార్టప్ జెస్ట్‌మనీ క్లోజ్..

**ముంబై, డిసెంబరు 6:** గోల్డ్‌మన్ శాక్స్ మద్దతు గల ప్రముఖ ఫిన్‌టెక్ అంకుర సంస్థ జెస్ట్‌మనీ తమ కార్యకలాపాలను నిలిపివేసింది. వ్యాపారం పునరుద్ధరించడానికి చేసిన యత్నాలు ఫలించకపోవడంతో కంపెనీని మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో తమ వద్ద పనిచేస్తున్న 150 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. మూసివేతకు సంబంధించిన ప్రక్రియలను పూర్తిచేసే వరకు కొంత మంది కంపెనీతోనే ఉండనున్నట్లు తెలిపింది. జెస్ట్‌మనీ ప్రధానంగా 'ఇప్పుడు కొనండి తర్వాత చెల్లించండి' అధారిత సంస్థ. తొలగించిన ఉద్యోగులకు డిసెంబర్ నెల వేతనం ఇస్తామని జెస్ట్‌మనీ హామీ ఇచ్చినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తి ఒకరుతెలిపారు. అలాగే కొత్త ఉద్యోగం వెతుక్కోవడంలోనూ వారికి సహాయం చేస్తామని చెప్పినట్లు




పేర్కొన్నారు. జెస్ట్‌మనీ కొనుగోలు ప్రతిపాదనను విరమించుకుంటున్నట్లు ఫోన్‌పే ప్రకటించిన విషయం విదితమే. ఈపరిణామం తర్వాత కంపెనీ ముగ్గురు సహ వ్యవస్థాపకులు రాజీనామా చేశారు. దీంతో సంస్థ కొత్త నాయకత్వ బృందాన్ని నియమించింది. అయినా మూలధన అవసరాల నిమిత్తం నిధులను సమీకరించడం కష్టంగా మారింది. దీంతో కంపెనీ మూసివేత అనివార్యమైనట్లు స్పష్టమవుతోంది.

# టాప్‌గేర్‌లో ఆటోమొబైల్ సేల్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** దేశీయ వాహన పరిశ్రమలో ఉద్గార నిబంధనలు బిఎస్4 నుంచి బిఎస్6కి మారిన నేపథ్యంలో నవంబర్‌లో చారిత్రాత్మక రిటైల్ అమ్మకాలు జరిగాయని పరిశ్రమల సంఘం ఫాడా తెలిపింది. బుధవారం ఆటోమొబైల్స్ డీలర్స్ అసోసియేషన్స్ ఫెడరేషన్ (ఫాడా) విడుదల చేసిన నివేదిక ప్రకారం, గత నెలలో మొత్తం 28.54 లక్షల వాహనాలు అమ్ముడయ్యాయి. గతేడాది కంటే అమ్మకాలు 18శాతం పెరిగాయి. 2020 మార్చిలో నమోదైన 25.69 లక్షల అమ్మకాల తర్వాత ఇదే అత్యధికం కావడం విశేషం. 'సమీక్షించిన నెలలో విక్రయాలు అత్యధికంగా ప్యాసింజర్ వాహనాల విభాగంలో కనిపించింది. దీపావళి పండుగ సమయంతో పాటు సరఫరా మెరుగ్గా ఉండడం, కొత్త మోడళ్లు మార్కెట్లో అందుబాటులోకి రావడం వల్లే అమ్మకాలు రికార్డుస్థాయిలో నమోదైనట్లు ఫాడా అధ్యక్షుడు మనీష్ రాజ్ సింఘానియా పేర్కొన్నారు. ఫాడా డేటా ప్రకారం, నవంబర్‌లో మొత్తం 22.47 లక్షల ద్విచక్ర వాహనాలు, 3.6 లక్షల ప్యాసింజర్ కార్ల అమ్మకాలు నమోదయ్యాయి. దీపావళి పండుగ, గ్రామీణ మార్కెట్ సెంటిమెంట్, పెరుగుతున్న వ్యవసాయ ఆదాయం కారణంగా ద్విచక్ర వాహనాలు రికార్డు స్థాయిలో అమ్ముడయ్యాయి.



# నిఫ్టీ కొత్త రికార్డు


**ముంబై, డిసెంబరు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కొత్త రికార్డును అందుకున్నాయి. బెంచ్‌మార్క్ సూచి నిఫ్టీ ఏకంగా 21వేల పాయింట్ల మార్క్‌కు చేరుకుని జీవితకాల గరిష్టాన్ని నమోదుచేసింది. స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 358 పాయింట్లు లాభపడి.. నిఫ్టీ 83 పాయింట్లు పుంజుకుని, ఇదేక్రమంలో నిఫ్టీబ్యాంకు సూచి మాత్రం 178 పాయింట్ల నష్టాన్ని నమోదు చేసింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి 110 పాయింట్ల లాభాన్ని నమోదు చేసింది. ప్రధానంగా ఐటి, పవర్ రంగాలకు చెందిన షేర్లు భారీగా లాభాలను నమోదు చేశాయి. ఎన్ఎస్ఇలో విప్రో, ఎల్‌టిఐఎం, ఐటిసి, ఎల్‌టి, టిసిఎస్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్, యుపిఎల్, మహీంద్రా అండ్ మహీంద్రా, బ్రిటానియా, బజాజ్‌ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ఏసియన్ పెయింట్స్,



అదానీ పోర్ట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హిండాల్కో, టెక్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, హిందుస్థాన్ యూనిలీవర్, టాటా స్టీల్, ఒఎన్‌జిసితో పాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, ఐషర్ మోటార్స్, సిప్లా, ఎన్‌టిపిసి, అల్ట్రాటెక్ సిమెంట్స్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హీరోమోటోకార్ప్, బజాజ్ ఆటో, మారుతి సుజుకి, కోల్ ఇండియా, ఎయిర్‌టెల్, ఎస్‌బిఐ లైఫ్, డాక్టర్ రెడ్డీస్, గ్రాసిమ్ ఇండియా, అపోలో హాస్పిటల్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్‌ఇండ్ బ్యాంకు, ఎస్‌బిఐ, టైటాన్, దివీస్ ల్యాబ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# రియల్ ఎస్టేట్‌పై కేంద్రం నజర్

**న్యూఢిల్లీ, డిసెంబరు 6:** కేంద్రంలోని బిజెపి సర్కారు ముందు నుంచి నల్లధనం కట్టడిపై కఠినవైఖరి అనుసరిస్తూ వస్తోంది. పన్ను ఎగవేతలకు అడ్డుకట్ట వేసేందుకు వివిధ రకాలుగా ప్రయత్నిస్తోంది. అయితే ఈ తరహా కార్యకలాపాలకు స్వర్గధామంగా వెలుగొందుతున్న రియల్ ఎస్టేట్ రంగంపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతోంది. రియల్ ఎస్టేట్ రంగంలో లెక్కల్లో చూపని నల్లధనం ప్రవాహాన్ని అడ్డుకునేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి ప్రకటించారు. ఇందుకోసం వివిధ కీలక చట్టాలకు ఇప్పటికే సవరణలు చేసినట్లు పార్లమెంట్‌లో లేవనెత్తిన ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అవసరాలకు అనుగుణంగా మరింత దూకుడు పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ తరహా లావాదేవీల్లో నగదు చెల్లింపులను నివారించడానికి బ్యాంకింగ్ ఛానల్స్ ద్వారా



పేమెంట్స్ చేసేందుకు నిబంధనల్లో మార్పులు చేసినట్లు వెల్లడించారు. 20వేల కంటే ఎక్కువ విలువైన రసీదులను నిషేధించే విధంగా సెక్షన్ 269 ఎస్ఎస్‌ను సవరించినట్లు స్పష్టం చేశారు. పారదర్శకతను పెంచేందుకు సెక్షన్ 269టి కింద ఇదే తరహా పరిమితి విధించినట్లు తెలిపారు., పాన్ సమర్పణ, అధిక విలువ కలిగిన లావాదేవీల నివేదన తప్పనిసరి చేసినట్లు వివరించారు. బినామీ లావాదేవీలను నిషేధించడం కోసం 1989లో తీసుకొచ్చిన చట్టానికి 2016లో సవరణలు జరిపినట్లు మంత్రి గుర్తు చేశారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విధమైన ట్రాన్సాక్షన్స్ ఎక్కువగా జరిగే అవకాశం ఉండడంతో ఆదాయపు పన్ను చట్టం 1961 నిబంధన ప్రకారం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సోదాలు, సర్వేలు నిర్వహించడంతో పాటు ఆదాయ అంచనాలు, పన్ను మరియు జరిమానా విధింపులు, అవసరమైతే విచారణ ప్రారంభించడం వంటి పద్ధతులను అమలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.